తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-8-2017 శుక్రవారం సంపుటి :23 సంచిక : 191 పేజీలు :12 వెల : 5.00


గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి తోమర్‌తో మంత్రి లోకేష్

రాష్ట్రానికి మరిన్ని నిధులు

2లో

కేంద్రం సానుకూల స్పందన: మంత్రి లోకేష్


గురువారం మెడిసిటీ నమూనాను తిలకిస్తున్న సిఎం చంద్రబాబు

రూ.6,500 కోట్లతో

మెడిసిటీ నిర్మాణం

400మంది విద్యార్థులకు సీట్లు

500మందికి ఉద్యోగ అవకాశాలు

1000 మంచాలతో ఏర్పాటు, రోగులకు ఉచిత వైద్యం

పేదవారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక: సిఎం చంద్రబాబు

తుళ్ళూరు,ఆగస్టు10, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతుల భూములలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.15,300కోట్లు ఖర్చు చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు.గురువారం గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం తుళ్ళూరుమండలం దొండపాడు గ్రామంలో సుమారు ≫2

ముఖ్య కార్యదర్శులు ఇక గ్రామాలకు

నెలలో వారం రోజులు అక్కడే

వారంలో రెండు రోజులు పల్లెలకు కలెక్టర్లు

2లో


గురువారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి అన్సారీకి వీడ్కోలు చెబుతున్న ప్రధాని మోడీ

ఉపరాష్ట్రపతి అన్సారీకి వీడ్కోలు

2లో

డబ్బు మూటలతో ఓటర్లను మభ్యపెడుతున్న చంద్రబాబు: జగన్

నంద్యాల, ఆగస్టు 10 ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నంద్యాల ఉప ఎన్నికల్లో డబ్బుమూటలతో ఓటర్లను మభ్యపెడతారని, అబద్దాలకు అంతులేకుండా పోయిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలం చెందారని వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం కర్నూలు జిల్లా నంద్యాల నియోజక వర్గంలోని గోస్పాడు మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. వైఎస్ జగన్ వెంట వైఎస్సార్సీ ≫2



గురువారం సచివాలయంలో సిఎస్ దినేష్‌కుమార్‌తో మేజర్ జనరల్ ఎన్ శ్రీనివాసరావు

సిఎస్‌ను కలిసిన ఆంధ్ర, తెలంగాణ మేజర్ జనరల్

విజయవాడ, ఆగస్టు10 ప్రభాతవార్త: ఆంధ్రా, తెలంగాణా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్‌గా నూతన బాధ్యతులు చేపట్టిన మేజర్ జనరల్ ఎన్ శ్రీనివాసరావు గురువారం వెలగపూడి సచివాయలంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న ఆర్మీ విభాగానికి అవసరమైన భూమి కేటాయింపు విషయమై ఆయన సిఎస్‌తో చర్చించారు. అలాగే అమరావతి రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంగా రక్షణ రంగానికి సంబందించిన వివిధ అంశాలపై మేజర్ జనరల్ శ్రీనివాసరావు సిఎస్ దినేష్ కుమార్‌తో చర్చించారు.

మెడిసిటీ నిర్మాణం

రూ.6,500కోట్లతో నిర్మించనున్న బి.ఆర్.శెట్టి అమరావతి మెడిసిటికి ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు.తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ,విభజన తరువాత నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అవసరమైన సందర భంలో భూసమీకరణకు పిలుపునివ్వడం జరిగిందని,తద్వారా రైతులు నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములు ఇచ్చి ఎంతో సహకరించారని అన్నారు.రాజధానిని విద్య,వైద్య,తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చేసే సందర్భంలో వైద్యరంగంలో విశేష అనుభవం ఉన్న కర్ణాటక వాసి బి.ఆర్.శెట్టి అగ్రస్థానంలో ఉన్న తమ ఆసుపత్రి,కళాశాలను ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చినందుకు అభినందనలని అన్నారు.సుమారు రూ.6,500కోట్లతో ఏర్పాటు చేయనున్న మెడిసిటీలో 400మంది విద్యార్ధినీ,విద్యార్ధులకు సీట్లు లభించే అవకాశం ఉందన్నారు.అలాగే మరో 500మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.అంతేకాకుండా 1000 మంచాలతో ఏర్పాటు చేసి అంత మందికి ఉచితంగా వైద్య చికిత్సను అందిస్తామని శెట్టి తెలియజేసినట్లు చెప్పారు.ఇది సంతోష పరిణామమని,ఇప్పటికే వి.ఐ.టి,



గురువారం మెడిసిటీ శంకుస్థాపన సభకు హాజరైన ప్రజలు

ఎస్.ఆర్.ఎం.రాగా ప్రస్తుతం బి.ఆర్.శెట్టి మెడిసిటీ ఏర్పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు.విద్య,వైద్య చదువులకు విదేశాలకు వెళ్లకుండా రాష్ట్రంలోనే చదువు కొనసాగించేలా అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే ఆధునిక నగరంగా అమరావతిని తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.ఇందుకు సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న మీదట మాస్టర్‌ప్లాన్ అందించారన్నారు.రాష్ట్రంలో 13వైద్యకళాశాలలను రానున్నాయన్నారు.విజయవాడ, గుంటూరు ప్రాంతాన్ని మెడికల్‌హబ్‌గా చేయనున్నట్లు తెలియజేశారు. మంగళగిరిలో అఖిలభారత వైద్యసేవలసంస్థ,త్వరలో ఇండో యూకె ఆసుపత్రి రానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 27పట్టణాలను,9నగరాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు ఉద్యోగుల కోసం సుమారు 4000గృహాల నిర్మాణం నిమిత్తం రూ.2కోట్లు మంజూరు చేశామన్నారు.29గ్రామాల్లో సుమారు లక్షమంది పౌరులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలన్నారు.పేదవారి ఆదాయాన్ని పెంచడానికి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు.ఆడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నూతన రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు తుళ్లూరు,అనంతవరం గ్రామాలమధ్య మరిన్ని సంస్థలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.మెడిసిటీ అధినేత పద్మశ్రీ బి.ఆర్.శెట్టి మాట్లాడుతూ దేశప్రధాని,రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు అమరావతిలో మెడిసిటీ ఏర్పాటుకు ముందుకు వచ్చామన్నారు.తొలుత మెడిసిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పద్మశ్రీ శెట్టి సంయుక్తంగా భూమిపూజ చేశారు.సిఆర్‌డిఏ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నమూనాలద్వారా శెట్టికి ముఖ్యమంత్రికి వివరించారు.అనంతరం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు,జడ్పీచైర్‌పర్సన్ షేక్ జానీమూన్,జిల్లా కలెక్టర్ కోనా శశిధర్,సిర్‌డిఏ కమీషనర్ చెరుకూరి శ్రీధర్,సంయుక్తకలెక్టర్ కృతికా శుక్లా,వివిధశాఖల అధికారులు మెడిసిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇ-పాలనతో ముందడుగు

ఈ దిశగా కేంద్రం అడుగులు

రిపోర్టును సమర్పించాం: యుఐడిఎఐ ఛైర్మన్ జెఎస్

కోనేటి రంగయ్య / హైదరాబాద్

అనేక దేశాల్లో అమలు జరుగుతున్న ఇ- పాలన ఆయా దేశాల ప్రగతికి ఎంతో దోహదం చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన యుఐడిఎఐ ఛైర్మన్ జె సత్యనారాయణ (జెఎస్) పేర్కొన్నారు. మనదేశంలోనూ ఇ- పాలన సమర్థంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించిందని, తనతోపాటు 30 మంది నిపుణులు చేసిన కసరత్తు పూర్తి అయిందని ఆయన వివరించారు. ఈ రిపోర్టును తాము కేంద్ర ప్రభుత్వ ఐటి కార్యదర్శికి సమర్పించామన్నారు. ప్రజలకు సత్వర సేవలందించే ఇ- పాలన విషయంలో 2016 నాటికి మన దేశం కేవలం 0.4637 ఇండెక్స్‌ను కలిగి ఉందని ఇది ఇతర ప్రపంచ దేశాలతో పరిశీలిస్తే ఎంతో ఎంతో తక్కువని కొన్ని దేశాలు పది పాయింట్ల ఇండెక్స్‌తో ఎంతో ప్రగతి సాధించాయని సత్యనారాయణ సచివాలయంలో 'వార్త'తో మాట్లాడుతూ తెలిపారు. కేంద్రం కూడా తమ రిపోర్టును నోటిపై చేసిందని, దీనిపై దేశ వ్యాప్తంగా నిపుణుల అభిప్రాయాలను ఆహ్వానించి, 45 రోజుల వరకు అవకాశం ఇస్తుందన్నారు. వచ్చిన సలహాలు, సూచనలను కూడా క్రోఢీకరించి ఈ రిపోర్టును కేంద్రం అమలు చేస్తుందని ఆయన వెల్లడించారు. సింగపూరు, కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో అమలు జరుగుతున్న ఇ-పాలనా తీరుతెన్నులను ప్రగతికి అవి ఎలా ఉపయోగపడుతున్నాయో సమగ్రంగా పరిశీలించి తాము ఈరిపోర్టులను రూపొందించామని యూనిక్యూ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) ఛైర్మన్ సత్యనారాయణ వివరించారు.

ఆధునిక యుగంలో అంతా ఇ-పాలన దిశగా అంతర్జాతీయంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ మేరకు గ్లోబల్ సగటు ఇండెక్స్ పదిఉండగా భారత దేశం 2003 సంవత్సరంలో కేవలం 0.3730 ఉండటంవిశేషం. టెక్నాలజీలో భారీ మార్పులు జరుగుతున్నప్పటికీ మన దేశంలో 2016 వరకు కూడా ఈ ఇండెక్స్‌లో సాధించిన ప్రగతి అంతంత మాత్రమే. అంటే గ్లోబర్ సగటు పది శాతం ఇండెక్స్‌పాయింట్స్ ఉండగా భారత్ 0.4637 కే పరిమితం కావడం గమనార్హం. దీంతో ఇండియా కూడా ఇ-పాలనలో మరింత ముందుకు వెళ్లాలని భావించి కేంద్ర ప్రభుత్వం సత్యనారాయణ ఛైర్మన్‌గా ప్రత్యేక కమిటీని నియమించింది.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సత్యనారాయణ ఈ రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఇ-ప్రగతి కార్యక్రమాలకు సంబంధించిన ఇస్తున్న సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకున్న కేంద్రం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించింది.ఎపిలో ఇప్పటికే పేపర్‌లెస్ ఫైళ్ల విధానం ఎక్కువ శాతం అమలు జరుగుతున్నది. రాజధాని ని విజయవాడకు తరలించిన తర్వాత ఎపిలో ఈ విధానాన్ని మరింత వేగంగా అమలు చేశారు. తాము అందించిన రిపోర్టును కేంద్రం అమలు చేస్తే ఎన్నో సత్ఫలితాలు సాధించవచ్చని ఆయన వివరించారు. డూప్లికేషన్స్ తగ్గిపోతాయన్నారు, కేంద్ర ప్ర భుత్వంలోని అన్ని శాఖలకు తోడు అన్ని రాష్ట్రాలు కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలు ఇ-పాలనను అమలు చేయవచ్చని ఆయన అన్నారు. ప్రధానంగా ఎనిమిది రిఫరెన్స్ మోడల్స్‌ను తమ కమిటీ సిఫారసు చేసిందన్నారు.

రాష్ట్రానికి మరిన్ని నిధులు

విజయవాడ, ఆగస్టు10 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర పంచాయితీరాజ్‌శాఖ ద్వారా విడుదల కావాలసిన నిధులను సత్వరమే విడుదల చేయాలని కేంద్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమార్‌కు చేసిన విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించారని రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు. కేంద్రమంత్రి నరేంద్ర సింగ్ తోమార్‌ను గురువారం ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ కలసి రాష్ట్రానికి రావాలసిన నిధుల గురించి చర్చించారు. పేద ప్రజలు ఆర్ధికంగా బలోపేతం చేయుటకు, గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మెటీరియల్ కంపోనెంట్‌గా రాష్ట్ర ప్రభుత్వానికు విడుదల కావలసిన రూ.135.81కోట్లు, లేబర్ కంపోనెంట్‌గా రూ.600కోట్లను సత్వరమే విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని కేంద్రమంత్రికి సమర్పించినట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నినాదంతో ప్రజలను చైతన్య పరుస్తూ బహిరంగ మల విసర్జనలేని గ్రామాలుగా గ్రామ ప్రాంతాలను తీర్చిదిద్దుటకు ప్రజల సహకారంతో ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టి సత్ఫలితాలను సాధిస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలుగా గుర్తించిన 2207గ్రామాలను అనుసంధానిస్తూ 4772కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి 3185కోట్లు నిధులు అవసరమున్నదని, ఇందుకు కేంద్ర సహాయం అవసరమున్నదని, గ్రామ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్‌శాఖకు తగిన నిధులను అందించాలని కోరినట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు. జాతీయ గ్రామీణ త్రాగునీటి సరఫరా పథకం, సోలార్ ఆధారిత నీటి సరఫరా పథకం, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలలో నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందించాలని కోరినట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి నారా లోకేష్ వెంట పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్, కేశినేని నాని, కొనకళ్ల నారాయణ, మాగంటి బాబు, ఎం మురళీమోహన్, అవంతి శ్రీనివాస్ రావు, టిజి వెంకటేష్, కె. రామ్మోహన్‌నాయుడు, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్‌శాఖ కమిషనర్ రామాంజనేయులు, ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

ముఖ్య కార్యదర్శులు ఇక గ్రామాలకు

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న అసంతృప్తిని పోగొట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. 'పీపుల్స్ ఫస్ట్' అనే విధానాన్ని తెర ముందుకు తీసుకువచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో పేదలకు అందడం లేదన్న విమర్శలు ఉన్నాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాలు పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నట్లు గుర్తించింది. ఇప్పటికే ప్రభుత్వ పథకాల అమలుపై పలు సర్వేలు చేయిస్తున్న ప్రభుత్వం ఎక్కువ మంది అసంతృప్తితో ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో అధికార్లను రంగంలోకి దించాలని నిర్ణయించినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు పర్యటనలు చేసి ప్రభుత్వ పథకాల అమలు జరుగుతున్న తీరుతెన్నులను క్షేత్రాస్థాయిలో తెలుసుకుని, వాటిని సరిదిద్దే క్రమంలో అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యర్శుల నుండి మండల స్థాయి అధికార్ల వరకూ మొత్తం ప్రభుత్వ యంత్రాంగం యావత్తూ పల్లె బాట పటనున్నారు. ఈ పల్లె బాటలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించనున్నారు. ఇందులో ఆయా పథకాల అమల్లో ఎదురవుతున్న లోటుపాట్లు, అసంతృప్తి వంటి వాటిని గుర్తించనున్నారు. ప్రజల వద్దకు వెళ్లి వారి నుండి సమాచారాన్ని సేకరిస్తారు. సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షించి అనర్హులను సైతం గుర్తించనున్నారు. తద్వారా వాటిని అధికమించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలియవచ్చింది. శాఖాధిపతులు నెలలో ఏడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని, రెండు రోజులు గ్రామాల్లో రాత్రి నిద్ర చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే జిల్లా కలెక్టర్లు వారంలో రెండు రోజులు గ్రామాల్లో పర్యటించి, ఒక రోజు నిద్ర చేయాలని ఆదేశించింది. ఇక జిల్లా స్థాయి అధికారులు వారంలో మూడు రోజుల పాటు గ్రామాల్లో పర్యటించాలని సూచించింది. మండల స్థాయి అధికారులు వారి ఉద్యోగ సమయాన్ని బట్టి 10నుండి 15 రోజుల పాటు గ్రామాలకు కేటా యించాలని ఆదేశించింది. ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గూర్చి వివరించి వారి నుండి అభిప్రాయాలు, సలహాలు, సూచనలను తీసుకుంటారు. అధికారులు సేకరిం చిన వివరాలతో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ప్రత్యేక వెబ్ సైట్‌ను రూపొందించి అధికారులు సేకరించిన సమాచారాన్ని అందులో నిక్షిప్తం చేయనున్నారు. దాన్ని ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ విశ్లేషణ చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ప్రతీ నెలా మొదటి వారంలో అందజేయనుంది. కాగా వివిధ పథకాలు అమలు జరుగుతున్న తీరుతెన్నులపై ఏపీ ప్రభుత్వం ఇప్పటికే నిఘా పెట్టింది. డ్వాక్రా గ్రూపులకు అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు, దీపం పథకం, వృద్ధాప్యపు పెన్షన్ల పంపిణీపై లోతైన తనిఖీ వంటి వాటి ద్వారా ఆయా కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరుతెన్నులపై ఆరా తీస్తోంది. ఇందుకు ఇంటర్ నెట్ సాథీ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలోని 620 మండలాల్లో 8,142 మంది ఇంటర్ నెట్ సాథీలు 6,72,602 మందికి శిక్షణ ఇచ్చారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల పర్యవేక్షణ నిమిత్తం సెర్ప్ ద్వారా వీరికి ఆండ్రాయిడ్ ఫోన్లు, ట్యాబ్‌లను అందించింది. తమకు అప్పగించిన పనికి సంబంధించి గ్రామాల్లో లబ్దిదారుల నివాసాలకు వెళ్లి సదరు ప్రయోజనం వారికి అందిందీ లేనిదీ, అలాగే నిధులు తీసుకుని వాటిని దుర్వినియోగం చేశారా వంటి పలు అంశాలను తెలుసుకుని వాటితో లబ్దిదారులవి మూడు ఫొటోలను విలేజ్ డిజిటల్ అసిస్టెంట్లు తీసుకుంటారు. ఈ సమాచారాన్ని అంతటినీ ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా రోజువారీ నివేదికలను వీరు పంపుతారు. తొలుత వీరు వృద్ధాప్య పెన్షన్లపై దృష్టిసారించారు. పెన్షన్లు సక్రమంగా పంపిణీ అవుతున్నాయా లేదా అనేది క్షేత్ర స్థాయిలో వివరాలను తెలుసుకున్నారు. ఇందులో ఎక్కువ మంది అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. అలాగే దీపం పథకం విషయమై 17,522 మంది సాథీలు వివిధ జిల్లాల్లోని 35,98,716 మంది ఇళ్లకు వెళ్లి వారికి గ్యాస్ పొయ్యి సౌకర్యం ఉన్నదీ లేనిదీ తెలుసుకున్నారు. వాస్తవ లబ్దిదారులకు అవి అందాయా లేదా అనే వివరాలతో కూడిన నివేదికలను ప్రభుత్వానికి పంపించారు. అలాగే 1,28,717 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ఉన్నతి పేరుతో వ్యక్తిగత పథకాలు అమలు జరుగుతున్నాయి. గత నెల మొదటి వారం నాటికి వీరిలో 86,951 మంది వద్ద పథకాల అమలును గూర్చి వివరాలను సేకరించారు. అలాగే కాపు కార్పొరేషన్ ద్వారా 58,526 యూనిట్లు మంజూరు కాగా వాటిలో ఇప్పటి వరకూ 32,079 యూనిట్లను సాథీలు గుర్తించి నివేదికలను పంపించారు. కాగా గ్రామాల్లో మహిళా గ్రూపులకు చెందిన సభ్యులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేయూత నిచ్చేందుకు పచ్చళ్లు, విస్తళ్లు, అప్పడాలు, వంటి గృహస్తు ఉత్పత్తుల తయారీతోపాటు, బుక్ కీపింగ్, బీమా మిత్ర, పశుమిత్ర, బ్యాంక్ మిత్ర వంటి కొత్త పేర్లతో డ్వాక్రా గ్రూపులకు వివిధ పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాలు ఎంత వరకూ సద్వినియోగం చేసుకుంటున్నాయి, ఆర్థిక సహాయాన్ని వాస్తవం వినియోగించుకుంటున్నాయా లేదా అనేదానిపై డ్వాక్రా గ్రూపుల నుండి ఇంటర్‌నెట్ సాథీలు సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి పంపారు. ఇందులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా కాకుండా వ్యతిరేకంగా సమాచారం రావడంతో ఇక ఉన్నతాధికార్లను రంగంలోకి దించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి.

వారం - వర్జ్యం

11-8-2017 శుక్రవారం

హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
చవితి రా. 10.47
పూర్వాభాద్ర ఉ. 6.27
రా. ఉ. 10.30-12.00
వ. మ. 3.58-5.34

SINGAM KUIL VIOLET THURSDAY
Draw No:113 DrawDate on:10/08/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 839559
2nd Prize Rs.7,000/- 63561
3rd Prize Rs.3,500/-
21136 23527 26528 52784 59468
66452 67688 89712 91714 93428
4th Prize Rs.200/-
0201 1405 1849 3384 3475 5617 6173
6545 7015 7205
5th Prize Rs.100/-
1406 1800 1945 3396 3956 5078 5130
6162 7020 7832
6th Prize Rs.50/-
0013 1576 3259 4759 6024 7367 9104
0053 1580 3283 4796 6101 7423 9155
0086 1689 3297 4901 6110 7467 9406
0529 1703 3340 4966 6532 7574 9512
0740 1857 3426 5006 6555 7837 9552
0802 2071 3519 5014 6693 8003 9729
0844 2197 3840 5020 6789 8280 9847
0856 2212 3859 5056 6908 8473 9901
0933 2228 3954 5238 6910 8569 9916
1112 2683 4154 5273 6967 8655 9982
1148 2827 4364 5353 7164 8659
1173 2948 4401 5522 7177 8931
1199 3117 4478 5566 7199 9025
1563 3119 4635 5691 7233 9041
1570 3135 4658 5751 7325 9097

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 663400
2nd Prize Rs.7,000/- 13682
3rd Prize Rs.3,500/-
02503 06952 10124 21576 35015
46659 57078 72796 89852 94760
4th Prize Rs.200/-
1115 1521 1776 3228 3485 4379 4384
4787 5756 8349
5th Prize Rs.100/-
0176 0614 1259 2242 5368 6316 6341
7161 8153 9405
6th Prize Rs.50/-
0126 1801 3588 5042 6232 7603 8812
0300 2218 3638 5083 6293 7670 8886
0486 2271 3660 5311 6317 7756 8910
0528 2385 3846 5322 6338 7961 9151
0563 2579 3864 5334 6551 8020 9233
0736 2626 3903 5395 6664 8052 9290
0790 2730 4084 5514 6821 8201 9386
0986 2752 4476 5537 6853 8275 9470
1216 2847 4507 5683 6863 8367 9478
1230 2910 4582 5714 7016 8396 9662
1284 3022 4732 5835 7058 8456
1335 3148 4895 5976 7347 8536
1463 3218 4914 5987 7430 8587
1649 3403 4972 6003 7432 8620
1786 3506 4993 6068 7499 8772

ROSA DEER PLATINUM THURSDAY
Draw No:113 DrawDate on:10/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 951767
2nd Prize Rs.7,000/- 19769
3rd Prize Rs.3,500/-
17191 21894 24862 28486 31431
32989 55531 63931 70302 97227
4th Prize Rs.200/-
1168 2145 3984 4320 4855 4860 6069
6694 7522 7933
5th Prize Rs.100/-
0687 0765 0801 1938 2550 3418 6193
6469 6682 8775
6th Prize Rs.50/-
0157 1491 2773 4184 5692 6918 8708
0353 1567 2849 4229 5757 6988 8920
0355 1586 2887 4337 5779 7073 8965
0453 1821 3039 4411 5832 7107 9022
0483 2022 3249 4628 5859 7451 9090
0617 2067 3414 4691 5981 7528 9112
0623 2286 3538 4712 6149 7613 9258
0678 2294 3566 4735 6247 7896 9443
0885 2339 3609 4842 6372 8215 9526
0935 2381 3650 4888 6530 8313 9989
1146 2395 3663 5200 6539 8389
1181 2453 3721 5439 6653 8397
1221 2512 3788 5462 6698 8444
1340 2519 3842 5510 6714 8508
1407 2664 4175 5619 6890 8692

DEER SERIES
1st Prize Rs.10,000/- D 660136
2nd Prize Rs.7,000/- 75128
3rd Prize Rs.3,500/-
09495 15601 16351 26096 41061
60908 61738 76291 80524 81233
4th Prize Rs.200/-
0101 1815 2684 3203 4593 6903 7598
8096 8885 9420
5th Prize Rs.100/-
0904 1393 1663 1813 2051 2541 3270
5638 6757 7008
6th Prize Rs.50/-
0055 1092 2604 4297 5370 7511 9178
0088 1170 2782 4314 5426 7536 9191
0093 1258 2954 4544 5448 7675 9193
0220 1495 3070 4571 5655 7736 9409
0265 1565 3238 4642 5802 7764 9550
0278 1639 3484 4749 5826 7878 9617
0328 1741 3551 4782 6175 7884 9772
0379 1946 3581 4889 6339 7887 9799
0566 2091 3730 4989 6346 8282 9913
0599 2107 3784 5060 6488 8472 9960
0677 2209 3841 5074 6655 8493
0728 2343 3883 5117 7022 8573
0735 2432 3980 5146 7053 8643
0813 2482 4020 5211 7166 8897
0839 2547 4112 5321 7359 9001

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:113 DrawDate on:10/08/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 361295
2nd Prize Rs.7,000/- 99136
3rd Prize Rs.3,500/-
00936 03783 10453 11468 33741
35490 52606 60921 87797 94905
4th Prize Rs.200/-
0637 3952 4503 4737 5457 6627 6683
6751 9642 9731
5th Prize Rs.100/-
1167 2921 3763 3950 4085 4142 4912
5615 8448 9784
6th Prize Rs.50/-
0073 2075 3809 5412 6588 7690 8992
0123 2274 4186 5484 6645 7869 9023
0213 2407 4248 5543 6713 7980 9102
0433 2622 4357 5584 6721 8147 9262
0544 2714 4520 5641 6804 8150 9549
0580 2789 4595 5748 6915 8219 9655
1180 2790 4676 5775 7244 8288 9732
1184 2995 4741 5865 7304 8406 9857
1198 3114 4898 5911 7307 8445 9924
1225 3245 4978 6070 7341 8478 9934
1304 3629 5063 6171 7443 8483
1348 3659 5159 6246 7540 8658
1413 3675 5298 6337 7567 8710
1805 3775 5313 6438 7593 8826
2063 3778 5363 6490 7630 8838

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 862880
2nd Prize Rs.7,000/- 26868
3rd Prize Rs.3,500/-
11933 20869 28545 34788 45049
49133 61299 76873 81675 82593
4th Prize Rs.200/-
0297 1069 3468 4597 5547 5631 7288
7694 9342 9861
5th Prize Rs.100/-
1189 2230 2400 4724 6189 7131 7979
8168 8468 9274
6th Prize Rs.50/-
0015 1426 2937 4440 6153 7404 9055
0061 1428 3031 4450 6275 7543 9140
0070 1500 3220 4464 6417 7725 9166
0281 1518 3268 4495 6425 7769 9229
0340 1559 3405 4577 6433 7775 9307
0436 1595 3825 4747 6461 7858 9450
0521 1829 3830 5055 6521 8007 9474
0828 1912 3834 5069 6526 8065 9677
0922 2193 4115 5081 6629 8111 9815
0961 2194 4140 5393 6652 8331 9849
1175 2265 4202 5394 6794 8341
1193 2342 4204 5754 7143 8832
1255 2391 4268 5857 7203 8893
1283 2691 4368 5870 7305 8950
1344 2890 4385 5905 7402 9054

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:113 DrawDate on:10/08/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 123626
2nd Prize Rs.7,000/- 67712
3rd Prize Rs.3,500/-
06021 14593 25721 28580 32891
66286 68496 81833 96544 99751
4th Prize Rs.200/-
0703 0990 2392 2608 3378 5169 8245
8748 8887 9030
5th Prize Rs.100/-
1311 2778 3430 4633 5245 5821 7356
7750 7825 8662
6th Prize Rs.50/-
0259 2070 3003 4731 6250 7277 9086
0387 2099 3057 4791 6268 7382 9176
0424 2100 3322 4840 6284 7577 9400
0527 2104 3411 5183 6354 7649 9515
0698 2289 3764 5369 6363 7831 9633
0742 2324 3777 5375 6386 7865 9726
0852 2370 3779 5444 6493 8024 9766
0949 2393 3927 5508 6719 8060 9839
1099 2543 4004 5568 6740 8316 9889
1273 2554 4170 5752 6868 8417 9928
1449 2711 4402 5761 6935 8487
1581 2844 4540 5998 6985 8648
1843 2940 4624 6025 7059 8718
1923 2962 4655 6194 7163 8933
1980 2967 4672 6208 7192 8985

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 318128
2nd Prize Rs.7,000/- 78223
3rd Prize Rs.3,500/-
03696 11740 21556 26634 27563
34111 39621 57345 64575 84654
4th Prize Rs.200/-
0034 1237 1551 2640 4992 6803 7064
8162 8439 9234
5th Prize Rs.100/-
2222 3110 3155 3678 4254 4349 5005
9058 9697 9896
6th Prize Rs.50/-
0041 1134 2996 4822 6077 7573 9117
0051 1188 3130 4829 6125 7644 9179
0165 1245 3156 4965 6265 7686 9200
0222 1318 3241 4977 6380 7782 9283
0290 1462 3332 5140 6429 7812 9398
0388 1547 3336 5344 6512 8334 9579
0403 1680 3419 5407 6568 8506 9589
0574 1847 3616 5496 6703 8555 9639
0610 2003 3672 5540 6822 8656 9658
0657 2225 3762 5549 6866 8790 9813
0800 2233 3884 5892 6878 8915
0963 2443 3893 5931 6937 8917
0968 2751 4007 5968 7206 8937
0970 2809 4417 6005 7272 9020
1074 2938 4714 6027 7548 9091

మభ్యపెడుతున్న చంద్రబాబు: జగన్

అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, డాక్టర్ రాకేష్‌రెడ్డి, పిపి నాగిరెడ్డిలు ఉన్నారు. గ్రామాల్లో పర్యటిస్తున్న వైఎస్ జగన్‌కు ప్రజలు నీరాజనం పలికారు. వృదులను, మహిళలను, చిన్నారులను పలుకరిస్తూ జగన్ ముందుకు పోయారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ వ బాధ్యతలు స్వీకరించిన తరువాత కర్నూలుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ పతాకం సాక్షిగా కర్నూలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారన్నారు. కర్నూలు ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేని ఆయన, నంద్యాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తానంటే ప్రజలు ఏవిధంగా నమ్ముతారన్నారు. 21మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన మాట్లాడకూడదని అంటున్నారన్నారు. అందులో కొందరికి మంత్రి పదవులు ఇచ్చినా తాము మాట్లాడక కూడదని, బాబు ఏం చేసినా రైట్ అంటా, ప్రశ్నిస్తే తప్పంటా అని వైఎస్ జగన్ తెలిపారు. ఇలాంటి మోసాలు చేసే వ్యక్తిని ప్రశ్నించవద్దా, ఇలా అన్యాయం చేసే వ్యక్తికి ఉరిశిక్ష వేయించిన తప్పులేదన్నారు. ఎన్నికల ముందు మాట ఇచ్చి తప్పితే తప్పు కదా, మాట తప్పినందుకు ఉరిశిక్ష విధించాలంటే దిష్టిబొమ్మలు కాలుస్తారా అని ప్రశ్నించారు. మాట తప్పకపోవడం, మడమ తిప్పకపోవడం అంటే వైఎస్‌ను చూసి నెర్చుకోవాలన్నారు. మీలా నాకు అబద్దాలు చెప్పే అలవాటు లేదని, అన్యాయాలు చేసే అలవాటు లేదన్నారు. నాన్న మాదిరే నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు నింపుతానన్నారు. కులమతాలకు అతీతంగా అందరికి అండగా ఉంటానన్నారు. అవినీతితో సంపాదించిన డబ్బు మూటలతో చంద్రబాబు ఎన్నికల్లో ప్రజల వద్దకు వస్తారని, రూ.5వేలు ఇచ్చి దేవుడి ఫోటో చూపించి ప్రమాణం చేయించుకుంటాడని, ప్రజలు లౌక్యకంగా ఓటు వేయాలన్నారు. ఈ అన్యాయాలకు చంద్రబాబుకు శిక్ష వేయాలని గట్టిగా అడుగుతూనే ఉంటామన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారన్నారు.



నంద్యాల నియోజకవర్గ ప్రచారసభలో ఫ్యాన్ గుర్తును చూపుతున్న జగన్

ఉపరాష్ట్రపతి అన్సారీకి వీడ్కోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10 : రాజ్యసభ చైర్మన్‌గానూ వ్యవహరించిన అన్సారీకి సభలో అన్ని పక్షాల సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అన్సారీ సేవలను సభ్యులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ప్రశ్నోతర సమయాన్ని నిర్వహించాలని ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని, దానిని అమలు చేయటం ద్వారా అనేక ప్రజా ప్రయోజనకర అంశాలపై సభలో చర్చ జరగటంతో పాటు పలు అంశాలపై ప్రభుత్వం ఏం చేస్తోందో సభ్యులు తెలుసుకునే వీలుదక్కిందన్నారు .ఈ దేశ ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు సేవలందించిన మీకు పార్లమెంటు ఉభయసభల పక్షాన, ఈ దేశ ప్రజల తరపున ధన్యవాదాలు చెప్తున్నట్లు తెలిపారు ప్రధాని. పశ్చిమాసియా ప్రాంతంలో దౌత్యవేత్తగా తన సేవలందించి, పదవీ విరమణ చేసినా మైనార్టీ కమిషన్, ఆలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయాలలో పనిచేసి ఈ దేశానికి 10 ఏళ్ల పాటు రాజ్యాంగబద్ధమైన పదవిలో అత్యున్నతంగా వ్యవహరించారని ప్రసంశలు కురిపించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లి మాట్లాడుతూ, పార్టీల బలాబలాలకు వేదికగా నిలచే సభలో ఏనాడు నిరవధిక వాయిదాలు లేకుండా పదేళ్లపాటు రాజ్యసభని నిరాకంటంగా నిర్వహించగల సమర్ధత మీదని అన్సారీని ప్రశంసించారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ వ్యక్తుల కారణంగా పదవులకు వన్నె, దేశానికి పేరు తీసుకువచ్చి, రాజ్యసభని మరింత ఉన్నతం చేసారని అన్నారు. అన్సారీతో సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం తనకి కలగటం అదృష్టమని, ఈ అనుభవాలు తన రాజకీయ జీవితాన్ని మరింత పటిష్టం చేసేలా ఉన్నాయని చెప్పారు రాజ్యసభ విపక్షనేత గులాంనబీ ఆజాద్. రెండు పర్యాయాలు ఉపరాష్ట్ర పతిగా పదవి నిర్వహించిన ఆయన పదవీ కాలం శుక్రవారంతో ముగి యనుంది. ఆయన స్థానంలో తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఎన్నికైన ఎం. వెంకయ్యనాయుడు బాధ్యతలు స్వీకరిస్తారు.

ప్రశంసల్లో తడిసిన ఏచూరి

కాగా ఈ నెల 18న పదవీ విరమణ చేస్తున్న సిపి ఎం సభ్యుడు సీతారాం ఏచూరికి సైతం రాజ్యసభ ఘన వీడ్కోలు పలికింది. మతం, బాషా, వైవిద్యాలు లేని రోజునే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని, ఈ దేశంలో రాజకీయాలు వాస్తవ పరిస్థితిని ప్రచురించేలా ఉండాలన్నారు. తక్షణ స్వలాభాపేక్షతో తీసుకునే నిర్ణయాలు సమాజాన్ని ఏనాటికైనా అణచేస్తుందని ఏచూరి తన సందేశంలో హెచ్చరించారు.

నేరెళ్ల ఘటనపై భగ్గుమన్న ప్రతిపక్షాలు

- అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం - కెసిఆర్, కెటిఆర్ అహంకారంతో వ్యవహరిస్తున్నారని నేతల ధ్వజం

- బాధితులకు న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిక - టిటిడిపి ఆధ్వర్యంలో నేరెళ్ల ఘటనపై ఫోటో ప్రదర్శన

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 10, ప్రభాతవార్త: నేరెళ్ల ఘటనపై ప్రభుత్వ పెద్దలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని తెలంగాణ అఖిలపక్షం నేతలు ధ్వజమెత్తారు. గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి దగ్గరి బంధువులే ఇసుక దందా చేస్తున్నారని ఆరోపించారు. దళితులపై థర్డ్‌డిగ్రీ ఘటనపై ఇప్పటివరకూ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు అఖిలపక్షం ఆధ్వర్యంలో రాష్ట్ర డిజిపిని కలుస్తామని అన్నారు. గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేసేందుకు అపాయింట్‌మెంట్ కోరామని చెప్పారు. 22 లేదా 23 రాష్ట్రపతిని కలుస్తామన్నారు. ఆగస్టు 15న అంబేద్కర్ విగ్రహం దగ్గర విపక్షాలు నిరసన తెలుపుతాయని స్పష్టం చేశారు. నేరెళ్ల ఘటన బాధితులకు న్యాయం జరిగేంతవరకూ అఖిలపక్షం కలిసికట్టుగా పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే సిరిసిల్లకు పాదయాత్రగా వెళతామని చెప్పారు. మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అవమానించాక కెసిఆర్‌పై పూర్తిగా గౌరవం పోయిందన్నారు. టిటిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి దగ్గరి బంధువులే ఇసుక దందా చేస్తున్నారని, ఆరోపణలు అబద్ధాలు అని అనుకుంటే ఇసుక కాంట్రాక్ట్‌ల కేటాయింపుపై న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పోలీసులు బాధితులను ఇష్టారీతిన చిత్రహింసలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరెళ్ల ఘటనపై కెసిఆర్ సరిగా స్పందించడం లేదని టిడిపి తెలంగాణ అధ్యక్షుడు ఎల్.రమణ మండిపడ్డారు. నేరెళ్ల ఘటన మానవజాతి సిగ్గుపడాల్సిన సందర్భమని తెలంగాణ జెఎసి ఛైర్మన్ కోదండరామ్ అన్నారు. నేరెళ్ల, జిల్లెళ్లలో ఇసుక లారీలను నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులు తిరిగి నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం సాయం చేయాలన్నారు. భూసేకరణలో కూడా దళితులే తొలి బాధితులని చెప్పారు. కొండపోచమ్మ భూసేకరణలో సంతకాలు తీసుకుని ఇప్పటివరకూ డబ్బులు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అఖిలపక్ష సమావేశానికి హాజరైన కొందరు నేరెళ్ల బాధితులు మాట్లాడుతూ తెలంగాణ ఎందుకు వచ్చిందా అనిపిస్తున్నదని, తెలంగాణ వచ్చింది తాము చావడానికేనా? అని నేరెళ్ళ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల తీరుపై వారు మండిపడ్డారు. పోలీసులు తమను చిత్రహింసలు పెట్టినతీరును, తమ ఆవేదనను నేతలకు తెలియజేశారు. అదే విధంగా కెటిఆర్ తమ దగ్గరకు వచ్చినప్పుడు సరి గా స్పందించ లేదని, మరో ఐదేళ్లు మేమే అధికా రంలో ఉంటామంటూ వ్యంగ్యంగా మాట్లాడడమే కాకుండా బాధితులకు మటన్, చికెన్ భోజనం పెట్టాలంటూ అక్కడున్న ఆసుపత్రి సిబ్బందితో చెప్పడం తమకు తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. పోలీసులు కులం పేరుతో దూషించడమే కాకుండా జరిగిన సంఘటనపై ఎవరికైనా చెబితే.. గంజాయి కేసు నమోదు చేస్తామని బెదిరించారని మరికొం దరు బాధితులు రోధించారు. ఈ సమావేశంలో సీనియర్ టిడిపినేత మోత్కుపల్లి నర్సింహులు, సిపిఐ నాయకులు మల్లేష్, డాక్టర్ ప్రసాద్, చంద్ర శేఖర్‌రెడ్డి, బిజెపి నాయకుడు సాంబమూర్తి తది తరులు పాల్గొన్నారు.



గురువారం హైదరాబాద్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎసి ఛైర్మన్ కోదండరామ్, చిత్రంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి తదితరులున్నారు

టిటిడిపి ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్

నేరెళ్ల ఘటనలో పోలీసుల చేతిలో దెబ్బలుతిని గాయాలపాలైన బాధితుల ఫోటోలు, ఘటనకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను టిటిడిపి నేతలు సేకరించి టిటిడిపి ఆధ్వర్యంలో గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఫోటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌లో అఖిలపక్షం, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో పోలీసులు మానవత్వాన్ని మరచిపోయారన్నారు. బాధితులను బంధించి వారి మర్మాంగాలకుసైతం కరెంట్ షాక్‌ను పెట్టడం అత్యంత దారుణమన్నారు. తాను బాధితులను కలిసినప్పుడు తీవ్రకలతచెందానని, తన న్యాయ శాఖ విధుల్లో ఇలాంటి అత్యంతదారు ణ సంఘటనను ఇప్పటివరకూ చూడలేదన్నారు. ఈ సందర్భంగా పలువురు, ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ఉత్తమ్‌కుమారెడ్డి, రేవంత్‌రెడ్డి, బిజెపి నాయకులు సాంబమూర్తి ప్రభుత్వం స్పందించిన తీరుపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు ఇప్పటికైనా న్యాయం చేయకపోతే.. ప్రజాసంఘాల తరుపున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

రైల్వే ఉన్నతిలో కార్మికులపాత్ర కీలకం

- రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్



గురువారం సికింద్రాబాద్ రైల్‌నిలయంలో జరిగిన మజ్దూర్ యూనియన్ సదస్సులో మాట్లాడుతున్న రైల్వే జీఎం వినోద్‌కుమార్ యదవ్

సికింద్రాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: రైల్వే అభివృద్ధిలో కార్మికులపాత్ర కీలకమని దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ అన్నారు. దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ 47 వార్షిక సదస్సును జీఎం రైల్ నిలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కార్మికులు బాధ్యతా యుతంగా పనిచేయడం, సహకారం వల్లే జోనల్ రైల్వే అన్ని రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. మజ్దూర్ యునియన్ అవలంభిస్తున్న విధానాలు కూడా ఇందుకు దోహదం చేస్తున్నాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా తాజా ఆర్థిక సంవత్సరంలో 12 శాతం వృద్ధి రేటు సాధించిందన్నారు. ఏప్రిల్ నుంచి జూలై వరకు 4320 కోట్ల రాబడి వచ్చిందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ముందున్నామని తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు నాయకత్వాన్ని జీఎం ప్రశంసించారు. కార్మికుల ప్రయోజనాలకు అధిక ప్రధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. రైల్వే కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు వైద్య సదుపాయల కల్పన కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో వైద్యుల నియామకంతో పాటు అవసరమైన పక్షంలో ఇతర ఆసుపత్రుల్లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కారుణ్య నియమాకాలు, పదోన్నతుల ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నామన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం పాస్‌పోర్టు మేళ, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పిల్లలకు ఉపాధి కల్పించేందుకు 'మీకోసం'లో భాగంగా నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం కావడంలో మజ్దూర్ సంఘ్ పాత్ర ఉందన్నారు. విజయవంతంగా నిర్వహించిందని, 5000 మంది పాస్‌పోర్టులు సులభతరంగా పొందారని తెలిపారు. జాబ్ మేళాల 23 వేల మంది హాజరుకాగా, 14 వేల మంది సెలక్ట్ చేయగా, సుమారు 5709 మందికి ఉద్యోగవకాశాలు వచ్చాయని వివరించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ్‌గోపాల్ మిశ్రా, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, అధ్యక్షుడు కె.శ్రీనివాస్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఎన్‌వి రమణరెడ్డిలు సదస్సులో మాట్లాడారు.

కెటిఆర్‌పై ఫిర్యాదు సిఇసికి పంపాం: బన్వర్‌లాల్

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: మంత్రి కెటిఆర్‌పై వచ్చిన ఫిర్యాదును కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి బన్వర్‌లాల్ తెలిపారు. హిమాన్షు మోటార్స్ వ్యవహారంలో మంత్రి కెటిఆర్‌పై అనర్హత వేటు వేయాలన్న వామపక్షాల ఫిర్యాదుపై ఆయన పైవిధంగా స్పందించారు. గురువారం సచివాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో విలేకరుల ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ కెటిఆర్‌పై వచ్చిన ఫిర్యాదు న్యాయపరమైనదని దీనిపై తాను ఎలాంటి న్యాయసలహా తీసుకోలేదని న్యాయ నిపుణులు సలహా తీసుకుని కేంద్రం ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు.

జగన్ వివరణ అందింది

ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ అందిందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి బన్వర్‌లాల్ తెలిపారు. ఆ ఘటనపై కలెక్టర్‌ను నివేదిక అడిగామని, నివేదిక రాగానే పరిశీలించి కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని ఆయన స్పష్టం చేశారు. మంత్రులతోపాటు కొందరు నేతలపైనా తమకు ఫిర్యాదులు వచ్చినట్టు వెల్లడించారు. ఎన్నికల నియమావళిని పాటించకపోతే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నేతలెవరైనా హుందాగా మాట్లాడాలని, వ్యక్తిగత దూషణలు చేయవద్దని బన్వర్‌లాల్ సూచించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికలకు సంబంధించిన వివరాలను బన్వర్‌లాల్ వెల్లడించారు. నంద్యాల ఉప ఎన్నికలో మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. 23న పోలింగ్ జరుగుతుందని, 28న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,19,108 మంది ఓటర్లు ఉన్నారన్నారు. 255 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పోలింగ్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. 23న ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఓటర్లు ఓటు వేసేందుకు 12 గుర్తింపుకార్డులో ఏదైనా ఒక గుర్తింపు కార్డుతో వెళ్లాలని సూచించారు. ఇప్పటివరకూ మొత్తం 44 కేసులు నమోదు చేశామని, రూ. 11 లక్షలు సీజ్ చేశామని తెలిపారు. ఆగస్టు 5లోపు ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటర్లుగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ బూత్‌లలో లైవ్ కెమెరాలను ఏర్పాటు చేశామని, మొత్తం ఓటింగ్ సరళిని వీడియో తీయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసులు, ఎపిఎస్‌పి పోలీసులను మోహరింప చేస్తున్నట్లు తెలిపారు. 173 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 8 కంపెనీల కేంద్ర బలగాలను కోరినట్లు చెప్పారు. స్టాటిక్ సర్వేలియన్ టీములు 32, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్స్ 57, వీడియో సర్వేలియెన్స్ టీములు 3, అకౌంటింగ్ టీమ్స్ 1, అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్, సెక్టోరల్ ఆఫీసర్స్ 22, అసిస్టెంట్ సెక్టోరల్ ఆఫీసర్స్ 22, జిల్లా స్థాయినోడల్ అధికారులు 23 లను ఏర్పాటు చేశారు. ఓటర్లు పోలింగ్ స్టేషన్ల వివరాలు తెలుసుకోడానికి, ఫిర్యాదు చేయడానికి ఎపి స్పేస్ ఓట్ స్పేస్ ఓటర్ ఐడి నంబరును ఫోన్ 9223166166 నంబరుకు ఎస్ఎంఎస్ చేయాలని సూచించారు.

నేటి నుంచి టి.జాక్ నాలుగో విడత స్ఫూర్తియాత్ర

రేపు నిజామాబాద్‌లో బహిరంగ సభ

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన అమరుల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగాలన్న డిమాండ్‌తో తెలంగాణ పొలిటికల్ జేఏసీ నిర్వహిస్తున్న స్ఫూర్తి యాత్ర నాలుగో విడత శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్ర టీ జాక్ చైర్మన్ ప్రొ.కోదండరాం సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్థూపానికి నివాళులు అర్పించడంతో ఉదయం 7 గంటలకు ప్రారంభం కానుంది. రెండు రోజుల పాటు సాగనున్న ఈయాత్ర కామారెడ్డి జిల్లా బస్వాపూర్‌లో ప్రారంభమై తరువాత కామారెడ్డి, లింగంపేట, ఎల్లారెడ్డి, బాన్స్‌వాడ 12న బీర్కూర్, కోటగిరి, రుద్రూర్, బోధన్, నవీపేట, సారంగాపూర్‌లో జరుగుతుంది. అదే రోజు నిజామాబాద్‌లో నిర్వహించనున్న బహిరంగ సభతో నాలుగో దశ అమరుల స్ఫూర్తి యాత్ర ముగుస్తుంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనీ, రైతు ఆత్మహత్యలు లేని సమగ్ర వ్యవసాయ విధానం రావాలని టీ జాక్ డిమాండ్ చేస్తున్నది. అమరుల త్యాగాలు వృధా కానివ్వమనీ, వారి ఆశయాలు కొనసాగించేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ యాత్రలో కోరుతున్నారు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌లో మూడో విడత సూర్తియాత్రను జేఏసీ నిర్వహించింది. మొదటి, రెండో విడత స్ఫూర్తి యాత్రలను మూడు రోజుల పాటు కొనసాగించగా గజ్వేల్‌లో నిర్వహించిన మూడో విడతను మాత్రం ఒక్క రోజుకే పరిమితం చేసింది. ఈ బహిరంగ సభకు అక్కడి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలను కలిసేందుకు ప్రభుత్వం అనుమతించడం లేదనీ, రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందనీ జేఏసీ ఛైర్మన్ ప్రొ.కోదండరాం విమర్శించారు. గజ్వేల్‌లోనే దేశంలో ఎక్కడా లేనంత మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు. నాలుగో విడత యాత్ర ముగిసిన అనంతరం దీనిని కొనసాగించే విషయంపై కోదండరాం ప్రకటించనున్నారు.

ప్రభుత్వ వైద్యానికి మంచి రోజులు

- గాంధీ ఆస్పత్రిలో 65 పడకల ఐసియును ప్రారంభించిన తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్

- ఆరోగ్య తెలంగాణగా ముందుకు - నేనుకూడా గాంధీలోనే వైద్యం చేయించుకుంటా: గవర్నర్

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: వైద్య రంగంలో తెలంగాణ ప్రభుత్వం తెస్తున్న మార్పులు ఆరోగ్య తెలంగాణ సాధన లక్ష్యంగా ఉన్నాయని తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ అన్నారు. తెలంగాణలో గతంలో పోలిస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని ఆయన చెప్పారు. గురువారం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన 65 పడకల ఐసీయూ, రేడియాలజీ యంత్రం, ఆధునాతన ఎమర్జెన్సీ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఏడాదిక్రితం ఈ ఆస్పత్రిని సందర్శించి ఇక్కడి సమస్యలపై ముఖ్యమంత్రి కెసిఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాననీ, దీనిపై స్పందించిన సర్కారు ఆస్పత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పించడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. రాబోయే రెండేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. తెలంగాణ వచ్చి 38 నెలలు అవుతున్నదని, మొదటి ఏడాదిలో అన్ని సర్దుకోవడానికే సరిపోయిందని..రెండవ ఏడాది కల్లా ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. ఇదే పరిస్థితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా వైద్యశాలల విషయంలోనూ ఉందన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, వైద్యశాఖ అద్భుతంగా పనిచేస్తున్నదని, మంచి ఫలితాలుకూడా సాధిస్తున్నదని ఆయన మంత్రిని ప్రత్యేకంగా అభినందించారు.



గురువారం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో రేడియాలజీ యంత్రాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ నరసింహన్, మంత్రి లక్ష్మారెడ్డి తదితరులు

గాంధీ దవాఖానాకు ప్రతి ఒక్కరూ వైద్యం కోసం రావాలని, తాను కూడా ఇక్కడే వైద్యం చేయించుకుంటానని గవర్నర్ తెలిపారు. ఇది పేదల దవాఖానా మాత్రమే కాదని, పెద్దల దవాఖానా కూడా అని ఆయన పేర్కొన్నారు. మంచి నాణ్యమైన, మెరుగైన వైద్యం గాంధీలో లభిస్తుందన్న నమ్మకం ఉందని వెల్లడించారు. ఆస్పత్రిలో పనిచేసే వైద్యులు, నర్సులు ఇతర సిబ్బంది బాగా పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యానికి మంచి రోజులు వస్తున్నాయన్నారు. రోగులు కూడా బాధ్యతతో వ్యవహరించి ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. దవాఖానాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన మేయర్ బొంతు రామ్మోహన్‌ను సూచించారు.

సెన్సేషన్ వద్దు, మీడియాకు గవర్నర్ హితవు

చిన్న చిన్న విషయాలపై మీడియా రాద్ధాంతం చేస్తున్నదని, ఏవోవో రాసేస్తున్నారని ఆయన మీడియాకు హితవు పలికారు. చిన్న సంఘటనలను కూడా బూతద్దంలో పెట్టి పెద్దవిగా చూపించవద్దని ఆయన కోరారు. మీడియా దృష్టికి ఏవైనా సమస్యలు వస్తే మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు.

ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరుగుతోంది: మంత్రి లక్ష్మారెడ్డి

ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం పెరుగుతోందని వైద్యమంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. ఓపీ, ఐపీ పెరగడమే దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గతంలో గాంధీ దవాఖానా మీద కొన్ని ఆధారాల్లేని వార్తలు వచ్చాయని, అవన్నీ గాంధీకి అపప్రదను తెచ్చిపెట్టాయని ఆయన చెప్పారు. గవర్నర్, సీఎం కెసిఆర్ సూచనలమేరకు మంచి సదుపాయాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతులను కల్పించి ప్రజలకు మంచి వైద్యాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, మేయర్ బొంతు రామ్మోహన్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్‌చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, అధికారులు వెంది వేణుగోపాల్, డా.రమేష్ రెడ్డి, డా.మంజుల, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట బాంబు పేలుడు కేసు కొట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: బేగంపేట టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై మానవ బాంబు దాడి కేసును కొట్టివేస్తూ నాంపల్లి కోర్టు గురువారం తీర్పును వెలువరించింది. ఈ కేసులో పది మంది నిందితుల్లో 9 మందిని కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈకేసులో సరైన ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేస్తున్నట్లు తెలిపింది. మొత్తం 20 మంది నిందితులను గుర్తించగా 10 మందిని అరెస్టు చేశారు. ముగ్గురు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. కోర్టు తీర్పును డిఫెన్స్ లాయర్ స్వాగతించారు. ప్రాసిక్యూషన్ సాక్ష్యాధారాలు చూపకపోవడంతో నిందితులను నిర్దోషులుగా కోర్టు తేల్చిందని తెలిపారు. నిందితుల్లో కొందరు 11 ఏళ్లుగా జైలులో ఉన్నారని , మరికొందరు ఏడేళ్లుగా కారావాసం గడుపుతున్నారని తెలిపారు. తీర్పు పూర్తి పాఠం చదివిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని చెప్పారు. కాగా వీరిపై నేరారోపణకు సంబంధించి సరైన సాక్షాధారాలను కోర్టు ముందుంచడంలో సిట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సరైన అధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ తీర్పుపై పోలీసులు హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాల సమాచారం. 2006 అక్టోబర్ 16న టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై మానవ బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో హోంగార్డు సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందగా కానిస్టేబుల్ వెంకటరావుకు తీవ్రగాయాలయ్యాయి. బంగ్లాదేశ్‌కు చెందిన డాలిని ఉగ్రవాద సంస్థ హుజి ఇక్కడికి తీసుకువచ్చి మానవబాంబుగా మార్చిఈ దాడికి పాల్పడిందని దర్యాప్తు బృందం తేల్చింది. రెండేళ్లు పరిశోధించాక 10 మందిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. నిందితులపై కోర్టులో అభియోగ పత్రాలు సమర్పించి విచారణ మొదలు పెట్టారు. వివిధ దశల విచారణ అనంతరం గురువారం న్యాయస్థానం తుది తీర్పు వెలవరించింది.

దర్యాప్తు చేసినవారే బాధ్యత వహించాలి: ఓవైసి

బేగంపేట పేలుళ్ల కేసులో కోర్టు తీర్పుపై ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపి అసుద్దీన్ ఓవైసి స్పందించారు. 10 మంది నిందితులపై కేసులుపెట్టి పదేళ్లు జైలులో పెట్టారంటూ పోలీసులపై మండిపడ్డారు. కేసును కోర్టు కొట్టివేసిందని, ఇన్నాళ్ళు జైలులో ఉన్నవారికి ఏంసమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. దీనికి దర్యాప్తు చేసిన వారే బాధ్యత వహించాలన్నారు. ఘటనా స్థలంలో సేకరించిన పేలుడు పదార్థానికి, కోర్టుకు పోలీసులు అందజేసిన పదార్థానికి మ్యాచ్ కాలేదని అన్నారు. ఈ కేసులో అడ్వకేట్ల బృందానికి అసదుద్దీన్ ఓవైసి కృతజ్ఞతలు తెలిపారు.

బిసిల సమస్యలపై ప్రధానిని కలిసిన ఎపి, తెలంగాణ నేతలు

సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తానని మోడీ హామీ



గురువారం ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిసిన బిసి నేతలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10, ప్రభాతవార్త: బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో బిసి బిల్లు పెట్టి, చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఎపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 30 బిసి సంఘాల నాయకులు బిసి ఉద్యమనేత ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీని గురువారం పార్లమెంటులో కలిసి విజ్ఞప్తి చేశారు. బిసిలకు ప్రజాస్వామ్య ఫలాలు అందడంలేదని, అందుకు రాజ్యా ధికారంలో వాటా ఇవ్వాలని కోరారు. కేంద్రస్థాయిలో బిసిలకు పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్ ప్రవేశపెట్టాలనీ, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 245 ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పిస్తూ జనాభాప్రకారం రిజర్వేషన్లు పెంచాలనీ, కేంద్రంలో ఓబిసి రిజర్వేషన్లను 8 గ్రూపులుగా వర్గీకరించి అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందేటట్లు చూడాలని, కేంద్ర ప్రభుత్వం సేకరించిన కులాలవారీ జనాభా లెక్కలను వెంటనే ప్రకటించాలని ఈనాయకులు ప్రధాని మోడీని కోరారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్య కోరిక మేరకు జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదా ఇచ్చామన్నారు.

అర్చకులమధ్య ఆధిపత్యపోరే కొంపముంచిందా?

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త : బాసర అమ్మవారి ఉత్సవ విగ్రహం మాయమైన ఘటన వెనక అర్చకుల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరాటమే కారణమని తెలుస్తోంది. గత కొంత కాలంగా అర్చకులు రెండు వర్గాలుగా విడిపోయారనీ, ఒకవర్గంపై ఇంకోవర్గం ఆధిపత్యం కోసం పోరాటం చేస్తున్న క్రమంలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని సమాచారం. బాసర ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్‌కుమార్ ఈవో తనకు వ్యక్తిగతంగా గిట్టని కొంతమంది మాటలు విని ఏకపక్షంగా సస్పెండ్ చేశారని ఆరోపించడం ఇందుకు బలం చేకూరుస్తోంది. అధికారులు తనను బలిపశువును చేసిన ఆరోపణలు చేసిన సంజీవ్‌కుమార్ తనపై కుట్ర జరుగుతోందనీ, అందులో భాగంగానే ఈ ఉదంతం చోటుచేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయం దాటించి ఎక్కడో ఉన్న నల్లగొండ జిల్లా దేవరకొండలో అక్షరాభ్యాసం కార్యక్రమానికి తీసుకు వెళ్లడానికి ఆయనకు గిట్టని అర్చకులే పరోక్షంగా ప్రోత్సహించినట్లుగా ప్రచారం జరుగుతోంది. దేవరకొండలోని ఓ కార్పొరేట్ పాఠశాల యాజమాన్యం ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్‌కుమార్‌ను సంప్రదించడం అమ్మవారి విగ్రహాన్ని తీసుకొచ్చి కార్యక్రమం నిర్వహిస్తే భారీ మొత్తంలో ముట్టజెపుతామని ఆశ చూపించినట్లు సమాచారం. ఈ విషయమంతా కొందరు అర్చకులకు తెలిసినప్పటికీ ఏమీ తెలియనట్లుగా నటించి తీరా ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత జరిగిన ఘటనను మీడియాకు లీక్ చేశారని ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్‌కుమార్ ఉద్దేశ్యపూర్వకంగానే అపచారం చేశారనీ, అలాంటప్పుడు కొంతమంది మాటలు విని ఆయనపై చర్యలు తీసుకోవడం ఏమిటని ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. అమ్మవారి విగ్రహాన్ని బాసర నుంచి ఎక్కడో ఉన్న నల్లగొండ జిల్లాలోని దేవరకొండకు తీసుకువెళ్లి కార్పొరేట్ కళాశాలలో అక్షరాభ్యాసం నిర్వహించడం కచ్చితంగా బాధ్యతారాహిత్యం కిందకే వస్తుందనీ, అందుకే కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. ఆలయ స్టోర్స్ ఇన్‌చార్జి సుశీల నుంచి విగ్రహాన్ని తీసుకు వెళ్లిన సమయంలో సైతం ఆమె అభ్యంతరం వ్యక్తం చేయగా ఇంతకు ముందు కూడా ఇలా చాలాసార్లు చేశాననీ, ఏం కాదులే అని ఆమెకు సమాధానమిచ్చినట్లు తమకు తెలిసిందని చెప్పారు.

సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తే సహించేదిలేదు

తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ హెచ్చరికలు

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: తెలంగాణలో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మూడేళ్లు గడించిన పల్లెలను విస్మరించారని తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి విమర్శించారు. గురువారం నగరంలో జరిగిన ఈసంఘం విస్తృత స్థాయి సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచులకు సింగిల్ చెక్ పవర్ ఇవ్వాలని, స్టాప్ డ్యూటీ బకాయిలు, ఉపాధి పథకం నిధులు, మైనింగ్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలకు అందజేసినట్లు మాజీ సర్పంచులకు నెలకు ఫించన్లు, మృతిచెందిన వారికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. నిత్యం ప్రజలకోసం శ్రమిస్తామని, దీంతో ఆరోగ్య సమస్యలు ఎదురైతున్నాయని హెల్త్‌కార్డులు జారీ చేయాలని సూచించారు. నెలరోజుల్లోగా తమ డిమాండ్లను నేరవేర్చకపోతే ఛలో ప్రగతి భవన్ ముట్టిడి కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. సమస్యలు సాధించుకునే వరకు అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు శంకర్‌యాదవ్, పురుషోత్తంరెడ్డి, నరేందర్, ఆశోక్, అంజనీప్రసాద్, మదుసూదన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వార్త

విధుల నిర్వహణ మార్గమే
పేరు ప్రతిష్టల సంపాదనకు దారితీస్తుంది.
-మహాత్మాగాంధీ


ఉద్యమ బాటలో యువత

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులు రేపటి దేశభవిత నిర్ణేత యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ దశాబ్దాల తరబడి ఉపన్యాసాలు ఇస్తూ యువజన సంక్షేమంకోసం దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. యువజనుల్లో ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులు యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదవిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుకుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలి పనికి వెళ్ల లేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అల వాటు లేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దో గొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహంఉంది. సంఘంలో తమకు స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు.


ఇకపోతే మెడికల్‌ఇంజనీరింగ్ చేసిమెరికల్లాంటి యువతీయువకులు ఇప్పటి వరకు విదేశాలకు వెళ్లిపోయేవారు. అమెరికాలో వచ్చిన మార్పులు, ప్రధానంగా ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ విధానం వల్ల అక్కడ అవకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. దీంతో అటువెళ్లలేక, ఇక్కడ ఉండలేక ఇతర దేశాల వైపు చూస్తున్నారు. కొందరు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీవంటి దేశాలకు పయనం కడుతున్నారు. ఇక మహారాష్ట్రలో విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల తదితర డిమాండ్లతో నిన్న బుధవారం మరాఠాలు పెద్దఎత్తున నిర్వహించిన ఉద్యమం ఇందుకు అద్దం పడుతున్నది. మహారాష్ట్ర నలుమూలల నుండి లక్షలాదిగా తరలివచ్చిన మరాఠా క్రాంతి మోర్చ పేరిట శాంతియుత మౌనప్రదర్శన పాలకుల కళ్లుతెరిపించేలా ఉంది. 'సకల్ మరాఠా సమాజ్'ఆధ్వర్యంలో ఉదయం పదకొండు గంటలకు బైకాలాలోని జిజామాతా ఉద్యాన్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన పది కిలోమీటర్లకుపైగా సాగింది. మహారాష్ట్ర జనాభాలో దాదాపు మూప్పైమూడు శాతంఉన్న మరాఠీల్లో అసంతృప్తి రానురాను పెరిగిపోతున్నది. పెరిగిపోతున్న నిరుద్యోగిత నష్టాల ఊబిలో కూరుకుపోతున్న వ్యవసాయరంగం, దీనికితోడు గత ఏడాది జూలై పదమూడున అహ్మద్‌నగర్ జిల్లా కోపర్టి గ్రామంలో ఒక మరాఠా బాలికపై కొందరు అత్యాచారం జరిపి హత్యచేసిన సంఘటన మరాఠీల్లో అసంతృప్తిని పరాకాష్ఠకు చేర్చిందని చెప్పొచ్చు. గత కొంత కాలంగా ఈ సమస్యలపై వారు ఉద్యమిస్తూనే ఉన్నారు. అన్నిటి కంటే ముఖ్యంగా రుణమాఫీ వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలనే వారి డిమాండ్‌ను పట్టించుకోవడంలేదనే ఆవేదన రైతాంగంలో వ్యక్తమవుతున్నది. అందుకే ఈప్రదర్శనలో పాల్గొనేందుకు మహారాష్ట్ర నలుమూలలనుండి యువతీయువకులతోపాటు రైతులు, ఇతర వర్గాలు పెద్దపెత్తున పాల్గొన్నాయి. ఒక్క మహారాష్ట్రలోనే కాదు దేశమంతా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అటు వ్యవసాయరంగం గిట్టుబాటు కాక, ఇటు ఉపాధి దొరకక ఎన్నో లక్షల కుటుంబాలు జీవనోపాధి కోసం ఉన్న ఇళ్లను, ఊరిని కన్నవారిని వదిలి వలసబాటపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగాలేదు. దేశవ్యాప్తంగా ఇదేపరిస్థితి కొనసాగుతున్నది. అంతకంతకు పెరుగుతున్నది. ఉపాధికల్పన అంటున్నారు. వేలాది ఉద్యోగాలు ప్రకటిస్తున్నారు. ఆచరణకు వచ్చేసరికి న్యాయ సమస్యల మూలంగానో మరే ఇతర కారణాలతోనో అవి అంతగా అమలుకు నోచుకోవడం లేదు. ఏ పథకాలు ప్రవేశపెట్టినా మరెన్ని రుణాలు అందిస్తున్నామని చెప్పినా ఈ పథకాలు నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరడంలేదని చెప్పొచ్చు. డబ్బు, పలుకుబడి ఉన్నవారితో లేక కొందరు రాజకీయ నాయకుల తోకలకో ఇవి చేరడంతో యువజనుల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. అంతేకాదు అటు ప్రభుత్వ అధికారులు, బ్యాంకు ఉద్యోగుల మధ్య సమన్వయం లోపిస్తున్నది. ఫలితంగా నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరడం లేదు.

ఇక ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వేలాది మంది నిరుద్యోగులను మోసం చేసే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నది. డిపాజిట్ల రూపంలో వేలాది రూపాయలు వసూలు చేసుకోవడం బోర్డులు తిప్పేయడం కొనసాగుతూనే ఉన్నది. ఇదంతా ఆ లేతమనస్సులపై చెరగని ముద్రవేస్తున్నది. సమాజంపై ప్రేమాభిమానాలు ఉన్న యువకులే పగ, ద్వేషంతో రగిలిపోతున్నారు. కొందరు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ఉద్రేకంతో అధికారులనో, రాజకీయ నాయకులనో నిలదీస్తే ఏదో ఒక ముద్రవేసి వేధింపులకు గురి చేస్తున్నారు. ఏది ఏమైనా ఆధునిక అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్న ఈ తరుణంలో ఆధునిక మానవుడు అపూర్వమైన మేధా సంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందనే విషయాన్ని పాలకులు విస్మరించరాదు.

> దేశ భద్రత పరిరక్షణలో ఏ సవాలునైనా దీటుగా ఎదుర్కొనే బలం భారత సైనిక బలగాలకు ఉంది.
>
> ■ రక్షణ శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ



> చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోవాలి. కానీ దాన్ని వక్రీకరించకూడదు.
>
> ■ జేడీయూ నేత శరద్‌పవార్



ప్రజావాక్కు



అవినీతిరహిత తెలంగాణ సాధ్యమా?

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి కనిపించకుండా చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం ఎంతైనాముదావహం. ఇంచు మించుగా అన్నిప్రభుత్వ శాఖలకూ ఈ అవినీతి విషపు పురుగు పాకిపోయింది. ప్రభుత్వ పథకాలన్నీ చేతివాటంగాళ్లతో అసలు లక్ష్యాలకు బారెడుదూరంలో ప్రస్థానిస్తున్నాయి. చేతిలో రొక్కంపడనిదే ఫైలు ముట్టుకోని స్థితికి కొందరు ఉద్యోగులు, అధికారులు చేరిపోయారు. ఉద్యోగులు కార్యాలయాల్లో సమయవేళలు అసలు పాటించడం లేదు. ఇలాంటి వాళ్లందరినీ మంచి వాళ్లుగా మార్చి అవినీతిరహిత తెలంగాణను సాకారం చేయడం అంత సులభం కాదు. నిర్మాణాత్మక కృషితో ఒకవేళ ప్రభుత్వం దాన్ని సాధ్యమైనంతవరకు సాధించగలిగితే అంతకంటే కావలసింది ఏముంది.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

చైనా వస్తు బహిష్కరణ

స్వదేశీ తయారీ చైనా వస్తు బహిష్కరణ ఉద్యమాలు శాశ్వతంగా విజయవంతంకావాలంటే మన తయారీ సంస్థలు వ్యాపారులు కూడా కొంత లాభాపేక్ష తగ్గించుకొని సాధ్యమైనంత తక్కువ ధరలకు ప్రజలకు అందుబాటులోకి తేవాలి. సహజంగా సామాన్య ప్రజానీకం అవసరం తీరితే చాలు అనుకొని నాణ్యత కంటే చౌకధరలకే మొగ్గుతారు. చైనా ప్రపంచ మార్కెట్‌లోకి దూసుకుపోవడానికి ముఖ్యకారణమిదే. కనుక మన తయారీ సంస్థలు కూడా చౌకధరల మార్గం అనుసరిస్తే వాటి డిమాండు, విక్రయాలు కూడా పెరిగి లాభాలు కూడా గణనీయంగా పెరుగుతాయి. కొన్ని కార్పొరేట్ సంస్థలైతే తమకు పెరిగిపోతున్న భారీ లాభాలను ఏం చేయాలో తెలియక ముఖ్య అధికారుల జీతభత్యాలను భారీగా పెంచుకుంటున్నాయి. కనుక ఇకనైనా అటువంటి సంస్థలు తమ ఉత్పత్తులను ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తూ బ్యాంకు బకాయిలు సక్రమంగా చెల్లిస్తుంటే ప్రజలపై భారం తగ్గడమే కాకుండా దిగుమతులు తగ్గి విలువైన విదేశీ మారకం మిగిలి దేశానికి మేలు జరుగుతుంది.

● తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరుజిల్లా

రోడ్డు ప్రమాదాలకు యువత బలి

రోడ్డు ప్రమాదాలు అతివేగం వల్ల జరిగేవే. వాహనం నడిపే టప్పుడు చిన్నపాటి పొరపాటు కూడా పెను ప్రమాదానికి కారణం కావచ్చు. దానికి వేగం తోడైతే జరిగే నష్టం అనూహ్యం. ముఖ్యంగా తెలంగాణలో ఎక్కువగా యువత ప్రాణాలు రోడ్డు పాలవుతున్నాయి. దీనికి కారణం మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ నడపడం మద్యం సేవించిగాని సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ గాని వాహనం నడపరాదని హెచ్చరికల బోర్డు పెట్టినా యువత మారడం లేదు. తమపై కుటుంబ సభ్యులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయరాదని, తల్లిదండ్రులకు విషాదం మిగల్చరాదని యువకులు గ్రహించాలి. తల్లిదండ్రులు కూడా గారాబంతో పిల్లలకు బైకులు, స్మార్ట్‌ఫోన్‌లు కొని ఇచ్చేముందు ఆలోచించాలి. మద్యం సేవించి వాహనం నడపమని ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తామని యువకులు ఎవరికివారు ప్రమాణం చేసుకోవాలి.

● వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

కూలీల బతుకులు మారేనా?

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌మండల కేంద్రంలో జరిగే ఆదివారం సంతకు ఒక ప్రత్యేకత ఉంది. చౌటుప్పల్ చుట్టుపక్కల గ్రామాలు దాదాపు 60గ్రామాల ప్రజలు ఆదివారం జరిగే సంతకు వస్తారు. ఈ సంతలో ఎక్కువగా గుంపులు, గుంపులుగా ఎగబడి కొనుగోలు చేసేవి ఏమిటంటే ధనవంతులు తొడిగేసిన పాతబట్టలు, ఈ సంతలో ఎక్కువగా అమ్ముడుపోతాయి. ఈ ప్రాంతాలలో 100పైగా కంపెనీలు ఉన్నాయి. పాతబట్టలు ఎక్కువగా కొనుగోలు చేసేవారు ఎవరంటే ఈ కంపెనీల్లో కూలీలుగా పనిచేస్తున్నటువంటి చత్తీస్‌ఘడ్, ఒడిశా, కోల్‌కతా, మహారాష్ట్ర, బీహార్ ప్రాంతాల నుండి వచ్చి కూలీలుగా మారిన వలస బిడ్డలు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారి కూలీల బతుకులకు భరోసా ఏది? వారిని పట్టించుకునేవారే కరువు. అభివృద్ధిలో భారత్ ముందుకుపోతుందన్న ప్రభుత్వానికి వీరిబాధలు పట్టవా?

● గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం

కల్తీ పాలను నిరోధించాలి

ఇటీవలికాలంలో దేశమంతటా పాలలో రసాయనాలు జోడించి కల్తీ చేయడం ఒక భయంకరమైన వ్యాపారం అయిపోయింది. లక్షలాది మంది సైలెంట్ కిల్లర్‌గా అభివర్ణింపబడుతున్న కల్తీ పాలు సేవించి తీవ్రఅనారోగ్యం బారినపడుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగించే ఈ దుశ్చర్యను ఖండిస్తూ కఠిన చర్యలు తీసుకోమని గత మార్చి నెలలోనే సుప్రీంకోర్టు హెచ్చరించినా పాలకులు ఉదాసీనత వైఖరి ప్రదర్శించడం దారుణం. సింథటిక్ రసాయనాలు, యూరియా కలిపిన పాలను గుర్తించడం దాదాపుగా అసాధ్యం. అందమైన ప్యాకెట్లతో, ఆకర్షణీయమైన బ్రాండ్ల పేర్లు పెట్టి మార్కెట్‌లో విడుదల చేస్తున్నందున వినియోగదారులు మోసపోతున్నారు. కోట్లరూపాయల కల్తీపాల వ్యాపారం దేశంలో విశృంఖలంగా జరుగుతున్నా ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదో అర్థంకావడం లేదు. మరోకపక్క ఆవులు, గేదెలకు ఆక్సిటాసిన్ ఇంజక్షన్లు ఇచ్చి ఎక్కువ పాల ఉత్పత్తిని చేస్తుండటం వలన పాలను సేవించేవారు అటు పశువులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

నిజమైన స్వాతంత్య్రం ఎప్పుడు?

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 70 సంవత్సరాలు గడచినా ఆ స్వాతంత్య్ర ఫలాలను అనుభవించడం లేదు చాలా మంది. స్త్రీలకు స్వేచ్ఛ కరువైంది. స్త్రీలపై అత్యాచారాలు, లైంగికవేధింపులు, గృహహింసలు, ప్రేమపేరుతో దాడులూ నానాటికీ పెరుగుతున్నాయే తప్ప అదుపులోకి రావడంలేదు. స్త్రీలకు రక్షణకరువైంది. అవినీతి, లంచగొండితనం పెరుగుతుంది. యువత మితిమీరిన స్వేచ్ఛతో దారితప్పుతున్నారు. కొంత మందిలో నేర ప్రవృత్తి పెరుగుతుంది. వ్యాపారస్తులు కల్తీ వస్తువులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ధనిక, పేద, అంతరం మరింతగా పెరుగుతుంది. అడుగడుగునా రకరకాల దోపిడీలతో సామాన్య జనం విలవిలలాడుతున్నారు. పాలకులు శ్రద్ధచూపి సమాజాన్ని మంచిదారిలో పెట్టినప్పుడే నిజమైన స్వాతంత్య్రఫలాలు అందరికీ అందుతాయి.

● సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

పతనం దిశగా ప్రభుత్వ విద్యా విధానం

ఎన్. రాజేంద్రప్రసాద్

ప్రపంచంలో ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే దానికి ప్రధాన కారణం మెరుగైన విద్యావ్యవస్థ. విద్యావ్యవస్థకి పునాది ప్రాథమిక విద్య. ఈ ప్రాథమిక విద్య విద్యార్థి భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. కోటి ఆశలతో ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ లక్ష్యాన్ని విద్యార్థులకు బంగారు భవిష్యత్ అందించడంద్వారా సాకారం చేసుకోవడం కోసం ప్రయత్నం చేసుకోవాలి. కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన మూడు వసంతాలు పూర్తి చేసుకున్న ఈ తరుణంలో అలాంటి లక్ష్యం వైపు అడుగులు పడకపోవడం శోచనీయం. ప్రైవేట్‌స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామన్న ముఖ్యమంత్రి మాటలు మాటలుగానే మిగిలాయి. డిఎస్సీ నిర్వహణ కావచ్చు, ఉపాధ్యాయుల ప్రమోషన్స్ కావచ్చు, అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ విషయంలో ప్రభుత్వం విఫలం అయిందనే చెప్పవచ్చు. ఎందుకంటే వేసవి సెలవులు పూర్తి అయి నూతన విద్యాసంవత్సరం ప్రారంభం అవుతున్న ఈ తరుణంలో కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కొత్త అనుమానాలను రేకెత్తించడమే. ఎందుకంటే ప్రైవేట్‌పాఠశాలల ఫీజులు లక్షల్లో డొనేషన్లు, ఇతరత్రా పేర్లతో ఫీజులు దండుకొంటున్నాయి. కార్పొరేట్ పాఠశాలలు బ్రాండ్‌పేరుతో విచ్చల విడిగా ఇ-టెక్నో, ఒలంపియాడ్, ఐఐటి లాంటిపేర్లతో విద్యార్థితల్లిదండ్రులను నిలువుగా దోచుకుంటున్నాయి. ప్రభుత్వంమాత్రం తూతూమంత్రంగా కమిటీలు వేసి చేతులు దులుపుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఫీజు నిర్ధారణ కమిటీలు వేసిఅన్ని కార్పొరేట్‌స్కూళ్లల్లో ఒకే విధమైన ఫీజులు వుండే విధంగా చట్టాలు తీసుకురావాలి. కానీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి వాటి మూలాలు మర్చిపోవడం బాధకలిగించే విషయం. ప్రభుత్వ బడులు నాణ్యతతో కూడుకున్న విద్యను అందించాలంటే మౌలిక వసతులు, పాఠ్యపుస్తకాలు సకాలంలోపూర్తిగా అందేవిధంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలి. ప్రభుత్వ బడులలో చదువుకునే విద్యార్థులకు ఒకటో తరగతి నుండి ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాల్సిన అవసరం ఉంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన గురుకుల విద్యాలయాల పరిస్థితి కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా ఉంది. ముఖ్యంగా గురుకులాలలో విద్యాసంవత్సరం ప్రారంభం కావస్తున్నా సొంత భవనాలు, మౌలిక వసతులు లేక అగచాట్లు పడుతున్న తీరు మనందరం చూస్తున్నదే. మరోకపక్క కేంద్ర ప్రభుత్వం బాలికల మరుగుదొడ్లకు నిధులు ఇస్తామని ముందుకొస్తున్నా తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వబడులలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా వారి మానసిక స్థైర్యాన్ని పెంచేందుకు ప్రతి పాఠశాలలో ఒక యోగా అధ్యాపకున్ని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే కొత్త తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం, వారి మానసిక బలహీనతలను తెలియచేస్తుంది.

నాణ్యత, నాణ్యత అంటున్న ప్రభుత్వం ఎందుకు ఎంఇఓ, డిఇఓలను, శాశ్వత హెడ్‌మాస్టర్స్‌ను నియమించలేకపోతోంది. అదే విధంగా 1:20 అని చెప్తూనే విద్యార్థులకు సరిపోయే ఉపాధ్యాయులను నియమించలేకపోతున్నారు. తెలంగాణ నూతన విద్యావిధానంలో అయినా జిల్లా పరిషత్, డిఇఓ నియంత్రణలో ఉండే ఉపాధ్యాయులకు ఒకే విధానాలు వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కోర్టుపరిధిలో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని కేసులను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేసినప్పుడే ఉపాధ్యాయులు బాగా పనిచేస్తారు. ఉపాధ్యాయులకు ప్రోత్సాహకం లభిస్తుంది. వాస్తవానికి ఉపాధ్యాయుల తరపున గెలిచిన ఎమ్మెల్సీలు గెలవగానే పార్టీలు మారి ఉపాధ్యాయుల సమస్యలను గాలికి వదిలివేయడం జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సుమారు 38 లక్షల విద్యార్థుల భవిష్యత్‌తో కూడుకున్న విషయం కాబట్టి పాఠశాల విద్యను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావిధానంలో అవలంబిస్తున్న నూతన విధానాలను అనుసరించి కొత్త మార్గదర్శకాలను తయారు చేయాలి. నేడు ప్రైవేట్ విద్యపట్ల విద్యార్థుల తల్లిదండ్రులుఆకర్షితులు అవుతున్నారు. ప్రభుత్వ విద్యపట్ల ఆకర్షితులు కాలేకపోతున్నారు. ఎందుకంటే నాణ్యత ప్రమాణాల లోపం, మౌలికవసతులు, సరైనపర్యవేక్షణ లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. రేషనలైజేషన్ అంటు కాలయాపన చేస్తూ అన్ని పాఠశాలలు మూసివేస్తున్నారు. ఇలా మూసివేస్తూ వెళ్తుంటే ప్రభుత్వ విద్య, పాఠశాలలు తమ అస్థిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వైఫల్యమే దీనికి పరాకాష్ఠ. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వంకొన్ని పథకాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. కాని నేటి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొన్ని పథకాలను మాత్రమే అమలు చేస్తూ, చేస్తున్న పథకాలను నామమాత్రంగా బడిబాట, మధ్యాహ్నభోజనం అమలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నాయి. పాఠశాల విద్య ఈవిధంగా ఉంటే ఇంటర్‌మీడియట్ ప్రభుత్వ నియంత్రణలో పనిచేయకుండా కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల కింద కొట్టుమిట్టాడుతుంది. ఒక పేద విద్యార్థి ఆశయాలు, ఆశలపై నీళ్ల చల్లుతూ లక్షరూపాయలు డొనేషన్లతో పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారిపోతుంది. తెలంగాణ వస్తే కార్పొరేట్ విద్యను తొలగిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వారే కార్పొరేట్ విద్యావ్యవస్థకు కొమ్ముకాస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో కార్పొరేట్ విద్యను నియంత్రణ చేయాలంటే ప్రభుత్వ ఇంటర్‌మీడియట్ విద్యను పటిష్టపరచాలి. ప్రభుత్వ కళాశాలలు కొన్ని పట్టణాలకే పరిమితం అయ్యాయి. ఉన్న కళాశాలల్లో అరకొర సౌకర్యాలు, అధ్యాపకుల కొరత తదితర అనేక సమస్యలకు నిలయంగా వర్ధిల్లుతున్నాయి.

కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలు ఒకే పేరుతో విస్తరించి ఐఐటి, ఎఐఇఇ, ఇఎమ్‌సిఇటి, మెడిసిన్ పేర్లతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. అంటే దాదాపు మూడు లక్షల నుండి ఐదు లక్షల వరకు ఫీజుల పేర్లతో వసూళ్ల దోపిడీ చేస్తున్నారు కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలు. ప్రభుత్వ ఉన్నత అధికారులుమాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. కార్పొరేట్ మాఫియాను ప్రభుత్వ నియంత్రణలో తీసుకురావాలి అంటే కొన్ని కఠిననిర్ణయాలు తీసుకోవాల్సిందే. ఇంటర్మీడియేట్ విద్యను ఐదు లక్షల నుండి పది లక్షల మంది వరకు తెలంగాణ రాష్ట్రంలో అభ్యసిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా ఆన్‌లైన్ అడ్మిషన్స్ నిర్వహించి ఇంజనీరింగ్, మెడికల్ ఫీజుల నియంత్రణ కమిటీ వేసి, చట్టం తీసుకువచ్చి ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో ఒకే విధంగా ఫీజులు ఉండేలా చూడాలి. ప్రభుత్వం అలా చేయనంత వరకు ప్రభుత్వ కళాశాలలో ఐఐటిలు, ఎంసెట్‌లు పేద విద్యార్థులు అందుకోవడం కలగానేమిగిలిపోయి డబ్బున్నవారే ఇంటర్‌విద్యకు దగ్గర అవుతారు. ఉన్నతవిద్యలో ప్రమాణాలు పాటించాల్సిందే ఎందుకంటే ఉన్నత విద్య అందుకొని బంగారు తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకుంటారు. ఎక్కడైతే ఉన్నత విద్యప్రమాణాలు బాగుంటాయో ఆ రాష్ట్రం టెక్నాలజీలోగాని, సాంకేతిక పరిజ్ఞానంలో కాని ముందుకెళ్తుంది. ఉన్నత విద్య పూర్తిగా గవర్నమెంట్ నియంత్రణలో ఉన్న పాత విధానాలను అంటే సమైక్య రాష్ట్రంలో మాదిరే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మొన్నటికి మొన్న నిర్వహించిన ఆన్‌లైన్ అడ్మిషన్స్ నిర్వహణలో ఉన్నత విద్యామండలి కాదని 46కాలేజీలు కోర్టుకు వెళ్లడం ఉన్నత విద్యామండలిని, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడమే. ఇప్పటికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో మౌలిక వసతులు, అధ్యాపక అధ్యాపకేతర నియామకాలు జరిగి ప్రైవేట్ కళాశాలలకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఉన్నత విద్యను తయారు చేయాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులలో చైతన్యం పెంచేందుకు ఉద్యోగ మేళాలు, టెక్నాలజీలలో పోటీపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

దేశం మొత్తం డిజిటలైజేషన్ అవుతుంది కాని తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఆ దిశగా ప్రయత్నం జరగడం లేదు. ఉన్నతవిద్యలో పిజి, రీసెర్చ్ పెరగాలంటే విశ్వవిద్యాలయాలకు ఎక్కువ నిధులు కేటాయించి కొత్త సంస్కరణలకు నాంది పలకాలి. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర విశ్వవిద్యాలయాలు సుమారు 13 యూనివర్శిటీలు ఉన్నాయి. వాటికి సమైక్య పాలకులు ఎలా అయితే సవతి తల్లి ప్రేమ చూపెట్టారో టిఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా అలానే చేస్తుంది. ఒక్కో యూనివర్శిటీకి అంటే ఉస్మానియాకు 1000కోట్లు, మిగతా యూనివర్శిటీలకు 500 కోట్లు నిధులు మంజూరు చేసి టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను చిత్తశుద్ధితో నిర్వహిస్తే ఉస్మానియా యూనివర్శిటీ ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ, కెయు కేమ్‌బ్రిడ్జ్ అవుతుంది తప్ప లేదంటే విశ్వానికి నిలయంగా ఉండాల్సిన యూనివర్శిటీలు ఖాళీ దర్శనంతో వెలవెలబోతుంటాయి. యూనివర్శిటీల వైస్ ఛాన్స్‌లర్‌ల నియామకంలో ఇప్పటికే దాదాపు 30నెలలు ఆలస్యంజరిగింది. కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్శిటీ విసి లేక ఇప్పటికే 36 నెలలు అంటే దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడు. విశ్వవిద్యాలయాలు అభివృద్ధివైపు నడవాలంటే సమాజానికి ఏదైనా అందించాలంటే ఇలాంటి అరకొర వసతులతో ఎలా అంటే ప్రశ్నార్థకమే! తెలంగాణ రాష్ట్రంలో యూనివర్శిటీలలో ఇప్పటికే దాదాపు 1600 వందల అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మూడుసంవత్సరాలు కావొస్తున్నా నోటిఫికేషన్లు ఇప్పటివరకు లేవు. అన్ని సెట్స్‌లు ఒకే దగ్గర నిర్వహించి సంవత్సరం మొత్తం క్యాలండర్ ఇయర్ ప్రకటించాలి. ఐసెట్, ఎంసెట్, ఎడ్‌సెట్, పిజి సెట్, పాలిసెట్ లాంటి సెట్స్ అన్ని కూడా ఉన్నత విద్యామండలి కేంద్ర ప్రభుత్వం మాదిరి ఒకే డైరెక్టరేట్ కిందకు తీసుకురావాలి. ప్రతి యూనివర్శిటీ వాటిఅస్థిత్వం, వారి స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బతీసేలా ప్రభుత్వం జోక్యంఉండకూడదు. వాటితోపాటు విశ్వవిద్యాలయాలలో12బికాని ఎన్‌ఎసి కాని అక్రిడియేషన్ కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం యూనివర్శిటీలపనితీరుకు నిదర్శనంఅని చెప్పవచ్చు. నేటి తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు పరి శోధనలకు నిలయాలుగా నూతన పరిశోధనలతో తెలంగాణకు కొత్త శోభ తేవాలంటే ప్రభుత్వం మొద్దునిద్రవీడి తగినవిధంగా నిధులు, నియామకాలతో ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ వైపు యూనివర్శిటీలు ఒక మార్గదర్శనం ఇవ్వాలంటే నూతన పరిశోధనలతో కొత్త ఒరవడి సృష్టించాలంటే ప్రభుత్వతోడ్పాటు ఎంతోఅవసరం. ప్రభుత్వతోడ్పాటు లేకుంటే ప్రభుత్వవిద్య, యూనివర్శిటీలప్రమాణాలు మరింతకుంటుపడుతాయి. ❒

(రచయిత: ఏబివిపి జాతీయ కార్యవర్గ సభ్యుడు)

కాలుష్య నివారణకు ఇటుక బట్టీల మూసివేత

కనుకుల యాదగిరి రెడ్డి

దేశంలో కాలుష్య నియంత్రణ మండలి అనుమతి లేకుండా నడుపుతున్న ఇటుక బట్టీలను మూసివేయించాలని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశించడం ఇప్పుడు ఉత్కంఠకు దారితీస్తోంది. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇంతవరకు రాష్ట్రంలో ఎన్ని ఇటుక బట్టీలు ఉన్నాయో ఆరా తీయడానికి ప్రయత్నిస్తోంది. ఇంతవరకు రాష్ట్రంలో ఎన్ని ఇటుక బట్టీలున్నాయో కాలుష్యనియంత్రణ మండలికి తెలియకపోవడం విస్మయం కలిగిస్తోంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ అధ్యయనం ప్రకారం ఇటుకబట్టీల్లో బొగ్గు ఎక్కువగా వినియోగిస్తుంటారు. బొగ్గు నుంచి ఎక్కువగా కాలుష్య కారకాలు అయిన కార్బన్ మోనాక్సయిడ్, సల్ఫర్‌డయాక్సయిడ్, వంటివి వెలువడుతుంటాయి. వీటివల్ల శ్వాసకోశ వ్యాధులు సంక్రమిస్తాయి. అయితే పిసిబి వర్గాలు మాత్రం2009 నుంచి ఇటుక బట్టీల అజమాయిషీ తమ విధులలో పరిగణించడం లేదని రెవెన్యూ విభాగమే ఇప్పుడు ఇటుక బట్టీలను అజమాయిషీ చేస్తోందని చెప్పాయి. 2010లో అవిభక్త ఆంధ్రప్రదేశ్ విడుదల చేసిన జిఓ 88 ప్రకారం కాలుష్య నియంత్రణ మండలి కేవలం సలహాదారు పాత్రనే నిర్వహిస్తుందని, కాలుష్యనివారణకు సూచనలు ఇవ్వడంవరకే తమ బాధ్యతగా పేర్కొన్నారు. వాస్తవానికి ఈ ఇటుక బట్టీల కాలుష్యనివారణను అమలు చేయాల్సింది జిల్లా కలెక్టర్లు, విలేజి తహశీల్దార్లే. నిందితులపై సిఆర్‌పిసి సెక్షన్ 133కింద కేసులు నమోదు చేయవలసింది వారే. అయితే రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండళ్లు పర్యావరణ అనుమతులను జారీ చేస్తుంటాయి. తెలంగాణరాష్ట్రంలో ఇటుక బట్టీలపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అజమాయిషీ కొరవడడంతో ఎన్ని ఇటుక బట్టీలు రాష్ట్రంలో ఉన్నాయో సిబ్బందికి తెలియకుండా పోయింది. కానీ ఇప్పుడు కేంద్రం నుంచి ఆదేశాలు జారీ కావడంతో అమలు చేయడం కష్టసాధ్యమవుతుంది. రాష్ట్రంలో ఇటుక బట్టీలు ఆరు బయలు గానే మండించే పద్ధతిలో ఉంటాయి. అత్యధికంగా కాలుష్యాన్ని విస్తరిస్తాయని రాష్ట్ర కాలుష్య నియంత్రణ పర్యావరణ ఇంజనీర్ భద్రగిరిష్ పేర్కొన్నారు.



కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి వెలువడిన కొత్త మార్గదర్శకాల ప్రకారం ఇటుకబట్టీలు ఆరుబయలు మండుతున్నట్టు కాకుండా కాలుష్యం బయటకురాకుండా అనేక వంపులతో ఉండాలి. బొగ్గును అత్యధికంగా వినియోగించుకున్నా తక్కువ కాలుష్యం ఉండాలి. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటుక బట్టీల కాలుష్యాన్ని ఏవిధంగా నివారించవచ్చునో తెలియచేసే సమాచారాన్ని చిన్న రాష్ట్రాల నుంచి రప్పించుకుంది. కేంద్ర పారిశ్రామిక కాలుష్య నియంత్రణ మండలి డివిజన్ అధికారి అబ్బే ఎస్ సోని ఈ సందర్భంగా ఈ సమస్యపై స్పందిస్తూ రాష్ట్రాలు తమ పరిధిలో ఎన్ని ఇటుక బట్టీలు ఉన్నాయో పూర్తి వివరాలు అందించలేదని, ఇప్పుడు కేంద్ర నియంత్రణ మండలి ఆదేశాలతో వాస్తవ వివరాలు రాబట్టవచ్చని అన్నారు. ఈ ఇటుకబట్టీల యూనిట్ల వల్ల పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతోందని చెప్పారు. ఈ ఏడాది జనవరిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు రాచకొండ పరిధిలోని ఇటుక బట్టీలపై దాడులు చేసి అక్కడ పనిచేసే బాలకార్మికులకు విముక్తి కలిగించారు. ఆ బాలలంతా దారుణమయిన పరిస్థితుల్లో ఆ ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారు. వారిలోచాలా మంది ఊపిరితిత్తులు, శ్వాససంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు. భూతాపానికి ఇటుక బట్టీలు కూడా కొంత దోహదం చేస్తున్నాయి. ఇప్పుడు కేంద్ర కాలుష్యనియంత్రణ మండలిజారీ చేసిన కొత్త ఆదేశాలతో కొంతవరకు సత్ఫలితాలు వస్తాయని అధికారయంత్రాంగం విశ్వసిస్తోంది. పర్యావరణానికి హితమైన మట్టి ఇటుకలవైపు ఇప్పుడు వెళ్లవలసి ఉందని ఫెర్రోసిమెంటుతో తయారు చేసినవి వినియోగించేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని పర్యావరణవేత్త డాక్టర్ పురుషోత్తం రెడ్డిసూచించారు. అయితే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలను రాష్ట్ర అధికార యంత్రాంగం ఏ విధంగా అమలు చేస్తుందో ఏవిధంగా ఇటుకబట్టీల కాలుష్యాన్ని నివారించగలుగుతుందో పరిశీలించాల్సిందే. ❒

దిగుమతి సుంకం రద్దుతో ఊతం

పుట్టా సోమన్న చౌదరి

ప్రధాన ఆహారధాన్యాల ఉత్పత్తిలో మిగులు స్థానంలో ఉన్న భారతదేశం వంట నూనెల విషయానికి వచ్చేటప్పటికి పూర్తిగా దిగుమతులపై ఆధారపడిపోయింది. ఇప్పటికి 60 శాతానికి పైబడి వంటనూనెలను దిగుమతి చేసుకోవలసి వస్తుంది. దీని విలువ 60వేల కోట్ల రూపాయలు పైమాటే. ఈ తరుణంలో రైస్‌బ్రాన్ (తవుడు నుండి తీసిన నూనె) వంటనూనె ఉత్పత్తి విషయంలో మనదేశానిదే అగ్రస్థానం కావటం కాస్త సంతోషానిచ్చే అంశం. మూడు దశాబ్దాల కిందట పశువుల దాణాకు ఉపయోగించే తవుడు నుండి వంటనూనె తీయటమా అని ఆశ్చర్యపోయిన వారు ఇప్పుడు ఈ నూనె వినియోగస్థాయిని చూసి విస్తుపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆసియాఖండానికి చెందిన పలుదేశాలు తవుడు నూనె ఉత్పత్తి విషయంలో ప్రతి ఏటా ప్రగతిని సాధిస్తున్నాయి. అయినా అగ్రస్థానాన్ని భారతదేశం నిలబెట్టుకుంటూ వస్తోంది. ప్రపంచ రైస్‌బ్రాన్ వంటనూనె ఉత్పత్తిలో సింహభాగం 36శాతం మనదేకావటం గమనార్హం. అయితే ఇప్పటికీ మనదేశంలో పెద్దఎత్తునగల తవుడు నూనెమిల్లులకు సరిపడా ముడి పదార్థం దొరకటం లేదు. ఈ కారణంగా తవుడు నూనె మిల్లులు తమ సామర్థ్యంలో 65 శాతానికి మించి పనిచేయడం లేదు. విదేశాల నుండి తవుడు దిగుమతి చేసుకొనే అవకాశం ఉన్నా 15 శాతం దిగుమతి సుంకం కారణంగా మిల్లులు దిగుమతికి వెనుకంజ వేస్తున్నాయి. ఈ కారణంగా వ్యవసాయ వాణిజ్యరంగ నిపుణులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 15 శాతం తవుడు దిగుమతి సుంకాన్ని రద్దుకు ఒప్పించాయి. ఫలితంగా మలేషియా, బంగ్లాదేశ్, మయన్మార్ దేశాల నుండి తవుడు దిగుమతి చేసుకోవటానికి అవకాశం లభించింది. ఈ పరిణామం పట్లభారత తవుడు నూనె మిల్లుల సమాఖ్య (ఎస్.ఇ.ఎ) హర్షం ప్రకటించింది.

ధాన్యాన్ని మర అడినప్పుడు సుమారుగా 63 నుండి 65 శాతం బియ్యం, 23నుండి 25 శాతం ఊక, 8 నుండి 10 శాతం తవుడు వస్తాయి. భారతదేశంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి తవుడు దోహదపడింది. పశువుల దాణాలో తవుడుకే అగ్రస్థానం. పాల అధిక దిగుబడికి, పాలల్లో వెన్న శాతాల పెరుగుదలకు తవుడును ప్రధాన పశువులదాణాగా వినియోగిస్తారు. అయితే సుమారు 30 సంవత్సరాల కిందట తెలుగు వాడైన సర్దేశాయి తిరుమలరావు తవుడు నుండి నూనె తీసే ప్రక్రియను కనుగొని సంచలనం సృష్టించారు. అనంతపురంలోని తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో ఈ విజయాన్ని సాధించారు. మొదట్లో తవుడు నూనెలను సబ్బుల తయారీకి, గ్రీజు, సౌందర్య ఉపకరణాలు, ఇతరరసాయనాల తయారీకి వినియోగించేవారు. దరిమిలా మరికొన్ని ప్రయోగాలు చేసి తవుడు నూనెలోని ఆక్సిడెంట్స్‌ను తొలగించి వంటనూనెగా వినియోగించటం మొదలుపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా బియ్యం వినియోగ దేశాలలో రైస్‌బ్రాన్ ఆయిల్ వినియోగం ఏటా రెండు నుండి మూడు శాతం వృద్ధిని నమోదు చేస్తోంది. ఆరోగ్యపరంగా తవుడు నూనెకు వైద్యుల మద్దతు లభించింది.

తవుడు నూనెలో విలువైన పోషకాలు ఉన్నాయి. తక్కువ కొలెస్ట్రాల్ గల నూనెగా ఇది పేరు పొందింది. విలువైన 'ఇ' విటమిన్‌కు ఇది ఖజానాగా మారింది. వంటనూనెలలో పేరు పొందిన ఆలివ్ ఆయిల్‌ను సైతం సవాల్ చేసే విశిష్ట అంశాలు ఈ నూనెలో ఉండటం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఈ నూనె వాడకం ఊపు అందుకుంది. వంటనూనెల్లో వందలరకాలుఉన్నా అందులో పేరుపొందిన మొదటి పదిరకాల్లో తవుడు నూనెస్థానం సంపాదించింది. ఇందులో యాంటి ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉన్నాయి. జపాన్ అయితే ఏకంగా ఈ నూనెను 'హృదయరక్షణ నూనె'గా పేర్కొంది. థాయ్‌లాండ్‌కు చెందిన కింగ్ బ్రాండ్ ఆయిల్‌కి విశ్వవ్యాప్తంగా పేరు ఉంది. అమెరికాలోని కాలిఫోర్నియాతోపాటు మరికొన్ని రాష్ట్రాలలో ఈ నూనె వాడకం గణనీయంగా పెరిగింది. చివరకు అమెరికా కూడా వాణిజ్యపరంగా తవుడు నూనెను ఉత్పత్తి చేసి అంతర్జాతీయ వంట నూనెల రంగంలోకి కాలుపెట్టింది. ప్రపంచంలో వరి ఎక్కువగా ఉత్పత్తి అయ్యే చైనాను, ప్రపంచ వరి మార్కెట్ శాసిస్తున్న థాయ్‌లాండ్‌ను పక్కకు నెట్టి భారతదేశం తవుడు నూనె ఉత్పత్తి, వినియోగం ఎగుమతుల్లో దూసుకుపోతోంది. ప్రియాఫుడ్స్, రుచి, రైస్‌రిచ్ లాంటి పేరుపొందిన సంస్థలు రైస్‌బ్రాన్ ఆయిల్‌ను మార్కెట్ చేసే విధానం కూడా ఈ నూనె వినియోగశాతం పెరగడానికి దోహదపడింది. కాగా నూనె తీసిన తవుడుకు కూడా గిరాకీ ఎక్కువగానే ఉంది. ఈ రంగంలో కూడా భారతదేశం తన సత్తా చాటుతోంది. ఏటా నూనె తీసిన తవుడు దిగుమతి ద్వారా 500కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తోంది. ఈ తవుడు ఎక్కువగా కాకినాడ, విశాఖపట్నంఓడరేవుల నుండి ఎగుమతి అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలో వరి పండించే అన్ని రాష్ట్రాలలోనూ 400కిపైగా తవుడు నుండి నూనె తీసే మిల్లులు ఉన్నాయి. నూనె తీసిన తవుడును ప్రధానంగా బ్రిటన్, జర్మనీ, రష్యా, సింగపూర్‌లు దిగుమతి చేసుకుంటున్నాయి. ప్రస్తుతం మనదేశంలో 8.2 లక్షల టన్నుల తవుడు నూనె ఉత్పత్తి అవుతోంది. ముడి తవుడులో 15 నుండి 24 శాతంనూనె ఉంటుంది.

తవుడు నూనె మిల్లులుఎక్కువగా ఉన్నచైనా, భారత్, థాయ్‌లాండ్, జపాన్ వియత్నం దేశాలు అనారోగ్యకర పోటీ నివారణ కోసం ఒక సమాఖ్యగా ఏర్పడ్డాయి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రైస్ బ్రాన్ ఆయిల్ (ఐ.సి.ఆర్.బి.ఒ) పేరుతో ఈ సమాఖ్య 2013 లో థాయ్‌లాండ్‌లో సమావేశమైంది. వంటనూనెల వినియోగంలో తవుడు నూనె ప్రాధాన్యత గురించి విశ్వవ్యాప్త ప్రచారంచేయాలని సమాఖ్య కీలక నిర్ణయం తీసుకుంది. తవుడు నూనె ఉత్పత్తి దేశాలను ప్రోత్సహించడం మరిన్ని పరిశోధనలు చేయడం అనే అంశాలపై కూడా చర్చించింది. పాకిస్థాన్, మయన్మార్, బంగ్లాదేశ్, దక్షిణ కొరియా, ఇండోనేషియా దేశాలను సమాఖ్యలో అనుబంధ సభ్యదేశాలుగా గుర్తించింది. కాగా అమెరికా, ఉరుగ్వే దేశాలు కూడా సభ్యత్వం కోసం ముందుకు రావడం శుభసూచకం. గుండెజబ్బుల నివారణ కారకాంశాలతోపాటు తక్కువ కేలరీలు ఇతర నూనెల్లో లేని 'ఇ' విటమిన్20 శాతం తక్కువ నూనె వాడినా రుచులలో తేడా లేకపోవడం మొదలైన సుగుణాలు తవుడు నూనెల్లో ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ కితాబు ఇచ్చింది. అయినా ఇప్పటికి ప్రపంచ వంట నూనెల రంగంలో 60 శాతం వాటాను పామాయిల్ సోయా చిక్కుడు నూనెలే ఆక్రమించడం కొసమెరుపు. ❒

రాష్ట్రంలో ఉత్పాదకరంగానికి ఊపు

పరిశ్రమ ఏర్పాటుకు సిఎం చంద్రబాబుతో జపాన్ బృందం భేటీ

- రూ.1000 కోట్లతో టోరే కంపెనీ ఏర్పాటు - శ్రీ సిటీలో టోరే కంపెనీ టెక్నికల్ టెక్స్‌టైల్స్ యూనిట్
- చిత్తూరులో రాక్‌మెన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.540 కోట్లు - ఒకే రోజు రెండు కంపెనీలు రూ.1540 కోట్లు పెట్టుబడులు

విజయవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త: నవ్యాంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడులు వెల్లువలా తాకుతున్నాయి. రాష్ట్రంలో రూ.1540కోట్లు పెట్టుబడులు పెట్టడానికి జపాన్ కంపెనీ టోరే రూ.1000కోట్లు హీరో మోటార్ కార్పొరేషన్ కంపెనీ అయిన రాక్‌మెన్ ఇండస్ట్రీస్ రూ.540 కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. ప్రధాని నరేంద్ర మోడీ మేడిన్ ఇండియా పిలుపు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మేకిన్ ఆంధ్రప్రదేశ్ పిలుపు తరువాత పరిస్థితిని క్షుణంగా అధ్యయనం చేసిన మీదట ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించినట్లు టోరే కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుతో శ్రీ సిటీని తాము తమ పెట్టుబడికి, వ్యాపార విస్తరణకు గమ్యస్థానంగా నిర్ణయించుకున్నట్లు వివరించారు. శ్రీ సిటీలో టెక్నికల్ టెక్స్‌టైల్ ఉద్పాదక పరిశ్రమను నెలకొల్పనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టువల్ల ప్రత్యక్షంగా రూ.100మందికి, పరోక్షంగా 300నుంచి 400మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి టోరే గ్రూప్ ఆఫ్ కంపెనీ వార్షిక టర్నోవర్ 20.3 బిలియన్ డాలర్లని తెలిపారు. ప్రపంచంలోని 25దేశాల్లో తమ సంస్థకు పరిశ్రమలు ఉన్నాయని, ఓవర్సీస్ నెట్ సేల్స్ 9.5బిలియన్ డాలర్లని తెలిపారు. తమ సంస్థల్లో 46,248మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. టోరే గ్రూప్ ఫూబర్ టెక్స్‌టైల్స్, కార్బన్ ఫైబర్, లైఫ్ సైన్స్, రసాయన, పర్యావరణ, ఇంజనీరింగ్ రంగాలలో వ్యాపారం చేస్తోందని వివరించారు. భారత్‌లో తన వ్యాపార విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేసిన టోరే కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు గురువారం సచివాయలంలో టోరే ఇండియా విభాగం కంపెనీ ప్రతినిధులు, రాక్‌మెన్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. టోరే ఇండియా గ్రూప్ కంపెనీ శ్రీ సిటీలో తన ఉత్పత్తి యూనిట్‌ను ప్రారంభించనున్నది. చిత్తూరు జిల్లా దక్షిణ భారతదేశానికి లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అటు చెన్నయ్ నగరానికి, ఇటు కృష్ణపట్నం పోర్టుకు దగ్గరగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల సంస్థ నుంచి శ్రీ సిటీకి భూమిని బదలాయిస్తుందన్నారు. నెలాఖరులోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు.


గురువారం సచివాయలంలో సిఎం చంద్రబాబును కలిసిన జపాన్ ప్రతినిధుల బృందం

రాక్‌మేన్ ఇండస్ట్రీస్ పెట్టుబడులు రూ.540 కోట్లు

ఇదిలా ఉంటే హీరో మోటో కార్స్ గ్రూప్‌నకు అనుబంధంగా ఉన్న రాక్‌మెన్ ఇండస్ట్రీస్ ఆంధ్రప్రదేశ్‌లో రూ.540కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. రూ.2105కోట్ల వార్షిక టర్నోవర్ కలిగిన ఈ గ్రూప్ తన ఉత్పాదక ఫ్లాంటును చిత్తూరు జిల్లాలో నెలకొల్పనుంది. హీరో మోటార్ కార్స్, పోర్డ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్ అవసరాలు తీరుస్తుంది. ఈ ఉత్పాదక ఫ్లాంటు ఏర్పాటయితే 4000ఉద్యోగావకాశాలు కలుగుతాయని కంపెనీ డైరెక్టర్ వీరరాఘవన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ ఉత్పాదక యూనిట్ ద్విచక్రవాహనాలకు, నాలుగు చక్రాల వాహనాలకు కావలసిన అల్యూమినియం డైకాస్ట్ భాగాలను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ ప్రాజెక్టును 3దశలలో నెలకొల్పుతామన్నారు. మొదటి దశలో 2019నాటికి రూ.300కోట్ల పెట్టుబడులతో 600నుంచి 700ఉద్యోగావకాశాలు కల్పిస్తామని వివరించారు. చిత్తూరులో నెలకొల్పే తమ యూనిట్ ద్వారా రూ.600కోట్ల వార్షిక టర్నోవర్ ఉండగలదని అంచనా వేస్తున్నట్లు వీరరాఘవన్ ముఖ్యమంత్రికి వివరించారు. భూ కేటాయింపు జరిగిన వెనువెంటనే నెలరోజుల్లో శంకుస్థాపన చేసి ఫ్లాంటు నిర్మిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో జాస్తి కృష్ణకిషోర్, టోరే ఇండియా విభాగం కంపెనీ ఎండి పిజెకరు సెవెంగా, వైఎస్ ప్రెసిడెంట్ అజయ్‌సింగ్ సిరోహి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యుకిషి డెగుషి, డైరెక్టర్ కట్సు యుకి యమదే, రాక్‌మేన్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ వి. వీరరాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో మంత్రి శిద్దా షష్టబ్ది వేడుకలు


గురువారం హరిహరక్షేత్రంలో జరిగిన ప్రత్యేక పూజల్లో దండలు మార్చుకుంటున్న శిద్దా దంపతులు

చీమకుర్తి, ఆగస్టు 10, ప్రభాతవార్త: రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖామాత్యులు శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతుల షష్ట్యబ్ధి వేడుకలు చీమకుర్తి హరిహరక్షేత్రంలో గురువారం వైభవంగా జరిగాయి. ఇదే రోజున మంత్రి పుట్టినరోజుకూడా రావడంతో భారీ కేక్‌ను కుటుంబసభ్యులు, టిడిపి నేతలు, అభిమా నుల సమక్షంలో కట్ చేశారు. బుధవారం అర్ధరాత్రి వరకూ పూజలు చేసిన ఆయన తిరిగి గురువారం ఉదయం క్షేత్రానికి సతీసమేతంగా చేరుకున్నారు. పలు ఆలయాలలో స్వామివార్లను దర్శించుకున్న ఆ దంపతులు ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ప్రత్యేకపూజలు చేశారు. కుటుంబసభ్యులు సుధీర్ కుమార్, శృతి, వెంకట ఫణికుమార్, సునీతలు వారికి పుణ్యస్నానాలను గావించారు. దంపతుల పూజకు విచ్చేసిన వారి అన్నలు వెంకటేశ్వరరావు, వెంకట్రావు, వెంకటసుబ్బారావు, పాండురంగారావు, బివి శ్రీనివాసరావు, వెంకటకృష్ణారావు, నాగేశ్వరరావులు సతీసమేతంగా హాజరై వారిరువురకూ ఆశీస్సులు అందజేశారు. పూర్ణాహుతి తర్వాత అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో భారీకేక్‌ను మంత్రి శిద్దా దంపతులు కట్ చేశారు. రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరక్టర్ శ్రీధర్‌బాబు, కాట్రగడ్డ రమణయ్య, మంచా శ్రీనివాసరావు, గోల్డెన్ గిరిబాబు, మన్నం ప్రసాద్, రావిపాటి రాంబాబు, బొమ్మిశెట్టి కిరణ్, నూకల సురేంద్ర, చలగండ్ల హనుమంతరావు, గ్రంధి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు. హరిహరక్షేత్రం ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో నది నుంచి తెప్పించిన నీటితో వారు పుణ్యస్నానాలు ఆచరించారు.

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పితాని, మండలి

రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్‌లు హరిహరక్షేత్రానికి వచ్చి షష్ట్యబ్ధి ఉత్సవాలు చేసుకుంటున్న శిద్దా దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. ఒంగోలు, పొన్నూరు, బాపట్ల, మార్కాపురం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ధూళిపాల నరేంద్ర, కోన రఘుపతి, జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, బీద రవిచంద్ర, జిల్లా డైరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనంతరాములు, మాజీ ఎమ్మెల్యేలు బియన్ విజయకుమార్, కందుల నారాయణరెడ్డి తదితరులు ఆ దంపతులకు అభినందనలు చెప్పారు. శిద్దా కుటుంబంలో శిద్దా వెంకటేశ్వరరావు, హనుమంతరావు, సురేష్, సుధాకర్, బాలాజీ, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు వేల సంఖ్యలో అన్నదానం నిర్వహించారు. ఒంగోలులో శుక్రవారం షష్టి పూర్తి మహోత్సవాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

దేశం గర్వించదగిన మహోన్నతవ్యక్తి వెంకయ్యనాయుడు

ఎపికి ఎనలేని సహాయ, సహకారాలు అందించారు: మంత్రి లోకేష్


న్యూఢిల్లీలో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును అభినందిస్తున్న మంత్రి లోకేష్

విజయవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త: భారత దేశం గర్వించదగిన మహోన్నతవ్యక్తి ఎం.వెంకయ్యనాయుడు అని, కేంద్ర మంత్రిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని సహాయ, సహకారాలు అందించారని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ ప్రస్తుతించారు. భారత దేశ 13వ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన ఎం.వెంకయ్యనాయుడును న్యూఢిల్లీలోని ఆయన స్వగృహంలో మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబద్ధత, క్రమశిక్షణ, అన్కితభావంతో కూడిన ప్రజాసేవకు తార్కాణం వెంకయ్యనాయుడని, నేటి యువతరానికి వారి సూచనలు, సలహాలు ఎంతో ఉపయుక్తం అని అన్నారు. భారత దేశ ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నిక కావడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని అన్నారు. ఆయన ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనప్పటికి ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి గురించి ప్రధానంగా చర్చించారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ వెంట పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్, మాగంటి వెంకటేశ్వరరావు(బాబు), అవంతి శ్రీనివాసరావు, జెసి దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఆంధ్రప్రదేవ్ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ టకాకి కజితకు గీతం ఫౌండేషన్ అవార్డు

12న వ్యవస్థాపక దినోత్సవంలో అందజేత


డాక్టర్ టకాకి కజిత

విశాఖపట్నం (ఎయు క్యాంపస్), ఆగస్టు 10, ప్రభాతవార్త: ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, టోక్యో విశ్వవిద్యాలయం కాస్మిక్ రే రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరక్టర్ డాక్టర్ టకాకి కజితను గీతం ఫౌండేషన్ అవార్డు-2017కు ఎంపిక చేసినట్టు వర్శిటీ వీసీ ప్రొఫెసర్ ఎం.ఎస్.ప్రసాదరావు తెలిపారు. గీతం వర్శిటీ 37 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈనెల 12న నిర్వహించనున్న వ్యవస్థాపక దినోత్సవంలో డాక్టర్ టకాకి కజితకు గీతం ఫౌండేషన్ అవార్డు-2017తోపాటు ప్రశంసాపత్రం, 10 లక్షల రూపాయల నగదు మొత్తాన్ని అందజేస్తామన్నారు. కాస్మిక్ రే ఫిజిక్స్‌లో ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ టకాకి కజిత 2015లో కెనడాకు చెందిన ఆర్థర్ మెక్‌డొనాల్డ్‌తో కలిసి నోబెల్ ప్రైజ్‌ను అందుకున్నారన్నారు. పలు విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్‌లు అందుకున్న ఆయన సుప్రసిద్ధ శాస్త్రవేత్తగా అలుపెరుగని పరిశోధకునిగా గుర్తింపు పొందరన్నారు. గీతం అధ్యక్షులు డాక్టర్ ఎంవివిఎస్‌మూర్తి రూ.3 కోట్ల నిధితో నెలకొల్పిన గీతం ఫౌండేషన్ ప్రపంచంలోని అత్యుత్తమ శాస్త్రవేత్తలను, పరిశోధకులను, ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసేవారిని గుర్తించి ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా గీతం వ్యవస్థాపక దినోత్సం సందర్భంగా గీతం ఫౌండేషన్ అవార్డును అందజేస్తూ వస్తున్నదని తెలిపారు.

ఫిల్మ్, నంది అవార్డులకు కమిటీలు

హైదరాబాద్, అగస్టు 10, ప్రభాతవార్త: ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్, బిఎన్ రెడ్డి, నాగిరెడ్డి మరియు చక్రపాణి నేషనల్ ఫిల్మ్ అవార్డులు, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డుల ఎంపికకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నందీ ఫిల్మ్ అవార్డుల ఎంపికకు మరో కమిటీని నియమించిది. 2016 సంవత్సరానికి సంబంధించిన ఈ అవార్డులకు ఈ కమిటీ ఎంపిక చేయనుంది. వీటితోపాటు, 2015, 2014 సంవత్సరాలకు సంబంధించి ఆయా అవార్డులకు కూడా కమిటీలను ఏర్పాటు చేసింది. 2016 సంవత్సరానికి నందీ ఫిల్మ్ అవార్డుల ఎంపికకు ఏర్పాటు చేసిన కమిటీకి ఛైర్మన్‌గా నిర్మాత, నటుడు పోకూరి బాబూరావును ప్రభుత్వం నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో మెంబర్ కన్వీనరుగా ఎపీ స్టేట్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి ఉంటారు. ఇంకా ఈ కమిటీలో సభ్యులుగా కొరియోగ్రాఫర్ శివ సుబ్రహ్మణ్యం, నటుడు ఈశ్వరావు, దర్శకుడు, నిర్మాత పిఎన్ రామచంద్రరావు, దర్శకుడు ఎం వి రఘు, జర్నలిస్ట్ చల్లా భాగ్యలక్ష్మి, దర్శకుడు శివనాగేశ్వరావు, కెమెరామెన్ పిఆర్‌కె రాజు, దర్శకుడు మద్దినేని రమేష్, జర్నలిస్ట్ కె రవిచంద్రన్, జర్నలిస్ట్, దర్శకుడు ప్రభు ఉన్నారు.

జాతీయ అవార్డుల కమిటీ

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డులు, బిఎన్‌రెడ్డి, నాగిరెడ్డి, చక్రపాణి జాతీయ ఫిల్మ్ అవార్డులు, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డుల ఎంపికకు నియమించిన కమిటీలో ఛైర్మన్‌గా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మెంబర్ కన్వీనరుగా ఎపిఎస్‌ఎఫ్‌టివిటిడిసి ఎండి, సభ్యులుగా డి.సురేష్‌బాబు, అల్లు అరవింద్, ఎం.అర్జున్‌రాజులను ప్రభుత్వం నియమించింది.

నంది టివి అవార్డులకు కమిటీ

2016 సంవత్సరానికి సంబంధించి నంది టివి అవార్డుల ఎంపికకు ఏర్పాటు చేసిన కమిటీకి ఛైర్మన్‌గా అర్టిస్ట్ సన, మెంబర్ కన్వీనరుగా ఎపిఎస్‌ఎఫ్‌టివిటిడిసి ఎండిలను నియమించింది. సభ్యులుగా నిర్మాత, పబ్లిసిటీ డిజైనర్ ప్రమోద్‌కుమార్, డైరెక్టర్, ఆర్టిస్ట్ అశోక్‌కుమార్, రచయిత శంకరమంచి పార్థసారధి, ఆర్టిస్ట్, నిర్మాత సరస్వతి, ఆర్టిస్ట్ ఉమారెడ్డి, గుంటూరుకు చెందిన వి.హేమలత, ఆర్టిస్ట్ రాగిణి, కె.నగష్, పి.వెంకటేశ్వరావు, డైరెక్టర్ ఎస్.పల్లేశ్వరావును నియమించింది.

శ్రీవారి ఆశీస్సులతో తెలుగు ప్రజలు ఆనందంగా ఉండాలి: స్పీకర్ కోడెల


గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న స్పీకర్ కోడెల

తిరుమల, ఆగస్టు 10, ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వరస్వామివారి కరుణాకటాక్షాలు, ఆశీస్సులతో తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్ ఆకాంక్షించారు. తిరుమల శ్రీవారిని గురువారం ఉదయం స్పీకర్ డాక్టర్ కోడెల దర్శించుకున్నారు. ఈయనకు తిరుపతి జెఇవో పోలా భాస్కర్ స్వాగతం పలికారు. ఉదయం ఇష్టదైవం శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. జెఇవో శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రంతో సన్మానించారు.

పోలవరం పనులు ఈరీతిలో సాగితే.. 2018 నాటికి గ్రావిటీద్వారా నీరెలా ఇస్తారు: మాజీ మంత్రి దగ్గుబాటి


గురువారం వ్యూపాయింట్‌ద్వారా పోలవరం పనులను పరిశీలిస్తున్న దగ్గుబాటి, ఉండవల్లి తదితరులు

పోలవరం, ఆగస్టు 10, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం అంచనా విలువలు ప్రతీ సంవత్సరం పెరుగుతున్నా, పనులు మాత్రం వేగవంతంగా జరగడం లేదని మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు విమర్శించారు. గురువారం ఆయన మాజీపార్లమెంటు సభ్యులు ఉండవల్లి అరుణకుమార్‌తో కలసి పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందరర్శించారు. ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ అతిధి గృహంలో గల పాజ్రెక్టు నమూనా ద్వారా ఇరిగేషన్ ఇ.ఇ. పి.వి.కుమార్ వారికి వివరించారు. అనంతరం వ్యూపాయింటు నుండి ప్రాజెక్టులో జరుగుతున్న పనుల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ ప్రాజెక్టు అనుకున్న సమయానికి పూర్తి అయ్యేపరిస్థితులు లేవని అన్నారు. వాస్తవంగా ఎంత పని జరిగింది అని విషయం తెలుసుకోవడానికి వచ్చినట్లు తెలిపారు. ప్రాజెక్టులో ప్రధానంగా ఎర్త్‌వర్క్, ర్యాక్‌ఫిల్‌డ్యామ్, స్పిల్‌వే, కాఫర్‌డామ్‌లని చెప్పారు. ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డామ్ పనులు 2 కిలోమీటర్ల మేర జరగవలసి ఉండగా 600 మీటర్ల పని మాత్రమే జరిగిందన్నారు. స్పిల్‌వేకు 14 లక్షల క్యూబిక్ మీటర్లు పనిచెయ్యవలసి ఉండగా, 2 లక్షల క్యూబిక్ మీటర్లు పనిజరిగింది. ఇంకా గేట్ల పని జరుగుతోందన్నారు. ఒక్కొక్క గేటు 26 మీటర్ల ఎత్తు, 16 మీటర్ల వెడల్పు, 150 అడుగుల లోతు నుంచి వీటిని పెట్టవలసి ఉంటుందన్నారు. ఈ విధంగా పనులు జరిగితే 2018 మార్చికి పనులు పూర్తి కావన్నారు. ప్రాజెక్టు నిర్మించడానికి ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ 2013 మార్చిలో 4007 కోట్లతో ఒప్పదం చేసుకుందన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టును అర్హతలేని ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని అన్నారు. ఈ ప్రాజెక్టు అంచనాలు 2014లో 16వేల కోట్ల రూపాయలుగా, 2017 సంవత్సరానికి 50 నుండి 52వే కోట్ల రూపాయలుగా అంచనాలు పెరుగుతున్నాయన్నారు. అయినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణంలో చిత్తశుద్ధి ఉండటం లేదన్నారు. ప్రాజెక్టు అంచనాలు పెంచాలంటే కేంద్ర ప్రభుత్వం ఆథారిటీ, సంబంధిత శాఖతో ఒప్పందాలు చేసుకుని అప్పుడు పెంచాలని వివరించారు. పట్టిసీమ ఎత్తిపోతలను 3 సంవత్సరాలలో తీసివేస్తామని శాసనసభలో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. పురుషోత్తపట్నం పూర్తిచేసి ఎడమ ప్రధాన కాలువనుండి తీసుకువెళ్ళతామని అంటున్నారని తెలిపారు. కాని కాపర్‌డామ్ మొదలు కాకుండా, ఎల్‌యంసి పూర్తికాకుండా ఏవిధంగా నీటిని తీసుకువెడతారని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో 2018 నాటికి గ్రావిటీ ద్వారా నీటిని పంపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇ పేరయ్య, పోలవరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుండె మార్పిడి రోగికి రూ.15 లక్షల సాయం


పెద్ద మనస్సుతో స్పందించిన సిఎం చంద్రబాబు


గురువారం విజయవాడలో సిఎం చంద్రబాబును కలిసిన కిరణ్‌కుమార్ కుటుంబ సభ్యులు

విజయవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త: అతడికి భార్య, ముగ్గురు చిన్నారులు. మంచి భవిష్యత్తు నిర్మించుకుంటున్న ఆ యువకుడిని డాక్టర్లు చెప్పిన విషయం శరాఘాతంలా తాకింది. నందాల్య పట్టణానికి చెందిన అంచుల కిరణ్‌కుమార్ (34) గత నాలుగేళ్లుగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. అతడు అనేక ఆస్పత్రులచుట్టూ తిరిగాడు. ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తుండంతో వైద్యపరీక్షలు చేయించాడు. పుట్టపర్తిలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీస్‌లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించగా గుండె మార్పిడితోనే మనుగడ సాగించగలడని వైదు ్యలు తేల్చారు. ఇందుకు రూ.20 నుంచి 25 లక్షలు వ్యయం అవుతుందని అంచనా వేశారు. అసలే పేదరికం. ఉన్న కొద్దిపాటి ఆస్తి గుండె వైద్యానికే కరిగిపోయింది. ఈ పరిస్థితిలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సచివాలయంలో కలిశారు. తన బిడ్డను ఆదుకోవాలని కిరణ్‌కుమార్ తల్లి అంచుల రాజమ్మ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కిరణ్ భార్య, ముగ్గురు చిన్నారులను చూసి ముఖ్యమంత్రి చలించిపోయారు. కిరణ్ గుండె మార్పిడి శస్త్ర చికిత్సకు రూ.15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోంది

నంద్యాలలో ఇసి నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఆధికారపార్టీ నేతలు



బాపట్ల, ఆగస్టు 10, ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం అంతుందని వైసీపి ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అవేధన వ్యక్తం చేసారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉన్న ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ప్రభాతవార్తకు నంద్యాలలో ఉపెన్నికల సందర్భంగా ఆధికార పార్టీ చెపడుతున్న అన్యాయాలను, అక్రమాలను ఆయన గురువారం వివరించారు. నంద్యాలలో ప్రజాస్వామ్యాన్ని ఆదికార పార్టీ అపహాసం చేస్తుందన్నారు. గతంలో ఎన్నికల సమయంలో ఓటకు నోటు అని చెప్పుకునే వారని కాని ప్రస్తుతం నంద్యాలలో ఓటుకు రేటెంత అని సామాన్యుడు కూడా అడుగుతున్నారన్నారు. అధికార పార్టీ అధ్వర్యంలో ఓటుకు రూ.5వేలు అని ప్రచారం జరుగుతుందన్నారు. బజార్‌లో ఇద్దరు కలిస్తే ఓటుకు ఎంతిస్తారు అనే మాటతప్ప వేరే మాట వినపడటం లేదన్నారు ఈ పరిస్థితి దేనికి సంకేతమో అర్థం కావడం లేదన్నారు.. నంద్యాలలో సుమారు 2లక్షల 30 వేల ఓట్లు ఉన్నాయని ఓట్ల ప్రకారం చూసుత తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నట్లు సుమారు రూ.100 కోట్లు ఎన్నికల కోసవ ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇంతటి దారుణం మరేది ఉండదన్నారు. డబ్బులేని వారు రాజకీయ అర్హత ఉన్నా పోటీ చేసే పరిస్థితి లేదన్నారు. మల్టి మిలియనర్స్ చేతుల్లో భారతదేశం వెలుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చెపడుతున్న విధానాలు భవిష్యత్ రాజకీయాలకు మంచి సంప్రదాయం కాదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే అభద్రతా భావంతో తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. ఎన్నికల కమీషన్ నియమనిభందలను ఉల్లంగిస్తున్నారని తెలిపారు. అందువలననే ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారే. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రభుత్వం ఆత్మవిమర్శలు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని దిగజార్చవద్దన్నారు.

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు డైరెక్టర్‌గా సుధీర్

హైదరాబాద్, అగస్టు 10, ప్రభాతవార్త: కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు డైరెక్టర్‌గా జెఆర్ సుధీర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం సుధీర్ వర్క్ అండ్ అకౌంట్స్‌లో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అలాగే ఆంధ్రాబ్యాంకు చీఫ్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఇ.రాంబాబును శ్రీనిధి క్రెడిట్ కో-పరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమిస్తూ గురువారం మరో ఉత్తర్వును విడుదల చేసింది.

రెండు నెలల్లో ఇ-పాస్ ప్రక్రియ పూర్తి

❖ 100 శాతం తూకంతో డీలర్లకు బియ్యం అందించాలి

❖ జాయింట్ కలెక్టర్లతో ఖిషన్ శి2.ఆనంద్



గురువారం హైదరాబాద్‌లో జాయింట్ కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న సివి.ఆనంద్

హైదరాబాద్, ఆగష్టు 10, ప్రభాతవార్త: ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇ పాస్ విధానం అమలులో జాయింట్ కలెక్టర్ల భాగస్వామ్యం పెరగాలని రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సివి ఆనంద్ అన్నారు. గురువారం ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో 1545 షాపులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 5,775 రేషన్ షాపుల్లో ఇ-పాస్ మెషిన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చేల్, సిద్దిపేట్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యిందని, ఈ నెల 19నాటికి వరంగల్ (అర్బన్), వరంగల్ (రూరల్), జయశంకర్ భూపాలపల్లి, జగిత్యాల, పెద్దపల్లి, జనగాం, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్ జిల్లాల్లోని 4,159 షాపుల్లో ఇ-పాస్ మిషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో 17,200 షాపులకుగాను 10 వేల షాపుల్ల ఈ పాస్ ప్రక్రియ పూర్తయినట్టు అవుతుందన్నారు. పాత నిజామా బాద్, నల్గొండ జిల్లాల్ల అక్టోబర్ నెలలో పూర్తి చేస్తామని ఆ తర్వాత మితిగా ఆదిలాబాద్, నాగర్ కర్నూల్, గద్వాల్, వనపర్తి జిల్లాల్లో పూర్తిచేస్తామ న్నారు. రేషన్ డీలర్లకు సరైన తూకంలో బియ్యం సరఫరా చేయాలని లేనిపక్షంలో గోదాముల ఇన్‌చార్జీలు, జిల్లా మేనేజర్లపై తగిన చర్యలు తీసు కుంటామని సివి ఆనంద్ హెచ్చరించారు. గోదా ముల్లో వే బ్రిడ్జీల ఏర్పాటు అంశాన్ని పరి శీస్తున్నామని అప్పటివరకు అందుబాటులో ఉన్న వే బ్రిడ్జీలకు తగిన రుసుం చెల్లించి వందశాతం తూకంతో బియ్యాన్ని అందించాలన్నారు. తూకంలో తేడా వస్తుందని, క్వింటాల్‌కు రెండు నుంచి మూడు కిలోలు తక్కువగా వస్తున్నాయని రేషన్ డీలర్లు పదే పదే ఫిర్యాదు చేస్తున్నారని ఇప్పటినుండి అటువంటిపరిస్థితి రాకుండా చూడాల న్నారు. రేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని లబ్ధిదారులకు ఎస్ఎంఎస్ రూపంలో అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రేషన్ డీలర్లకు గోదాము నుంచి సరుకులు అందగానే లబ్దిదారుని చరవాణి (సెల్‌ఫోన్)కి మీకు రేషన్ వచ్చిందనే సంక్షిప్త సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చరవాణి సంఖ్యలను లబ్ది దారుల జాబితాకు అనుసంధానించే కార్య క్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన అధి కారులను ఆదేశించారు. ఇప్పటివరకు 43 శాతం మాత్రమే పూర్తి చేశారన్నారు. దీపం లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని ఆయన కోరారు. కలెక్టర్లు ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ లేని వారిని గుర్తించి అర్హులైన అబ్దిదారుల వివరాలను ఈపిడిఎస్ డేటాబేస్‌లో అప్‌లోడ్ చేయాలని ఈ ఎంపికలో ఎస్సి, ఎస్టి లబ్దిదారుల శాతంను గమనంలో ఉంచుకోవాలన్నారు. ఒకవేళ వారి శాతం నిర్దేశించిన దాని కన్నా ఎక్కువగా ఉంటే సాధారణ కేటగిరిలో నమోదు చేయాల న్నారు. క్షేత్రస్థాయిలో ఎల్పిజీ కనెక్షన్లు లేనివారికి ఎల్‌పిజి కనెక్షన్లు కేటాయించేలా లక్ష్యంగా పెట్టు కోవాల న్నారు. తహసీల్దార్లు, అసిస్టెంట్ పౌర సరఫరాల అధికారులు కార్డుహోల్డర్లలో ఎల్‌పిజి కనెక్షన్ లేనివారిని గుర్తించి అర్హులైన వారి వివరాలను సేకరించి దీపం వెబ్‌సైట్‌లో పొందు పర్చాలన్నారు. 31 జిల్లాలకు అనుగుణంగా సెప్టెం బర్ 1 నుంచి మార్చి 31, 2018 వరకు స్టేజ్ 2 కాంట్రాక్టర్ల ఎంపికకు టెండర్లను నిర్వహించాలన్నారు.

గడువు పొడిగించలేం: 33లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన సిఎంఆర్‌ను ఆగష్టు 31లోగా అప్పగిస్తామని అదనంగా కేటాయించిన నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన బియ్యాన్ని అప్పగిం చేందుకు మరో నెల రోజులు సెప్టెంబర్ 30వరకు గడువు ఇవ్వాలని వీడియో కాన్ఫరెన్స్‌లో రైస్ మిల్లర్లు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. అయితే నెల రోజులు గడువు పొడిగించే ప్రసక్తేలేదని వారంనుంచి రెండు వారాలు గడువుపొడిగించే అంశాన్ని పరిశీలిస్తామని హామినిచ్చారు. నిర్ణీత గడువు లోగా సిఎంఆర్‌ను సేకరించాలని ఆయన అధికారులను కోరారు. ఇప్పటివరకు మిల్లర్ల నుండి 54 శాతం బియ్యాన్ని సేకరించడం జరిగిందని మిగితా 46 శాతం సిఎంఆర్‌ను గడువు లోగా అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఖరీఫ్‌లో జిగిత్యాలలో కొ రైస్ మిల్ మినహా 99.94 శాతం భియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి గడువులోగా అప్పగించారని ఈ రబిలో కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.



గురువారం వేములవాడలో బాధితులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నేత విహెచ్

'బాధితులకు అండగా ఆమరణ నిరాహార దీక్ష'

వేములవాడటౌన్,అగష్టు10,ప్రబాతవార్త: నేరెళ్ల దర్ఘటనలో చిత్రహింసలకు గురైన పెంట బాణయ్య, కోల హరీశ్, చిట్యాల బాలరాజు, బత్తు మహేశ్, పసుల ఈశ్వర్‌కుమార్, గంధం గోపాల్‌లకు మద్ధతుగా ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు కాంగ్రెస్ సీనియర్‌నాయకులు వి.హనుమంతరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 30 వరకు బాదితులకు సరైన న్యాయం జరగాలని ప్రభుత్వానికి గడువు ఇస్తున్నట్లు ప్రకటించారు. బాధితులకు 30 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇంటికో ఉద్యోగం, వారి కుటుంబ సభ్యులను కెజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ నోరు అదుపు చేసుకోవాలని సూచించారు. మీడియాను సైతం కెసిఆర్ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. మీడియా నిజనిజాలు రాయడమే వారి పని. అలాంటి మీడియాను నిందించడం సరికాదన్నారు. బాధితులకు న్యాయం జరుగకుంటే షుగర్ పేషెంట్ అయినా నేను ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటానన్నారు. బాధితులకు అండగా అవసరమైతే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇతర జాతీయ నేతలను నేరెళ్లకు దింపుతాననీ హామి ఇచ్చారు. ఈ ప్రభుత్వం నియంతృత్వ పాలన కొనసాగిస్తుందన్నారు. నేరెళ్ల నియోజకవర్గంలోని ప్రజలపై కెటిఆర్ అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. పరామర్శలకు వచ్చిన కాంగ్రెస్ నేతలను టూరిస్టులని అభివర్ణించడం సరైంది కాదన్నారు. 8 మందిని రహస్యంగా నిర్బంధించి చిత్రహింసలకు గురి చేసిన ఘటనలో మంత్రి హస్తం లేకుండా పోలీసులు ఈ దుస్సాహసానికి పాల్పడరని ఆరోపించారు. కెటిఆర్ నియంతగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగరం వెంకటస్వామి, నాగుల విష్ణు,చిలుక రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల ఘటన తెలంగాణ చరిత్రలో మాయనిమచ్చ

టిమాస్ సభలో ప్రజాసంఘాల నేతలు



గురువారం ఖమ్మం సభలో ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రభాతవార్త ఖమ్మం, ఆగష్టు10: నేరెళ్లలో దళితులపై పోలీసులు చేసిన దాడి తెలంగాణ చరిత్రలో మాయని మచ్చల మిగులుతుందని ఖమ్మంలో గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేధిక (టీమాస్)సభలో ప్రజాసంఘాల నేతలు అన్నారు. స్థానిక భక్తరాందాస్ కళాక్షేత్రంలో టీమాస్ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగించారు. డ్రగ్, ల్యాండ్, లిక్కర్, గ్రానైట్ మాఫియాలు రాష్ట్రంలో యధేశ్చగా సాగుతున్నాయన్నారు. సిఎం కేసిఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని అన్నారు. సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులను పరామర్శించడానికి వచ్చిన లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారి గురించి అవహేళనగా మాట్లాడి ముఖ్యమంత్రికి దళితుల పట్ల ఉన్న చులకన భావాన్ని రుజువు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రజా గాయకుడు గద్దర్, ప్రముఖ గాయకురాలు విమలక్కలు మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో ఉన్న దుర్మార్గం ఎన్నడు లేదన్నారు. రాష్ట్రంలో 93శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఎంబీసీ కులాలు ఏకమైతే దొరల పాలనను అంతం చేయడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. ప్రజలకు ఓటే ప్రధాన ఆయుధమన్నారు. దేశంలో ఆహారపు అలవాట్లు, కట్టు, బొట్టు కూడా శాసిస్తున్నారని పేర్కొన్నారు. తరతరాలుగా ఉన్న నిచ్చెనమెట్ల సిద్ధాంతాన్ని ఈ సందర్భంగా గద్దర్ కళారూపాలతో చూపించారు. మేధావుల ఫోరం ఛైర్మన్ ఐ. తిరుమలి మాట్లాడుతూ అనేకమంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న తెలంగాణాలో కేసిఆర్ పాలనపై అతికొద్ది సమయంలో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇందుకేనా తెలంగాణ సాధించుకున్నదని భావన ప్రజల్లో వ్యక్తమవుతుందన్నారు. టీమాస్ కన్వీనర్ జాన్‌వెస్లీ మాట్లాడుతూ టీమాస్ ఏర్పాటైన అనంతరం కేసిఆర్‌కు వణుకుపుట్టిందన్నారు. అన్ని జిల్లాల్లోనూ అపూర్వమైన స్పందన లభిస్తోందన్నారు. దళితులపై, గిరిజనులపై దాడులు యధేశ్చగా జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికే 14జిల్లాల్లో 2700సంఘాలను ఏకం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా టీమాస్ ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా యర్రా శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు. అంతకు ముందు నగరంలోని నయాబజార్ కళాశాల నుంచి భక్తరాందాస్ కళాక్షేత్రం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సభలో కేవీపీఎస్ నాయకులు జాన్‌వేస్లీ, ప్రజా సంఘాల నాయకులు ప్రొఫెసర్ ఐ. తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎస్పీ నీటితో ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం

- ఎస్ఆర్ఎస్పీలోకి రివర్స్ పంపింగ్‌తో తాగు, సాగునీరుకు తొలగనున్న ఇబ్బందులు
- ఆరు జిల్లాల ప్రజలకు, రైతులకు ఎంతో మేలు: ఎంపి కవిత



గురువారం జగిత్యాలలో మాట్లాడుతున్న ఎంపి కవిత

ప్రభాతవార్త ప్రతినిధి / జగిత్యాల

ఎస్ఆర్ఎస్పీలోకి రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని నిలువ చేయడంతో 6 జిల్లాలకు పైనే రైతులకు, ప్రజలకు తాగు, సాగునీరు ఇబ్బందులు తొలగనున్నాయని నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గురువారం బాల్కొండ నియోజక వర్గంలోని పోచంపాడ్‌లో నిర్వహించనున్న ఎస్ఆర్ఎస్పీ పునర్జీవ సభకు ఎంపి కవిత జెండా ఊపి 80 ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కవిత మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్పీ ఉత్తర తెలంగాణ వరదాయిని అని రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని నిలువచేయడంతో 24 గంటలు రైతులకు నీటిని వాడుకునే వీలుంటుందన్నారు. కాల్వ ద్వారా వెలుతున్న నీరును గ్రామాల్లోని చెరువులకు పంపించడంతో సాగు, తాగు నీరుకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అలాగే రైతులు ఇప్పటి నుండి సంవత్సరంలో 3 పంటలు పండించుకునే వీలుంటుందని ముఖ్యంగా జగిత్యాల నిజామాబాద్ జిల్లా రైతులకు ఈ నీరు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టే ప్రతి కార్యక్రమం బడుగు, బలహీన వర్గాలు, రైతులు, మహిళల కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జెడ్‌పి ఛైర మ్‌న్ తుల ఉమ, టిఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జ్ వైద్యుడు సంజయ్‌కుమార్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బట్టు సతీష్, ఉపాధ్యక్షుడు అయిల్యేని వెంకటేశ్వర్‌రావు, టిఆర్ఎస్ నాయకులు, ముప్పాల రాంచందర్‌రావు, నక్కల రవీంధర్‌రెడ్డి, హరిఅశోక్‌కుమార్, అల్లాల దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరుకు మరో 21 గోదాములు

హైదరాబాద్, అగస్టు 10, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఈనెలాఖరుకు కొత్తగా మరో 21 గోదాములను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను మంచి ధరలు లభించేంత వరకూ నిల్వ చేసుకునే వెసులుబాటును కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా గోదాముల నిర్మాణాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా గత మూడేళ్లుగా రాష్ట్రంలో 18.55 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 355 గోదాముల నిర్మాణాన్ని చేపట్టింది. ఈ గోదాముల నిర్మాణానికి సుమారు 1054.50 కోట్ల రూపాయల మేర నిధులను ఖర్చు చేస్తోంది. ఈ అంచనా వ్యయంలో 95 శాతం మేర నాబార్డు నుండి రుణాన్ని తీసుకువచ్చింది. ఇప్పటి వరకూ 300 గోదాములు నిర్మాణం పూర్తయి అందు బాటులోకి వచ్చాయి. మిగిలిన 55 గోదాముల్లో 21 గోదాములను ఈనెలాఖరుకు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికార్లను ఆదేశించింది. మిగిలిన 34 గోదాముల నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తోంది. రాష్ట్రంలోని రైతాంగం పండించే వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ కల్పించే ప్రధాన ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రభుత్వం ఈ గోదాముల నిర్మాణాన్ని చేపట్టింది. మార్కెట్‌లో ధరలు లేనప్పుడు వారు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు అవసరమైన గోదాములను నిర్మించాలని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం నిర్ణయించింది. మంచి ధరలు వచ్చిన సమయంలో గోదాముల్లో నిల్వ ఉన్న ఉత్పత్తులను అమ్ముకోవడం ద్వారా రైతులు నష్టపోకుండా ఉంటారని ప్రభుత్వం భావించింది. మంచి ధరలు వచ్చేంత వరకూ వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వ గోదాముల్లో నిల్వ ఉంచుకునే వెసులు బాటును కలి ్పంచనుంది. అంతేకాకుండా గోదాముల్లో నిల్వ చేసుకున్న ఉత్పత్తులపై రైతులకు రుణాలను సైతం మంజూరు చేస్తోంది. ఇందుకు తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ మొత్తం 355 కొత్తగా గోదాములను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలోని ప్రతీ మండలంలోనూ గోదాములును నిర్మింప చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఓపెన్ వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపునకు మరో అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: ఓపెన్ స్కూల్లో పదవ తరగతితో పాటు ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపునకు ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించింది. తత్కాల్ పథకం కింద ఫీజును ఈ నెల 16 నుంచి 21వ తేదీ వ రకు చెల్లించవచ్చని డైరెక్టర్ వై.బాలయ్య తెలిపారు. సాధారణ ఫీజులకు అదనంగా పదవ తరగతికి 500 ఇంటర్మీడియేట్‌కు 1000 రూపాయలు అదనంగా చెల్లించాలన్నారు. 2017అక్టోబర్ 5వ తేదీ వార్షిక పరీక్షలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో పరీక్షలు రాయాలనుకుంటున్న వారి కోసం ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. దీన్ని ఆసక్తి కలిగిన అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డెయిరీ ఫెడరేషన్ ఇడిగా వెంకటేశ్వర్లు

హైదరాబాద్, అగస్టు 10, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర డెయిరీ డవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా ఎం.వెంకటేశ్వర్లును రాష్ట్ర ప్రభుత్వం నియ మించింది. దీనికి సంబంధించి పశుసంవర్థక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేష్ చంద గురు వారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రస్తుతం వెంకటేశ్వర్లు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తున్నారు.

నర్సంపేటను వరంగల్ రూరల్ జిల్లా కేంద్రం చేయండి

సిఎస్‌ను కలిసి కోరిన అఖిలపక్ష కమిటీ నాయకులు



గురువారం సచివాలయంలో సిఎస్ ఎస్‌పి సింగ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, ఆగష్టు 10 ప్రభాతవార్త: ప్రభుత్వం గత 10 నెలల క్రితం నర్సంపేట నియోజకవర్గంలోని 6 మండలాలు, వర్ధన్నపేట నియోజకవర్గంలోని కొన్ని మండలాలను కలుపుకొని వరంగల్ రూరల్ జిల్లాగా ప్రకటించింది..కానీ జిల్లా కేంద్రం ఎక్కడ అనేది స్పష్టమైన ప్రకటన చేయలేదని అందువల్ల అందరికీ అనువుగా ఉండే నర్సంపేటను రూరల్ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సింగ్‌ను గురువారం సచివాలయంలో కలిసిన నర్సంపేట అఖిలపక్ష కమిటీ కోరింది. నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి నేతృత్వంలోని ఈ కమిటీ ఈమేరకు ఆయనకు వినతిపత్రం అందజేసి దీని ఆవవ్యతకతపై వివరించింది. ఇందులో ప్రధానంగా 15 రోజులక్రితం ప్రభుత్వం గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామంను జిల్లా కేంద్రంగా ప్రతిపాదన తీసుకొచ్చిందని, ఇది వర్ధన్నపేటకు గానీ, పరకాలకు, నర్సంపేటకు గానీ సముచితస్థానం కాదని, రూరల్ జిల్లా కేంద్రంకు కావాల్సిన అన్నిరకాల సదుపాయాలు నర్సంపేటలో అందుబాటులో ఉన్నాయని వారు సిఎస్‌కు తెలిపారు. మున్సిఫ్ కోర్టు, స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నుంచి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వరకు ..విశాలమైన ప్రదేశంలో అందుబాటు ఉన్నాయన్నారు. ఇంకా ఆర్డీఓ, ఎసిపి ఆఫీసు, ఐడి కళాశాలగా గుర్తింపు పొందిన డిగ్రీ, పిజి కాలేజీ, 100 పడకల ఆసుపత్రి, మినీ స్టేడియంతోపాటు, ఇంజినీరింగ్ కాలేజీలు, ఐటిఐ,ఒకేషనల్ కాలేజీలు, ఆర్టీసీ డిపోతోపాటు, నేషనల్ హైవే 365 వంటితో జిల్లా కేంద్రం ఏర్పాటుకు కావాల్సిన ప్రభుత్వ భూములు, వ్యవసాయ మార్కెట్‌తోపాటు, దగ్గర్లలోనే నెక్కొండ రైల్వే స్టేషన్ కూడా ఉందని వారు పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 6 మండలాలు, గతంలో ఇదే నియోజకవర్గానికి చెందిన పాత మండలాలు గూడూరు, కొత్తగూడ, గంగారం, నెక్కొండను అనుకొని ఉన్న పర్వతగిర మండలాన్ని కలుపుకుని 10 మండలాలతో నర్సంపేట రూరల్ జిల్లా కేంద్రంగా ఏర్పాటుకు ఆయా మండలాల ప్రజలు సుముఖంగా ఉన్నారని అందువల్ల ఏర్పాటు చేయాలని సిఎస్‌ను అఃలపక్షం నాయకులు కోరారు. ఈబృందంలో రేవూరి ప్రకాశ్‌రెడ్డితోపాటు. సంజయ్‌కుమార్, యాకూబ్‌రెడ్డి, బి. రవీందర్, జావిద్, రాజేశ్వర్‌రావు, బుచ్చిరెడ్డి, రజినీకాంత్, పవన్, సారంగంలు ఉన్నారు.

బిసి రిజర్వేషన్‌లపై పోరాటం

కాంగ్రెస్ ఒబిసి సమావేశంలో కీలక నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త: రాష్ట్రంలో బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని, బిసి సబ్‌ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పోరాటాలకు సిద్ధమవుతోంది. బిసి నాయకులను సమాయత్తం చేస్తూ క్షేత్రస్థాయి పెద్ద ఎత్తున పోరాట కార్యాచరణ రూపొందిస్తోంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. టిపిసిసి ఓబిసిసెల్ చైర్మన్ చిత్తరంజన్‌దాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క, పిసిసి నాయకులు నాగయ్య, మాజీ ఎంపి సురేష్ షెట్కార్, మహేష్‌కుమార్‌గౌడ్, కొమ్మిరెడ్డి రాములు, నిరంజన్, మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, గ్రేటర్ హైదరాబాద్ ఓబిసిసెల్ ప్రెసిడెంట్ నూతి శ్రీకాంత్ తదితరులు హాజరైయ్యారు. ఈ సమా వేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎన్నికల ముందు బిసిలకు ఇచ్చిన హామీలపై లోతుగా అధ్యయనం చేసి అమలు కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బిసి నాయకులు కింది స్థాయిలో బిసిలు అందరిని ఒక్కతాటిపైకి తీసుకురావాలన్నారు. సామాజిక న్యాయం పాటించే కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేలా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సెప్టెంబరు 30వ తేదీ నాటికి అన్ని గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ కోసం ఏర్పాట్లు చేయాలని అన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ సామాజిక న్యాయం ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. మూడు నెలల్లోగా గ్రామ స్థాయి వరకు కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మల్లు రవి, ప్రేమ్‌లాల్, అనీల్‌కుమార్, బొమ్మ వెంకన్న, సత్యనారాయణగౌడ్‌లతో పాటు 29 జిల్లాల ముఖ్యమనాయకులు పాల్గొన్నారు.

ఎంసిహెచ్‌ఆర్డీలో శిక్షణా కార్యక్రమం ప్రారంభం

హైదరాబాద్, ఆగష్టు 10, ప్రభాతవార్త: శిక్షకులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని గురువారం మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ లో ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం పర్సనల్ అండ్ ట్రేనింగ్ విభాగం ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా చీఫ్ ప్లానింగ్ అధికారులకు, ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్లు, జిల్లా విద్యాధికారులు, జిల్లా ట్రేనింగ్ కొ ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్లు ఇక్కడ శిక్షణ పొందనున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన తర్వాత వీరు జిల్లాల్లో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని పర్సనల్ అండ్ ట్రేనింగ్ విభాగం డైరెక్టర్ విజయ్ కుమార్ సిన్హా, (ట్రేనింగ్ డివిజన్), సీమా శ్రీవాత్సవ (డైరెక్టర్ లర్నింగ్) లు మాస్టర్ ట్రేనర్స్‌కు శిక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ప్రప్రథమంగా ఆరు రాష్ట్రాలను ఎన్నుకున్నారు. ఇందులో అస్సాం, హర్యాణ, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాలను ఎంచుకున్నారు. దాదాపు 82 వేల మంద్రి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగలను 2017-18లో శిక్షణ ఇవ్వనున్నారు.

'స్వచ్ఛ భారత్‌లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కండి'

హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త: ప్రభుత్వం తలపెట్టన స్వచ్ఛ తెలంగాణాలో కార్యాక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చీఫ్ సెక్రటరీ మిషన్ డైరక్టర్ తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ్ భారత్ హ్యాకతాన్‌లో భాగస్వాములై ఆరోగ్య రక్షణలో భాగంగా మరుగుదొడ్ల వినియోగం పర్యవేక్షణలో సాంకేతిక పరిష్కారం తెలియ జేయాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య, ఆరోగ్య సంరక్షణలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో మరుగుదోడ్లను వినియోగం పెంచుటకు, వివిధ పద్ధతులను సాంకేతిక పరిష్కారం, ఆలోచనలు, నూతనంగా, కొత్త తరహాలో, ఆచరణీయ పరిష్కారాలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆరు రకాల ప్రధాన కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థుల, వృత్తి నిపుణులు, వృత్తి విద్యా నిపుణత సంస్థలు, స్టార్ట్ ఆప్ సంస్థలు, వివిధ నైపుణ్యాలు కలిగిన వ్యక్తుల నుంచి ఈ ఆలోచనలను, సూచనలను, నమూనాలను ఆహ్వానించింది.

మరుగదొడ్ల నిర్వహణ వాడకం పర్యవేక్షణ/ మూల్యాంకనం చేయడం

మరుగుదొడ్ల వాడకం పెరగడానికి వ్యక్తుల స్వభావం/ అలవాట్లు మార్పు చెందుట

మరుగుదోడ్ల నిర్మాణంలో నేలను, వ్యక్తులు నివసిస్తున్న ప్రాంతాన్ని బట్టి, మరుగుదొడ్డిని నిర్మించుటకు సాంకేతిక పరమైన ఆలోచనలు

పాఠశాలల్లో ఉండే మరుగుదొడ్లను విద్యార్థిని, విద్యార్థునులు పూర్తిగా ఉపయోగించుట, వాటి నిర్వహణ, పర్యవేక్షణ అనుకూల పరిష్కారాలు

బాహిష్టు వ్యర్థాలను సురక్షితంగా తొలగించుటకు, పర్యావరణానికి ఎలాంటి హానీ లేకుండా ఉండడానికి ఎలాంటి సాంకేతికపరమైన పరిష్కార మార్గాలు

మరుగుదొడ్లు, ఇతర పద్ధతులలో పోగైన అశుద్దాన్ని, సాంకేతికతకు పద్దతుల్లో వాతావరణ ఎలాంటి ఇబ్బంది లేకుండా, అశుద్ధాన్ని కుల్లింప చేసి త్వరితగతిన ఆ కుల్లిన ఎరువును ఇతర ఉపయోగకరమైన కార్యక్రమాలు వాడటకు ఇతర పరిష్కార మార్గాలు తెలుసుకోవడం.

స్వచ్ఛ్ భారత్ హ్యాకతాన్‌లో భాగస్వాములై వారి ఆలోచనలను భారత ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ పంపించవచ్చునని తెలిపారు. అన్ని వయసుల వారు, సంస్థలు, వ్యక్తులు https://innovate.mygov.in/swach-hathon-10/లకు పంపవచ్చునని తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా ఆగస్టు 25లోపు పంపాలని, షార్ట్‌లిస్టులో ఎంపికైన వారి నమూనాలను సెప్టెంబర్ 7వ తేదిన నిపుణుల కమిటీ పరిశీలించనుందని, ఫైనల్స్ సెప్టెంబర్ 8వ తేదిన ప్రకటించనున్నారు.

కేంద్ర హిందీ అడ్వయిజరీ మెంబర్‌గా సిహెచ్.నాగేశ్వరరావు నియామకం

హైదరాబాద్, ఆగష్టు 10 ప్రభాతవార్త: కేంద్ర హిందీ అడ్వయిజరీ మెంబర్‌గా హైదరాబాద్‌కు చెందిన సిహెచ్.నాగేశ్వరరావును నియమించారు. ఈమేరకు కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో దేశవ్యాప్తంగా 12 మంది సభ్యులు ఉంటారు. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నాగేశ్వరరావును నియమించారు. వీరు ప్రధానంగా దేశంలో హిందీ భాషాభివృద్ధికి కార్యక్రమాలు చేపడుతూ కృషి చేస్తారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక జాతీయ భాషగా హిందీని ప్రమోట్ చేయాలనే లక్ష్యంతో కేంద్ర హోంశాఖ మంత్రి ఆధీనంలో పనిచేసే ఈ హిందీ అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా ఈ కమిటీలో 12 మంది సభ్యులను నియమించారు. ఇందులో నాగేశ్వరరావును మెంబర్‌గా నియమించారు. నాగేశ్వరరావు ఇంతకుముందు నీతీ అయోగ్ ప్రత్యేక ఆహ్వానితునిగా (మైనార్టీ విభాగం), ఎస్ఎల్‌బిసి, ఎపి ప్రత్యేక మెంబర్‌గా, హైదరాబాద్ పీస్ కమిటీ సభ్యునిగా తదితర కమిటీల్లో పనిచేశారు.



కిచెన్ అందంగా...!

ఇంటిపని అనగానే సగానికి పైగా వంటగది ఖాతాలోకే వెళ్లిపోతుంది. ఎక్కువ పనితో పాటు, ఎక్కువ శుభ్రత అవసర మయ్యేది కూడా అక్కడే. మరి కిచెన్ రూం అందంగా ఉండటంతో పాటు, శుభ్రపరచుకోవడమూ అంతే తేలికగా ఉంటే ఎంత హాయి!

పైన ఫొటోలో కన్పిస్తున్న కిచెన్‌రూం అలాంటిదే. గదిలో అన్ని సౌకర్యాలూ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో అమర్చినవే. ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తుందో అంత సులువుగా శుభ్రపరచుకోవచ్చన్నమాట.

◆ స్టీల్‌తో అమర్చిన డోర్లు, చక్కటి ఫినిషింగ్‌తో కొత్తదనాన్ని పరిచయం చేస్తున్న కిచెన్ రూం.

◆ అవసరమైతే కావాల్సిన చోటకు మార్చుకోడానికి వీలుగా చక్రాలు అమర్చిన, పూర్తిగా స్టీల్‌తో తయారైన సింక్.

◆ గ్రానైట్ రాయిపై అమర్చిన స్టీల్ బర్నర్. ఇది చూడడానికి అందంగా ఉండడమే కాదు, స్టౌ నుంచి వచ్చే వేడి గ్రహించి ఆ ప్రదేశాన్ని చల్లగా ఉంచుతుంది. ఎక్కువ సామాన్లు పెట్టుకోడానికి వీలుగా తయారు చేసిన పుల్‌అవుట్స్.

◆ వంట సామాగ్రి భద్రపరచుకోవడానికి వీలుగా సన్నటి స్టీలు ఊచలతో అల్లిన నెట్‌తో ఉన్న సొరుగులు. ❒

ఔషధ సేవనంలోనూ జాగ్రత్త సుమా!



మనందరం ఏదో ఒక సమయంలో ఏదో ఒక మందును వేసుకుని ఉంటాం. టానిక్‌లు తాగి ఉంటాం. అదేవిధంగా ప్యాక్ చేయబడి వచ్చే పదార్థాలను తింటాం. అయితే వీటిలో ఏ ప్యాక్‌మీద ఏమిరాసుందో ఎంతమంది పరిశీలించి ఉంటారు! అలా పరిశీలించి చూసుకునే అలవాటు మనకులేదు. నిబంధనల ప్రకారం ఒక ప్యాకెట్‌లో ఉండే పదార్థం గురించి దానిమీద వివరంగా ఉండాలి. ఆ ప్యాకెట్‌లో లేదా సీసాలో ఉన్న పదార్థంలో ఎటువంటి రసాయనాలున్నదీ, పోషకపదార్థాలు ఏ ఏ నిష్పత్తిలో ఉన్నదీ ముద్రించాలి. ఏ సమయంలో ఎలా తీసుకోవాలి, తీసుకోవడం వల్ల వచ్చే లాభాలు, తీసుకునేటప్పుడు పాటించాల్సిన నియమాలు, ఏ పరిస్థితిలో తీసుకోకూడదనేవన్నీ ముద్రించి ఉంటాయి. అందుకే ఈసారి మీచేతికి ప్యాకెట్ ఏదైనా వస్తే దానిమీద ఏమిరాసుందో ముందుగా చదివి తెలుసుకోండి.



మోతాదు

కొనగానే గమనించవలసిన విషయం ఇది. ఏ టానిక్ అయినా అతిగా తీసుకోకూడదు. ఏ మోతాదులో తీసుకుంటే మేలు కలుగుతుందో దానిమీద ముద్రించి ఉంటుంది.

మాత్రలకు కూడా ఒక పూర్తి మాత్ర లేక సగం మాత్ర వేసుకోవాలో రాసుంటుంది. అంతేకాక ఒక అరకప్పు లేదా టానిక్‌లో ఏ పదార్థాలు ఉన్నదీ తెలియజెపుతారు. అదేవిధంగా ఎన్ని మిల్లీగ్రాములు మాత్రలో ఏయే పదార్థాలున్నదీ ముద్రిస్తారు.

కొవ్వులు

మీరు తీసుకునేది పోషకపదార్థాలకు సంబంధించినది అయితే అందులో ఏ తరహా కొవ్వులు ఏ మేరకు ఉన్నదీ చూసుకోవాలి. కొలెస్ట్రాల్‌ని పెంచే కొవ్వులు ఉన్నవైతే ఇబ్బందులు ఉంటాయి. మీరు కొనే ప్యాక్డ్‌ఫుడ్ ఏదైనా అందులో ఒక మోతాదులో మూడు గ్రాములు మించని సాచ్యురేటెడ్ కొవ్వులు, జీరోగ్రాముల ట్రాన్స్‌కొవ్వులు ఉన్నవి మాత్రమే తీసుకోవాలి.

సోడియం

రక్తపోటు మీద ప్రభావం చూపుతుంది సోడియం. మీ రక్తపోటు అదుపులో ఉండాలంటే రోజుకు 2300 మిల్లీగ్రాములు మించి ఉప్పు తీసుకోకూడదు. మీరు తినే ప్యాక్డ్‌ఫుడ్ ఏదైనా 500మిల్లీ గ్రాములు మించి ఉండకూడదు. అన్నం తినేటప్పుడు ఉప్పు విషయంలో కొంచెం ఎక్కువైనా ఫరవాలేదు.

ఆహారంలో పీచుపదార్థం

మార్కెట్‌లో కొనే బ్రెడ్ లేదా గింజలతో చేసే ఇతర పదార్థాలు ఏవైనా వాటిలో 3 నుండి 5 గ్రాముల పీచు పదార్థం ఉండేలా చూడండి. ప్రతి రోజూ మనిషికి అవసరమయ్యే 25-35 గ్రాముల పీచుపదార్థం అందాలంటే అలా తినే పదార్థాలలో ఆ మేరకు పీచుపదార్థం ఉండాలి.

కేలరీలు

ఒక పదార్థం తినడం వల్ల ఎన్ని కేలరీల శక్తి శరీరానికి అందుతుందనేది ఆ ప్యాకింగ్ మీద రాసుంటుంది. ఒకసారి తినే మోతాదులో 200కేలరీల కన్నా తక్కువ శక్తి లభించడం మంచిది. ప్రతి స్త్రీకీ రోజుకు 2000కేలరీల శక్తి అవసరమవుతుందని అంచనా.

చక్కెరలు

శరీరానికి ఎంతమేర చక్కెరలు అవసరం అనే దానిపై ఒక నిర్ణీత అభిప్రాయం లేదు. అయితే అదనంగా చక్కెరలు తీసుకోవడం అనవసరం. అధికంగా చక్కెరలు కలిగిన ప్యాక్డ్‌ఫుడ్స్‌ని పక్కన పెట్టండి. అందుకోసం ఆ ప్యాక్‌మీద ముద్రించిన చక్కెరలు ఏమేరకు ఉన్నదీ గమనించండి.

అదనపు పదార్థాలు

ఆ టానిక్ లేదా ఆహారపదార్థాల తయారీకి వాడిన ఇతర పదార్థాలను గమనించాలి. కృత్రిమ పదార్థాలను తయారీలో వాడతారు. అలా ఉపయో గించే కృత్రిమ రసాయనాలు ప్యాక్ చేయబడినటువంటి పదార్థానికి రంగు, వాసనలను పెంచేందుకు వాడతారు.

వాటి సంఖ్య మరీ అధికంగా ఉండ కూడదు. ముద్రించిన ఆ జాబితాలో తొలి మూడింటినీ గమనించండి. దానిని బట్టి మీరు ఎటువంటి పదార్థాలను తీసుకుంటున్నదీ తెలుస్తుంది. మీ ఆరోగ్యం మీ చేతిలోనే ఉంటుంది అంటారు వైద్యులు. ఆరోగ్యం కోసం తినే ఆహారం, టానిక్‌లు ఇతర ప్యాక్డ్‌ఫుడ్ లు ఏవైనా మేలుచేసేలా ఉండాలే కాని చెరుపు చేయకూడదు. అందుకే ఈసారి మీరు ఎటువంటి ఆహారం మార్కెట్‌లో కొని వినియోగించబోతున్నా, దానిమీద ఏమి రాసుందో క్షుణ్ణంగా తెలుసుకుని తీసుకోండి. అది మీ ఆరోగ్యానికే మంచిది. ❒



కొబ్బరి కోవా బూరెలు

కావలసినవి

పచ్చికొబ్బరి తురుము-2 కప్పులు
పచ్చికోవా-100గ్రా, నెయ్యి-5 చెంచాలు
బెల్లం-ఒకటిన్నర కప్పు
యాలకులపొడి-రెండు చెంచాలు
జీడిపప్పు పలుకులు-అరకప్పు
నూనె-వేయించడానికి సరిపడా
దోశలపిండి-తగినంత (మినపప్పు-1 కప్పు, బియ్యం-రెండు కప్పులు)

తయారుచేసే విధానం

ముందుగా పప్పు, బియ్యం నానబెట్టి, కాస్త గట్టిగా, మెత్తగా గ్రైండ్ చేసి పెట్టాలి. మూకుడు వేడిచేసి నెయ్యి వేసి జీడిపప్పు వేయించి తీసి, పచ్చికొబ్బరిని వేయించి అందులో కోవా, బెల్లం పొడి వేసి బాగా కలుపుతూ దగ్గరపడేవరకు చేయాలి. ఇది కొంచెం పలుచగా ఉండి పైన మైదా కొంచెం జల్లి కలిపి స్టవ్ ఆఫ్ చేసి తరువాత చిన్న చిన్న ఉండలు చేసి పెట్టాలి. ఒక బౌలు తీసుకుని అందులో కొంచెం పిండి పలుచగా చేసి పెట్టాలి. తరువాత నూనె వేడిచేసి ఈ ఉండలని అందులో ముంచి నూనెలో వేయించాలి. దోరగా వేయించాలి. ఇవి అమ్మవారి ముఖ్యమైన ప్రసాదం. ❒

గులాబీ సోయగాలు



శ్రావణమాసమంటే అతివల పండుగ. పెళ్లిళ్ళు కూడా ఇబ్బడిముబ్బడిగా జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఏదో ఓ పెళ్లికి హాజరవ్వాలి. శ్రావణ పేరంటాలకైతే పట్టుచీరలతో వెళ్లినా, పెళ్లిళ్లకయితే అంత భారీచీరలతో వెళ్లడం కన్నా ఫ్యాషన్ చీరలపైనే ఆడవాళ్లు మక్కువ చూపిస్తుంటారు. అలాంటి వాటిలో జార్జెట్, సిల్క్‌చీరలే ఇప్పుడు తళతళలాడుతున్నాయి. ఇక గులాబీరంగంటే ఆడవాళ్లకి ప్రాణం లేచొస్తుంది. 'పింక్' కలరంటే ఇష్టపడని ఆడవాళ్లుండరు. పైగా వివిధ రకాల చీరల మీద గులాబీ తళుకులు చూస్తే చూసే వారికి ఎంతో ఆకర్షణీయంగా అనిపిస్తుంది.







మెనోపాజ్ పరీక్షలు

ప్రతి మహిళ జీవితంలో ఎదుర్కోవలసిన పరిస్థితి మెనోపాజ్. దీన్నే పీరియడ్స్ ఆగిపోవడం అంటారు. ఈ సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల అనేక ఆరోగ్యసమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. శరీరంలో జరిగే మార్పులను ఎదుర్కోలేక కొందరు డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ పరిస్థితి 45 నుంచి 55 సంవత్సరాల మధ్య జరుగుతుంది. మెనోపాజ్ సమయంలో శరీరంలో అకస్మాత్తుగా మార్పులు జరగకుండా క్రమేణా ఏర్పడుతాయి. స్త్రీ రీ ప్రొడక్టివ్ లైఫ్ (గర్భధారణ సమయం)లో దాదాపు 400 అండాలు విడుదలవుతాయి. రజస్వల అయినప్పటి నుంచి మొదలై, మెనోపాజ్ దశకు చేరేటప్పటికి వీటి సంఖ్య తగ్గిపోతుంది. ఇదే సమయంలో శరీరంలో ఈస్ట్రోజన్ హార్మోను పరిమాణం కూడా తగ్గుతుంది. ఇది పీరియడ్స్ ఆగిపోవడానికి రెండు మూడు సంవత్సరాల ముందు నుంచి జరుగుతుంది. అండం విడుదల క్షీణించడంతో నెలసరి క్రమం తప్పుతుంది. బహిస్టు పూర్తిగా ఆగిపోయే ముందు అండం విడుదల కాకుండానే రక్తస్రావం జర గడం, అధిక రక్తస్రావం సహజం. హార్మోన్‌ల విడుదల క్రమం తప్పడంతో వచ్చే మార్పులే కాకుండా జననేంద్రి యాలలో వ్యాధుల కారణంగా పీరియడ్స్‌లో మార్పు రావచ్చు. వీటికి సంబంధించిన వైద్యుల సహాయంతో ప్రత్యేక పరీక్షలు చేయించుకుంటే ఈ దశలో ఏర్పడే అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చు.

◆ **రక్తపరీక్ష (సిబిపి- కంప్లీట్ బ్లడ్ పిక్చర్):** శారీరక వ్యాధులను కనుగొనడానికి తోడ్పడుతుంది.

◆ **బ్లడ్ షుగర్ టెస్ట్:** దయాబెటిస్ నిర్ధారించడానికి అవసరం.

◆ **అల్ట్రాసౌండ్ ఎగ్జామినేషన్:** దీని ద్వారా గర్భ సంచిలో, అండాశయాల్లో కణితి ఉంటే కనుక్కోవచ్చు.

◆ **ఎండోమెట్రియమ్:** గర్భసంచి లోపలి పొర ఎంత దళసరిగా ఉందో తెలుస్తుంది. మందం ఎక్కువైతే కేన్సర్‌కు దారితీసే పరిస్థితులను అంచనా వేయవచ్చు. కేన్సర్‌ను ప్రాథమిక దశలో కనుక్కోవడానికి ఉపయోగపడుతుంది. ఇది సులభమైన పరీక్ష.ఈ పరీక్షల అనంతరం అవసరమైతే థైరాయిడ్, ఇతర హార్మోన్ పరీక్షలు చేయాల్సి రావచ్చు. సర్విక్స్ మీద పుండు ఉంటే 'బయాప్సి' చేయాలి. మీ విషయంలో మెనోపాజ్ వల్ల రుతుక్రమంలో వచ్చిన మార్పులే కావచ్చు. పైన చెప్పిన విధంగా టెస్టులు చేయించుకుంటే మంచిది. ఇవి కాకుండా మరేదైనా ఇతర సమస్య ఉన్నా ప్రాథమిక దశలోనే తెలుసుకుని ట్రీట్‌మెంట్ తీసుకోవడం సాధ్యమవుతుంది. ❒

ఇస్లాంలో విద్వేషాలకు చోటు లేదు -2

ఆధ్యాత్మికం

శత్రువులకు క్షమాభిక్ష: బద్ధవిరోధి క్షమాపణ కోరినప్పుడు క్షమించమంటుంది ఇస్లాం. ప్రవక్త (స)గారి బద్ధ విరోధులలో అగ్రగామి అబూజహల్. అతని కొడుకు ఇక్రమాకు కూడా ఈ శత్రుత్వం వారసత్వంగా సంక్రమించింది. మక్కా విజయం సందర్భంగా అతను యమన్‌కు పారిపోయాడు. అతని భార్య మాత్రం ఇస్లాం స్వీకరించింది. తన భర్తకు క్షమాభిక్ష ప్రసాదించమని దైవప్రవక్త (స)ను అభ్యర్థించింది. ఆయన క్షమాభిక్ష పెట్టారు. అప్పుడామె స్వయంగా యమనన్‌కు వెళ్లి దైవప్రవక్త (స) అతనికి క్షమాభిక్ష ప్రసాదించారని చెప్పింది. ఆ క్షణంలో ఇక్రమా ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది. కరుడుగట్టిన నాలాంటి బద్ధ విరోధిని కూడా ప్రవక్త (స) క్షమించారా? అని ఆలోచనలో పడిపోయాడు. తర్వాత అతను తన భార్యతో కలిసి ప్రవక్త (స) సన్నిధిలో హాజరయ్యాడు. అప్పుడు దైవప్రవక్త (స) నిలబడి, అతనికి ఎదురేగి స్వాగతం పలికారు. అతన్ని హృదయానికి హత్తుకొని గాఢంగా ఆలింగనం చేసుకున్నారు. వెంటనే ఆ పాషాణ హృదయం కరిగిపోయింది. ఇస్లాం స్వీకరించి ముహమ్మద్ అనుయాయుల్లో విలీనమైపోయాడు. (మస్త్రదక్ హాకీమ్: హదీను 50:55). అలాగే ఇస్లాం బద్ధశత్రువుల్లో ఒకడు 'సఫ్వాన్ బిన్ ఉమయ్యా! అతనికి కూడా దైవప్రవక్త (స) క్షమాభిక్ష ప్రసాదించారు. అంతేగాకుండా తన తరపున అభయానికి చిహ్నంగా తన తలపాగాను కూడా ప్రదానం చేశారు.

మక్కా ప్రజల ప్రవర్తన: మక్కాజనులు ప్రవక్త (స)ను, ఆయన శిష్యులను అనేక రకాలుగా వేధించారు. వారు దళిత ముస్లిములను హతమార్చారు. నిర్దాక్షిణ్యంగా మండుటెండల్లో ఇసుకపై, రాళ్లపై పడవేసి ఈడ్చేవారు. తమ దారికి రప్పించుకునేందుకు మూంతపొగపెట్టేవారు. కొరడాలతో దెబ్బలు కొట్టేవారు. దైవప్రవక్త (స)కు మానసికంగా పెట్టిన క్షోభ అంత ఇంతా కాదు. ఆయనకు మతిభ్రమించిందని చెప్పారు. మాంత్రికుడని నిందించారు. ఆయన (స) నడిచే దారిలో ముళ్లకంపలు వేశారు. బురద జల్లారు. రాళ్లురువ్వారు. వివాహితులైన ఆయన (స) కుమార్తెలకు విడాకులిప్పించారు. కాగా గృహప్రాంగణంలోనే ఉరివేసే ప్రయత్నంచేశారు. హతమార్చేందుకు కుట్రపన్నారు. గత్యంతరం లేని స్థితిలో ఆయన (స) మక్కానగరం విడిచిపోయేలా చేశారు. మదీనాలో కూడా ప్రశాంతంగా ఉండనీయలేదు. ఆయన పిన తండ్రి హమ్జా మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి పచ్చికాలేయాన్ని కసితీరా నమిలారు. ఒక్కమాటలో చెప్పాలంటే సర్వవిధాలా హింసించారు. అనేక దౌర్జన్యాలను చేసిన నేరస్థులంతా మక్కా విజయం నాడు ఆయన (స) ఎదుట నిలబడి ఉన్నారు. పదివేలమంది సైనికులు ప్రవక్త (స) ఆజ్ఞకోసం వేచి ఉన్నారు. కాని ఆయన (స) మాత్రం అలా చేయలేదు. క్షమాభిక్ష ప్రసాదించారు.

శాంతి భద్రతలు కోరుకోవడం: మౌలికంగా దైవప్రవక్త (స) శాంతి భద్రతలను కోరుకునే వారు సాధ్యమైనంత వరకు యుద్ధాన్ని నివారించే ప్రయత్నం చేశారు. ఒకవేళ ప్రత్యర్థులతో యుద్ధం అనివార్యమైతే అప్పుడు కూడా యుద్ధానికి సంబంధించిన కొన్ని అనాగరికమైన నియమాలకు తొలగించి నాగరికమైన నియమ నిబంధనలను నిర్ధారించారు. ఆనాడు అరబ్బులలోనూ తమ ఇరుగుపొరుగు రాజ్యాలలోనూ తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న అమానుష పద్ధతుల్ని అంతమొందించారు. ఆయ -ఈ విధంగా ఆజ్ఞాపించారు.

1. ఏ వృద్ధుణ్ణిగానీ, చిన్న పిల్లవాణ్ణిగానీ, స్త్రీనిగానీ చంపకూడదు. (అబూదావూద్)
2. వేరొక సందర్భంలో ముస్లిమేతరుల ఆలయాల సేవకులను చంపకండి.
3. గాయపడిన వారిపై వాడి చేయకండి. పారిపోతున్న వారిని వెంబడించకండి. ఖైదీని చంపకండి
తన ఇంటి ద్వారం మూసి ఉంచిన వారిని కూడా వీరంతా సురక్షితులు (అబూదావూద్).
4. చేతికి చిక్కినపుడు శత్రువును చిత్రవధకు గురి చేసి చంపే ఆచారం ఉండేది. ఈవిధంగా బంధించి, బాధించి చంపటాన్ని వారించరు.

కదనరంగూ లోదయార్థత: 'ఇస్లాం సర్వసామర్యంగా అవిశ్వాసులను హతమార్చమని ఆజ్ఞాపిస్తుంది' అన్న భావన ఎల్లెడలా ప్రబలిపోయింది. కానీ ఈ తలంపు సరైనది కాదు. 'జిహాద్' అంటే సాధన, కృషి, ప్రయత్నం, పాటు బడటం అని అసలు అర్థం. కాబట్టి ఈ రకమైన జిహాద్ నోటితో కూడా చేయవచ్చు. కలముతో, డబ్బుతో కూడా చేయవచ్చు.

ఈ సాధనకు ఆరి రూపమే యుద్ధం. కానీ ఈ యుద్ధమైనా అవిశ్వాసులతో కాదు, దౌర్జన్యపరులతో మాత్రమే చేయబడుతుంది. ఒకవేళ ఏ ముస్లిమైనా దౌర్జన్యానికి దిగితే అతనితో కూడా జిహాద్ చేయమంటుంది. ప్రవక్త (స) వారి కాలంలో దౌర్జన్యపరులైన ముస్లింలతో ముస్లిములు జిహాద్ చేశారు. దివ్యఖుర్‌ఆన్ (2-190)లో 'మీతో పోరాడే వారితో మీరు కూడా దైవమార్గంలో పోరాడండి. కాని హద్దు మీరకండి. హద్దు మీరే వారిని అల్లాహ్ ఎంతమాత్రం ఇష్టపడడు'.

- షేఖ్ అబ్దుల్‌వాఖ్

వారఫలం

మేషం: సమస్యలకు అవకాశం. వృత్తియందు సంతోష లాభాలతోపాటు ధనలాభాలను పొందుతారు. ప్రమోషన్స్‌కు అవకాశం. మర్యాదలు, గౌరవం లభిస్తుంది. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

వృషభం: ధనలాభాలను పొందుతారు. యాత్రాసందర్శనం చేస్తారు. వృత్తివ్యాపారాలలో కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం.

మిథునం: వ్యాపారంలో లాభాలను పొందుతారు. ఉన్నత పదవి, కీర్తి, ప్రమోషన్స్‌కు అవకాశం. ప్రయత్న కార్యసిద్ధి. సన్నిహితులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. వృత్తి వ్యాపారాలలో ఎదురైన అటంకాలు తొలగుతాయి.

కర్కాటకం: బంధువుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ వుండడం మంచిది. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. సోదరులతో ఏర్పడిన వివాదాలు తీరి సంతోషంగా గడుపుతారు.

సింహం: ఉన్నత పదవి అలంకరణలు, రుణాలు తీరుస్తారు. ధనలాభాలు అధికంగా వుంటాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. అనుకోని అతిథులను కలిసి సంతోషంగా గడుపుతారు. మిత్రుల నుండి విలువైన సమాచారం వింటారు.

కన్య: కుటుంబ సమస్యలకు అవకాశం. ప్రమోషన్స్, విద్యాభంగం. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన వస్తు లాభం పొందుతారు. మిత్రుల నుండి సహాయ సహకారాలు పొందుతారు.

తుల: ఉద్యోగులు ధనలాభాలను పొందుతారు. ఆరోగ్యం బాగుంటుంది. వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు స్థానమార్పులు ఉంటాయి. బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి.

వృశ్చికం: అనుకున్నది సాధించలేకపోవుట మిమ్మల్ని బాధిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. గృహం కొనుగోలు చేస్తారు.

ధనుస్సు: పుణ్యకార్య విలాసములు, సుఖసౌఖ్యాలను పొందుతారు. ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు. దూరపు బంధువులు, మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. వాహనయోగం పొందుతారు.

మకరం: జాయింటు వ్యవహారాలు పరిష్కారం అవుతాయి. రుణాలు తీరుస్తారు. బంధువర్గంతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు.

కుంభం: మనోవేదనలకు అవకాశం. వ్యసనములచే దుర్వ్యయములు. కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పాతమిత్రులతో ఆనందంగా గడుపుతారు.

మీనం: గతంలో ఆగిపోయిన విషయాలపై దృష్టి సారిస్తారు. దారిద్ర్య జనసమస్యలకు అవకాశం. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ ప్రేమకథ



తొలిసినిమా 'లీడర్'తోనే నటుడిగా తన కెపాసిటీని, కేపబులిటీని నిరూపించుకుని కృష్ణం వందే జగద్గురుమ్, ఘాజీ లాంటి డిఫరెంట్ చిత్రాలతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేశారు రానా దగ్గుబాటి.. బాహుబలి బాహుబలి2 చిత్రాలు తెలుగు సినిమా సత్తాని ప్రపంచానికి చాటిచెప్పాయి.. బాహుబలిలో భల్లాలదేవగా తనదైన ఫెర్ఫామెన్స్‌తో సినిమా చూసిన ప్రతి ఒక్కరి నుంచి నటన పరగా అనే ప్రశంసలు అందుకోవటమే కాకుండా తనకంటూ ఓస్పెషల్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్నారు.. రెగ్యులర్ ఫిలింస్‌కి భిన్నంగా డిఫరెంట్ సబ్జెక్టులను సెలక్ట్ చేసుకుని వరుస హిట్స్ సాధిస్తునన రానా నేనేరాజునేనే మంత్రి చిత్రంతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.. డాక్టర్ డి రామానాయుడు సమర్పణలో బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ డి.సురేష్‌బాబు, కిరణ్‌రెడ్డి, భరత్‌చౌదరి సంయుక్తంగా నిర్మించిన నేనే రాజు నేనే మంత్రి చిత్రం ఆగస్టు 11న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ కాబోతోంది.. రానా దగ్గుబాటితో ఇంటర్వ్యూ విశేషాలు..

పర్టిక్యూలర్‌గా ఈ సినిమా చేయటానికి కారణం?

ఈ ఏడాది నేను చేసిన బాహుబలి ఘాజీ ఇపుడు 'నేనే రాజు నేనేమంత్రి' చేశాను.. మూడు డిఫరెంట్ జోనర్ ఫిలింస్, బాహుబలి2 బిగ్గెస్ట్ హిట్ అయి తెలుగు సినిమా సత్తాని ప్రపంచానికి చాటి చెప్పింది.. ఘాజీ కూడ సూపర్‌హిట్ అయి విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. నేనేరాజు నేనే మంత్రి ఔట్ అండ్ ఔట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్. తేజగారు కథ చెప్పగానే ఇమ్మిడియట్‌గా , నేను, మా నాన్న ఓకేచేశాం.

సినిమా మెయిన్ కథాంశం ఏంటి?

పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే రాధా జోగేంద్ర లవ్‌స్టోరీ ఇది. మాస్ డైలాగ్స్, యాక్షన్, ఎమోషన్ సీన్స్ అన్నీ ఈచిత్రంలో ఉంటాయి.. రియలిస్టిక్ అప్రోచ్‌తో సాగే ఫుల్ కమర్షియల్ ఎంటర్ టైనర్.

మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?

ఈ చిత్రంలో రెండు డిఫరెంట్ షేడ్స్ ఉన్న జోగేంద్ర క్యారెక్టర్‌లో నటించాను.. ఫస్ట్‌టైమ్ జోనర్‌ని టచ్ చేశాను.. అందరికీ నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నాం.

ఈ మధ్య డిఫరెంట్ ఫిలింస్ చేసు_న్నట్టున్నారు.?

నాకుసినిమాలు అంటే ఇష్టం.. యాక్టింగ్ అంటే మరీ ఇష్టం., మా ఫ్యామిలీ అంతా సినిమా ఇండస్ట్రీలోనే ఉంది.. లక్కీగా నాకు అన్ని మంచి సబ్జెక్ట్స్ వస్తున్నాయి.. ఏదైనా కొత్తగా చేయాలని తాపత్రయం నాలో ఉంది.. కొత్త థాట్స్‌తో వస్తున్న దర్శకులను ఎంకరేజ్ చేయాలి.. అపుడే మంచి సినిమాలు బయటకు వస్తాయి.,

ఫస్ట్‌టైమ్ మీ సొంత బేనర్‌లో చేశారు కదా.. ఎలా ఫీలయ్యారు.?

చాలా హ్యాపీగా ఉంది.. సురేష్‌ప్రొడక్షన్స్ అంటే నేనుపుట్టిన సంస్థ ఇది.. ఫస్ట్ నుంచి మా బేనర్‌లో చేద్దాం అనుకున్నాం.. కానీ కుదరలేదు.. నా సినిమాలు అన్నీరెగ్యులర్‌గా కాకుండా కొంచెం రొటీన్‌కు భిన్నంగా ఉంటాయి.. నాన్న బిగ్ మెయిన్ స్టార్ ప్రొడ్యూసర్.. మా చిన్నాన్న బిగ్ యాక్టర్, ఇద్దరూ ఈ బ్యానర్‌లో చాలా సక్సెస్‌ఫుల్ ఫిలింస్ చేశారు..ఫస్ట్‌టైమ్ మా నాన్నకి, వెంకటేష్‌గారికి , నాకు కథ నచ్చింది.. తేజగారితో కూర్చుని డిస్కస్ చేసి ఈసినిమా వెంటనే స్టార్ట్ చేశాం.. మా ఫాదర్ నిజంగా గ్రేట్ సపోర్ట్ చేశారు.. అలాగే కిరణ్‌రెడ్డి, భరత్‌రెడ్డి ప్రొడక్షన్స్‌లో ఇన్‌వాల్వ్ అయి అన్ని పనుల చక్కగా చేశారు. ఈ సినిమాలో పాలిటిక్స్ అనేది చిన్న అంశం మాత్రమే.. మెయిన్‌గా ఒక భర్త, భార్య మధ్య జరిగే కథ.. అనంతపూర్, కారైకుడి ప్రాంతాల్లో వడ్డీవ్యాపారం చేసే వ్యక్తి జోగేంద్ర, అలాంటి సింపుల్ లైఫ్ గడిపిన ఆ వ్యక్తికి కొన్ని పరిస్థితులు ఎదురవుతాయి.. అవేంటనేది సినిమా చూడాల్సిందే.

తేజతో వర్క్ చేయటం ఎలా ఉంది?

ఫెంటాస్టిక్ ఎక్స్‌పీరియన్స్, ఈచిత్రంలో తేజగారు పాలిటిక్స్‌ని చాలా అద్భుతంగా చూపించారు.. ఈ కథ నాకు నచ్చటానికి మెయిన్ రీజన్ ఇదే..

పార్టీలో ఎంచక్కా అత్తా కోడళ్లు



వరల్డ్‌బ్యూటీగా పేరొందిన ఐశ్వర్య రాయ్ పెళ్లైన తర్వాత కూడ ఇంకా ఆమె వయసులో ఏమాత్రం తేడా రాలే దని అంటుంటారు.. అభిషేక్ బచ్చన్ తో పెళ్లైన తర్వాత నుంచి సినిమాలను తగ్గించిన విషయం తెలిసిందే.. అయితే ఆమె ఏ కార్యక్రమానికి వెళ్లినా. అందంగా కన్పిస్తుండటంతో ఆమె వైపే కెమేరాలు తిరుగుతూ ఉంటాయి.. రీసెంట్‌గా వోగ్ బ్యూటీ అవార్డుల కార్యక్రమానికి ఐశ్వర్య, అమితాబ్ బచ్చన్ మనుమరాలు నవ్య నంద హాజరయ్యారు. దీంతో ఆ ఇద్దరు అవార్డుల ఫంక్షన్‌లో స్పెషల్ అట్రాక్షన్ అయ్యారు. నవ్య నంద కూడ హీరోయిన్‌గా త్వరలోనే సినిమాలోకి ఎంట్రీ ఇవ్వనుందట.. అందుకోసం ఈ అమ్మడు ఓ ప్రత్యేకమైన ఫోటోషూట్‌లను కూడ చేసింది..ప్రస్తుతం వోగ్ బ్యూటీ అవార్డ్స్‌లో పాల్గొన్న నవ్య,ఐశ్వర్య ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి..

కోటి మార్కులోకి..



సూపర్‌స్టార్ మహేష్‌బాబు నటించిన స్పైడర్ చిత్రం టీజర్ విడుదలై ఇప్పటికే సోషల్ మీడియాలో హడావుడి చేస్తూనే ఉంది.. అభిమానులతోపాటు సోషల్ మీడియా జనాలు కూడ టీజర్‌ను విపరీతంగా షేర్ చేస్తున్నారు.. దీంతో మొదటి 24 గంటల్లోనే 8.6 మిలియన్ల డిజిటల్ వ్యూస్ సాధించిన ఈచిత్రం ప్రస్తుతం 10 మిలియన్లు అనగా కోటి వ్యూస్‌గాను తాకేసింది. దీన్నిబట్టి ప్రేక్షకుల్లో ఈచిత్రం పట్ల ఎంతటి స్పందన ఉందో అర్థమవుతుంది.. తెలుగుతోపాటు తమిళంలో కూడ ఈసినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తు న్నారు. ఈచిత్రాన్ని ఠాగూర్‌మధు, ఎన్వీ ప్రసాద్‌లు భారీ బడ్జెట్‌తో నిర్మించారు.



లవ్‌స్టోరీ, తర్వాత ఫ్యామిలీ డ్రామా




బోయపాటి శ్రీను దర్శకత్వంలో యువ కథనాయకుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా ద్వారాక క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం జయజానకి నాయక. రకుల్‌ప్రీత్ సింగ్ . ప్రగ్యాజైశ్వాల్ హీరోయిన్స్. ఈసినిమా శుక్రవారం విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి, హీరో బెల్లంకొండ శ్రీనివాస్ , రకుల్‌ప్రీత్ సింగ్, ప్రగ్యాజైస్వాల్ నందు తదితరులు పాల్గొన్నారు. మిర్యాల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, జయ జానకి నాయక సినిమా ఆగస్టు 11న విడుదల కాబోతోంది.. ఇప్పటి వరకు బోయపాటిగారు చేసిన సినిమా లన్నింటిలో జయజానకి నాయక బెస్ట్ మూవీ అనిచెప్ప గలను అన్నారు.. ఆ మాట వినటానికి కాస్తా ఎక్కువగానే అన్పిస్తుంది.. ఎందుకంటే బడ్జెట్‌పరంగానే, మరేదో దృష్టితో పెట్టుకుని ఈ మాట చెప్పలేదు.. బోయపాటిగారు ఇప్పటి వరకు 6 సినిమాలు చేశారు.. ఆరు సినిమాలు సూపర్‌హిట్ సినిమాలే.. అలాగే ఈసినిమాలో మంచి లవ్‌స్టోరీ, ఫ్యామిలీ ఎమోషన్స్ , మాస్ ఆడియన్స్‌కు కావాల్సిన యాక్షన్ ఉన్నాయి.. సినిమాకు మంచి కథ కుదరటమే తొలి సక్సెస్ అన్నారు.. సినిమాలో 45 నిములుషాలు లవ్‌స్టోరీ ఉంటుంది.. తర్వాత ఫ్యామిలీ డ్రామా ఉంటుంది.. ఈసినిమా తర్వాత రకుల్‌ప్రీత్‌ని ప్రతి ఇంటిలోని మహిళ ఓన్ చేసుకుంటారు.. నిజమైన లవ్‌స్టోరీ ఎలా ఉంటుందో ఈసినిమాలోచూస్తారు అని అన్నారు.. నందు మాట్లాడుతూ, సినిమాను మిర్యాల రవీందర్‌రెడ్డి గారు డబుల్ నెంబర్ ఉన్న బడ్జెట్‌తోసినిమా చేశారు.. సినిమా డిటెయిల్డ్‌గా తెరకెక్కించే దర్శకులు బోయపాటి అన్నారు.. కార్యక్రమంలో ప్రగ్యాజైస్వాల్ మాట్లాడుతూ ఈసినిమా కోసం అందరం ఎంతో కష్టపడ్డామన్నారు.. ఫ్యామిలీలా కలిసిపోయామన్నారు.. ఇందులో గ్లామరస్ రోల్ చేసినట్టు తెలిపారు..రకుల్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ, జానకి క్యారెక్టర్ దొరకటం తన అదృష్టంగా భావిస్తు న్నట్టు తెలిపారు.. ఇంత పెద్ద ఎమోషన్ ఉన్న క్యారెక్టర్ చేయగలనని నమ్మకంతో అవకాశం ఇచ్చిన దర్శకుడు బోయపాటి గారికి థ్యాంక్స్ అన్నారు. బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, నా కెరీర్ ప్రారంభంలో ఇది నా సినిమా అని జీవితాంతం చెప్పుకు నేలా ఉంటుంది.. బోయపాటి గారికి థ్యాంక్స్ అన్నారు.. ఇలాంటి సినిమాను రీచ్ కావటమే నా నెక్ట్స్ టార్గెట్ అన్నారు.. బోయపాటిశ్రీను మాట్లాడుతూ, సినిమా ఇవాళ విడులౌవుతోంది..బెల్లంకొండ శ్రీనివాస్ ఎంతో ఇష్టపడి కష్టపడి చేసిన సినిమా కావటం తో చూసినవారంతా అతన్ని అప్రిషియేట్ చేస్తారన్నారు.. ఇదొక ఫీల్‌గుడ్ మూవీ అన్నారు. మంచి ఎమోషన్స్ మూవీ అన్నారు. అదేవిధంగా మంచి యాక్షన్ మూవీ అన్నారు.. ఎ,బి,సి సెక్షన్ ఆడియన్స్ ఒకే వరుసలో కూర్చుని చూసే సినిమా ఇది అన్నారు..



ఇవాళ విడుదల కాబోతున్న జయజయన నాయక చిత్రం టీం తాజాగా రేడియో సిటీలో సందడి చేసింది.దర్శకుడు బోయపాటి సహా హీరో,. హీరోయిన్లు హాజరయ్యారు. ఈసందర్భంగా నటి ప్రజ్ఞజైస్వాల్ కెమెరాకే ఫోజులిచ్చారు. ఆ చిత్రమే ఇది.

అందమైన ఖరీదైన లొకేషన్స్‌లో



'రాధ' సినిమా తర్వాత యంగ్ హీరో శర్వానంద్ యూత్‌ఫుల్ డైరెక్టర్ మారుతి డైరెక్షన్‌లో మహానుభావుడు అనే సినిమానుచేస్తున్న సంగతి తెలిసిందే.. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉండనున్న ఈచిత్రాన్ని విజువల్‌గా గ్రాండ్‌గా కనబడేలా రూపొంది స్తున్నారు.. మారుతి, ఇందుకోసమే ప్రస్తుతం పొల్లాచ్చి వంటి ఫేమస్ లొకేషన్స్‌లో షూటింగ్ జరుపుతున్నారు.. ఇంతకు ముందు కూడ చిత్రం యూనిట్ యూరప్‌లోని మిలాన్, ఇటలీ వంటి ఖరీదైన లొకేషన్స్‌లో షూట్‌చేశారు.. కృష్ణగాడి వీర ప్రేమ గాథ' తో తెలుగువారికి హీరోయిన్‌గా పరిచయమై నటిగా మంచి మార్కులు తెచ్చుకున్న మెహ్రీన్ ఇందులో శర్వానంద్‌కుజోడీగా నటిస్తున్నారు.. యూవీ క్రియేషన్స్, గీతా ఆర్ట్స్-2 బ్యానర్లు సంయుక్తగా నిర్మిస్తున్నాయి.



ఇకపై స్టాక్‌మార్కెట్ల లావాదేవీలకు ఆధార్ తప్పనిసరి!

నల్లధనం కట్టడికి మరింత కఠిన కార్యాచరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ఇప్పటికే పలు ప్రధాన రంగాల్లో పాన్‌కార్డుతోపాటు ఆధార్‌ను తప్పనిసరిచేసిన కేంద్రం ఇకపై స్టాక్స్ కొనుగోళ్లు, విక్రయాలకు కూడా ఆధార్‌నెంబరు తప్పనిసరిచేస్తోంది. ప్రస్తుత ఆర్థిక మార్కెట్ల లావాదేవీలకు ఆధార్ తప్పనిసరి కాదు. స్టాక్‌మార్కెట్‌లో నేరపూరిత లావాదేవీలను అరికట్టాలంటే ఆధార్ కార్డును ప్రవేశపెడితే సమూలంగా అరికట్టే అవకాశం ఉందని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతం మ్యూచువల్‌ఫండ్‌ఇన్వెస్ట్‌మెంట్స్ లో ఆన్‌లైన్ కెవైసి కోసం ఉపయోగపడుతున్న ఆధార్‌ను ఇకపై స్టాక్ మార్కెట్లకు సైతం తప్పనిసరిచేసేందుకు సిద్ధం అవుతోంది. పాన్‌ను ఆధార్‌తోలింక్‌చేస్తారా లేక పాన నెంబరు, ఆధార్‌నెంబరు వేరువేరుగా అవసరం అవుతుందా అన్నదే ప్రస్తుతం స్పష్టత రావాల్సి ఉంది. సెక్యూరిటీస్ ఎక్ఛేంజి బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) చర్యలు చేపట్టింది. దీనివల్ల స్టాక్ మార్కెట్లలోనికి బ్లాక్‌మనీ రాకుండా అడ్డుకోవాలన్నదే సెబీ యోచనగా తెలుస్తోంది. పన్ను లీక్‌లను అడ్డుకునేందుకు పాన్‌నెంబరును మాత్రమే ఆధార్‌కు లింక చేస్తే సరిపోదనే అంశాన్ని సెబీ కేంద్రం గుర్తించాయి. అందుకే ఆర్థిక మార్కెట్లలో లావాదేవీలకు ఆధార్‌సంఖ్యను లింక్‌చేయడంపై సాధ్యాసాధ్యాలనువెల్లడించాలని మార్కెట్ ఇంటర్మీడియరీస్‌ను సెబీకోరింది. పాన్‌ను ఆధార్‌తో బదలాయిస్తారా అన్నదే ప్రస్తుతం తేలాల్సి ఉంది.

ఆధార్‌ను తప్పనిసరిచేసేందుకు తగిన చర్యలు సూచించాలని సెబీనుంచి తమకు ఆదేశాలు అందాయని అధికారులు చెపుతున్నారు. ఇందుకోసం నిర్ణీత కాలవ్యవధి ఏదీనిర్ణయించలేదని మరోవైపు ఆర్థిక మార్కెట్ల లావాదేవీల కోసం పాన్‌నెంబరును ఆధార్‌నెంబరుతో మారుస్తారా అన్న అంశంపై కూడా కేంద్రంనుంచి స్పష్టత రావాల్సి ఉంది. బ్యాంక్‌ఖాతాలు, మొబైల్‌ఫోన్ నెంబర్లు, పాన్‌నెంబర్లకు ఆధార్‌లింక్ తప్పనిసరిచేస్తూ కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఖాతాలకు ఆధార్ వివరాలను అందించేందుకు డిసెంబరు 31వ తేదీని తుదిగడువుగా నిర్ణయించారు. ఇక ఆన్‌లైన్‌లో జరిగే ఫండ్ లావాదేవీలు పరిశీలించేందుకు ఆధార్ సంఖ్య అయితేనే తగిన వీలు ఉంటుందని కేంద్రం భావిస్తూ ఇకైవెసిగా గుర్తింపుపొందిన ఆన్‌లైన్ నోయువర్ క్లయింట్ విధానాన్ని పూర్తిచేసిన వారు



ఫండ్ హౌస్‌లకు వెళ్లి భౌతికంగా తమ సంతకాలతో కూడిన దరఖాస్తులను అందించాల్సిన అవసరం ఉండదు. ఇక ఇ-కెవైసిని పరిశ్రమలో కూడా ఉపయోగించాలని కొంత మంది స్టాక్‌బ్రోకర్లు కేంద్రాన్ని ఇప్పటికే కోరారు. మార్కెట్‌లో ఉన్న లోపాలు సవరించేందుకు ఆధార్‌ను తప్పనిసరి చేయడం అన్న అంశం ఇక్కడ కీలకపాత్ర పోషిస్తుందన్నదే బ్రోకర్ల వాదన. భారత్‌ను అవినీతి రహితదేశంగా మార్చడంలో ఆర్థిక మార్కెట్ల లావాదేవీలను ఆధార్‌తో లింక్‌చేయడం కీలకపాత్ర అవుతుందని ఇండియా ఇన్ఫోలైన్ అంటోంది. ఆదాయపు పన్ను అసెస్‌మెంట్‌కోసం సమర్పించే పాన్‌నెంబరుప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ఉంటుంది.

అయితే స్టాక్ మార్కెట్లలో మనీలాండరింగ్ కార్యకలాపాలు జరగకుండా అడ్డుకోవడంలో ఇదిపూర్తిగా విజయవంతం కాలేకపోయింది. ఇప్పటికీ పలువరు ఒకటికంటే ఎక్కువ పాన్‌లు, బోగస్ డీమాట్ ఖాతాలను ఉపయోగించి చట్టవ్యతిరేక సొమ్మును స్టాక్‌మార్కెట్లలోనికి తరలిస్తున్నారని స్టాక్ బ్రోకర్లు చెపుతున్నారు. ఆధార్‌ను ఒకటే గుర్తింపు ధృవీకరణగా ఉపయోగించేందుకు కేంద్రం చేపట్టాలన్న డిమాండ్ వస్తోంది., పాన్‌తో సహా ఇతర గుర్తింపు ధృవీకరణ పత్రాలను ఆధార్‌తో రీప్లేస్‌చేయడం చాలా ముఖ్యమైన విషయమని ఆర్థిక మార్కెట్లకు మాత్రమే కాకుండా ఆయా వ్యక్తులకు కూడా ఎంతోప్రయోజనకరం అవుతుందని మార్కెట్‌నిపుణులు చెపుతున్నారు. ఆధార్‌ను తప్పనిసరిచేస్తే ఎంతమంది కస్టమర్లు మిగులుతారన్న అంశంపై చాలా మంది చిన్న స్టాక్‌బ్రోకర్లలో ఆందోళన కూడా ఉంది.

ఈచర్యలు చేపడితే ఐపిఒతో సహా అన్ని రకాల ఆర్థికమార్కెట్లలో కొంతమందగమనం చోటుచేసుకుంటుంది. అయితే తాత్కాలికం మాత్రమేనని పెద్ద బ్రోకర్లు పేర్కొంటున్నారు. ప్రతి లావాదేవీని ఆధార్‌తో అను సంధానంచేస్తే ఆడిట్‌పరిశీలనలో కొన్ని ఇబ్బందులను తెస్తుందన్న వాదనలున్నాయి. ఇది మళ్లీ పన్ను ఎగవేతకు సహకరించే అవకాశాలుంటాయని అంటున్నారు. ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థలలో నేరపూరిత లావాదేవీలను అరికట్టేందుకు డేటా సెక్యూరిటీ చాలా కీలకమైన అంశమని ఇది కస్టమర్ ఆర్థిక చరిత్రకు సంబంధించిన అంశమని తమ డేటాను దుర్వినియోగంచేస్తే వాటిపై ఫిర్యాదులుచేసేందుకు వీతలుగా తమ వ్యక్తిగత వివరాలపై గోప్యత అవసరమని, అందువల్ల పౌరులకు ఈహక్కు ఉండాల్సి ఉంటుంది. కేంద్రం ఈదిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
బ్రిటానియా	4119.10	58.30
ఐటిసి	273.10	0.15
కోటక్ బ్యాంక్	993.75	0.10
టిసిఎస్	2511.25	0.37
ఇన్‌ఫ్రాటెల్	382.35	0.26
సనోఫి	4160.05	0.24
జూబ్లిఫుడ్	1312.15	1.13
క్రాంప్టన్	216.60	0.51
ఎస్‌ఆర్‌ఎఫ్	1476.20	2.76
కజారియా	635.60	2.30
వక్రంగీ	447.70	1.53

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

నాట్కోఫార్మా	696.65	16.13
బాంబేడైయింగ్	69.65	10.99
ఆంధ్రాబ్యాంకు	50.85	6.09
జస్ట్‌డయల్	339.60	5.99
జెపిఅసోసియేట్స్	23.35	8.79
జెట్‌ఎయిర్‌వేస్	560.75	8.63
డిఎల్‌ఎఫ్	164.35	8.00
రిలీఇన్‌ఫ్రా	474.20	7.89
కోరమాండల్	404.15	4.83
భెల్	171.00	4.81
డా.రెడ్డీస్	1948.95	4.77

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (9 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	335	Hyderabad
(రిటైల్ ధర రూ.3.95		(Retail Price Rs.3.95)
విజయవాడ	343	Vijayawada
గోదావరి	343	Godavari
విశాఖపట్నం	348	Visakha
వరంగల్	337	Warangal
చిత్తూరు	375	Chittoor
చెన్నై	382	Chennai
ముంబయి	380	Mumbai
న్యూఢిల్లీ	347	New Delhi
కోల్‌కతా	373	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	370	Namakkal

బులియన్ ధరలు

	8 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29140	27100
22 క్యారెట్లు (10గ్రా)99.5	27260	27140
వెండి .999 (కేజీ)	41081	40071
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29120	29030
22 క్యారెట్లు (10గ్రా)99.5	27240	27150
వెండి .999 (కేజీ)	41075	40055
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29160	29050
22 క్యారెట్లు	27270	27170
వెండి బార్ (కేజీ)	41094	40068
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29170	29060
22 క్యారెట్లు (10గ్రా)	27290	27180
వెండి (కేజీ)	41091	40092
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29150	28990
22 క్యారెట్లు (10గ్రా)99.5	27270	27110
వెండి .999 (కేజీ)	41081	40308
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29150	28990
22 క్యారెట్లు	27270	27110
వెండి బార్ (కేజీ)	41081	40308

మోడీ పన్నుసంస్కరణలతో తగ్గిన నిర్వహణ వ్యయం

భారత్‌లో పెరుగుతున్న విమాన మరమ్మతుల సంస్థలు

న్యూఢిల్లీ,ఆగస్టు 10: ప్రధాన మంత్రినరేంద్రమోడీ చేపట్టిన పన్నుసంస్కరణల వల్ల దేశీయ విమాన సంస్థల నిర్వహణ ఖర్చు తగ్గింది. ఎయిర్‌వర్క్స్ ఇండియా ఇంజనీరింగ్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి వివేక్‌గౌర్ మాట్లాడుతూ మోడీ నిర్ణయం వల్ల విమాన మరమ్మతులకై భారత్‌నుంచి శ్రీలంక, ఆగ్నేయాసియా దేశాలకు వెళ్లే ఆదాయానికి గండిపడినట్లయిందన్నారు. మనదేశంలో విమాన మరమ్మతులు వాటి సర్వీసులు చేసే సంస్థలుతక్కువగా ఉన్నాయని, దీనితో దేశీయ విమానసంస్థలు తమ విమానాల మరమ్మతుల కోసం విదేశాలకు వెళ్లాల్సివస్తోంది. ఇందుకోసం భారత వైమానిక సంస్థలు ఏటా రూ.4500 కోట్లు అంటే డాలర్లలో 704 మిలియన్ డాలర్లు శ్రీలంక, సింగపూర్ మలేసియా లాంటిదేశాలకు చెల్లిస్తున్నాయని గౌర్‌తో పాటుప్రభుత్వం కూడా అంచనావేసింది. అయితే గత ఏడాదే ప్రధాని మోడీ కొత్త పన్నుసంస్కరణలకు తెరతీయడంతో వ్యాపార నియమనిబంధనలను సడలించడంతో దిగుమతి సుంకాలకు స్వస్తిచెప్పడం వల్ల విమాన సేవల సంస్థలు భారత్‌లోనికి వచ్చాయి.



దీనితోపాటు విమాన పరికరాల విడిభాగాలు తక్కువధరలకే దిగుమతి అవుతున్నాయి. అంతేకాకుండా విమానాల మరమ్మతులు నిర్వహణ వంటిసేవలు అందించే స్వదేశీ సంస్థలకు బహుళప్రయోజనాలు కలుగుతున్నాయని వివేక్‌గౌర్ వెల్లడించారు. స్వదేశంలోనే తక్కువధరకు నిర్వహణ సేవలు అందిస్తే విమానసంస్థలు విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని గౌర్ పేర్కొన్నారు. భారత ఏవియేషన్‌మార్కెట్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా2025 నాటికి రూపాంతరం చెందుతుంది. ఇండిగో, స్పైస్‌జెట్; ఇతర క్యారియర్లు 90బిలియన్ డాలర్లకుపైబడిన విమానాలకు ఆర్డర్లు ఇచ్చారు. ఎయిర్‌బస్, బోయింగ్ వంటివి ఎక్కువ వాటాతో ఉన్నాయి. ప్రభుత్వ అనుమతులు అవసరంలేకుండానే విదేశీ క్యారియర్‌లు తమ విమానాలను భారత్‌లో ఆరునెలలవరకూ పార్కింగ్‌చేసుకుని మరమ్మతులు చేసుకోవచ్చు. దీనితో ఒమన్, మాల్దీవులు, మైన్మార్ వంటి దేశాలనుంచివిమానమరమ్మతులకు డిమాండ్ పెరిగిందని గౌర్‌అన్నారు. భారత్‌లో నిర్వహణ, మరమ్మతులు, ఓవర్ హాలింగ్ పనులు ఇతర దేశాలతో పోలిస్తే తక్కువ ఖర్చవుతున్నాయని ఆయన అన్నారు. ఎయిర్ వర్క్స్ ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ పెయింట్ వర్కులను కూడా మూడేళ్లకాలానికి కాంట్రాక్టును సాధించింది. మూడేళ్లలో వెయ్యికోట్లు రాబడులు ఉంటాయని అంచనా. ఎయిర్‌వర్క్స్‌లో అమెరికా కేంద్రంగా ఉన్న ప్రైవేటు ఈక్విటీ సంస్థలు న్యూ ఎంటర్‌ప్రైజ్ అసోసియేట్స్ ఇంక్, జిటిఐ కేపిటల్ గ్రూప్ వంటివి 55శాతం వాటా ఎయిర్‌వర్క్స్‌లో ఉన్నాయి. వివేక్‌గౌర్‌కు కూడా ఆరుశాతం వాటాలున్నాయి.

వేతన జీవులకు 'వివిఫీ' తక్షణ రుణపరపతి



హైదరాబాద్, ఆగస్టు 10: వేతన జీవులకు ప్రత్యామ్నాయంగా తక్షణ రుణపరపతికి ఆన్‌లైన్ రుణపరపతి ఇటీవలికాలంలో పెరిగింది. మొట్ట మొదటిసారిగా వర్చువల్ అరక్షిత వ్యక్తిగత అత్యవసర రుణాలను ఆన్‌లైన్‌లో నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ వివిఫీ ఇండియా ప్రారంభించింది. నగరంలోని ఫిన్‌టెక్ స్టార్టప్ కంపెనీ వ్యక్తిగత అత్యవసరరుణాలకు ఫ్లెక్స్ శాలరీ పేరిట హైదరాబాద్‌లో ప్రారంభించింది. స్వల్పకాలిక నగదు అవసరాలకు ఇబ్బందిపడేవారు ఈ రుణాలు పొందేందుకు వీలవుతుందని స్టార్టప్ అధినేతలు అనిల్‌కుమార్ పినపాల, శ్రీనాథ్ కొంపెల్లలు వెల్లడించారు. సంఘటిత, అసంఘటిత రంగంలో జీతాలు అందుకునే ఉద్యోగులకు జీతానికి ముందు రుణాలను అందిస్తున్న మొట్ట మొదటి సంస్థ తమదేనన్నారు. కంపెనీ ఛైర్మన్ పాట్రిక్ కిశోర్ మాట్లాడుతూ కస్టమర్లు ఎక్కువగా ఆన్‌లైన్‌రుణాలవైపు దృష్టిపెడుతున్నారన్నారు. రుణం తీసుకున్న వ్యక్తిరుణకాలాన్ని నిర్ణయించుకోవచ్చునిఅన్నారు. 18నుంచి వడ్డీరేట్లు ఉంటాయి. కాలపరిమితి ఆధారంగాను, రుణగ్రహీతల చెల్లింపుసామర్థ్యం అంచనావేసి రుణమంజూరు జరుగుతుంది. రూ.2వేలనుంచి గరిష్టంగా రూ.2లక్షలవరకూ రుణపరపతిని అందిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. వినియోగరంగ రుణమార్కెట్‌లోస్వల్పకాలంపురుణాలు 40శాతం వరకూ ఉంటాయి. ఈరంగాల ఆర్థిక అవసరాలను తీర్చేందుకే ఆన్‌లైన్ తక్షణ రుణసదుపాయం ప్రవేశపెట్టామన్నారు. రూ.100 కోట్ల రుణమూలధనం కార్యకలాపాలకోసం సమీకరిస్తామన్నారు. భారత్‌లో రుణవ్యాపారం విలువ 1.2 లక్షలకోట్ల డాలర్ల విలువ ఉంటుందని, 40శాతానికి పైగా ఇప్పటివరకూ రుణాలు పొందలేనివారే ఉన్నారన్నారు. జీతంపై ఏసమయంలో అయినా సరే రుణం పొందేవీలుగా ఈ ఫిన్‌టెక్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ స్టార్టప్ సంస్థ రుణాలను మంజూరుచేస్తోంది.

భారత్‌కు గ్జియామి కొత్త స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ, ఆగస్టు10: చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీగ్జియామి ఈ ఏడాది రెండోరెండు స్మార్ట్‌ఫోన్లను డ్యూయల్, రేర్ కెమేరాలతో విడుదలచేసింది. ఈ రెండు స్మార్ట్‌ఫోన్లు ఇంకా భారత్‌లోకి ప్రవేశించలేదు. త్వరలోనే భారత్ మార్కెట్‌కు విడుదల చేస్తున్నది. కంపెనీ వైస్ ప్రెసిడెంట్‌మనుకుమార్ జైన్ ట్విట్టర్‌లోవెల్లడించారు. దీని ధర సుమారు రూ.14,200లు. వెనుకవైపు రెండుకెమేరాలు, 12 మెగాపిక్సెల్. ఫ్రంట్‌వైపు రియల్‌టైమ్ బ్యూటిఫికేషన్ ఫీచర్‌తో 5ఎంపి కెమేరాను అమర్చింది. 5.5 అంగుళాల హెచ్‌డి డిస్‌ప్లే, ఆక్టాకోర్ క్వాల్‌కామ్స్‌స్నాప్‌డ్రాగన్ 625 ప్రాసెసర్, 128జిబి విస్తరణ మెమరీ, 3080 ఎంఎహెచ్ బ్యాటరీ ఫీచర్లు ఉన్నాయి. క్వాల్‌కామ్‌స్నాప్‌డ్రాగన్ 835ఫ్లాగ్‌షిప్ ఎస్‌ఒసితో రూపొం దింది. 6జిబి రామ్, 5.15 అంగుళాల ఫుల్‌హెచ్‌డి డిస్‌ప్లే, 3.5ఎంఎం ఆడియోజాక్, 64జిబి, 128జిబి ఇంటర్నల్ స్టోరేజి, 3350 ఎంఎహెచ్‌బ్యాటరీ ఫీచర్లు.

రూ.3.9లక్షలకోట్లకు పెరుగుతున్న ప్రభుత్వ వ్యయం!

న్యూఢిల్లీ, ఆగస్టు 10: కేంద్ర ప్రభుత్వ మూలధన వ్యయాలు 25శాతంపెరిగి 2019-20 నాటికి 3.9 లక్షలకోట్లకు చేరుతుందని అంచనా. ప్రధానంగా రక్షణరంగ కేటాయింపులు 22శాతంపెరుగుతున్నాయి. పార్లమెంటులో మధ్యసంవత్సర సమీక్ష నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. ప్రభుత్వం ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 3,09,801 కోట్ల మూలధన వ్యయంగా నిర్ణయించింది. వచ్చే ఏడాది 3.41 లక్షలకోట్లకు చేరుతుందని, 2019-20నాటికి 3.90 లక్షలకోట్లకు చేరే అవకాశం ఉందని అంచనావేసింది. రక్షణరంగ పరంగా ప్రభుత్వమూలధన కేటాయింపుల్లోనే 30శాతం వాటాతో ఉంటాయి. రూ.91,580 కోట్లనుంచి వచ్చే ఏడాది 1,01,137 కోట్లకుచేరుతుందని, 2020 ఆర్థికసంవత్సరానికి 1,11,706 కోట్లకు పెరుగుతుందని అంచనావేసింది. రాబడి వ్యయంతోపాటుప్రభుత్వ మొత్తం వ్యయాలు రూ.21.46 లక్షలకోట్లనుంచి రూ.23.4 లక్షలకోట్లకు వచ్చేఏడాదికి పెరుగుతాయని, ఆపై ఏడాది అంటే 2020 ఆర్థికసంవత్సరంలో రూ.25.95 లక్షలకోట్లకు పెరుగుతుందని మధ్యంతర నివేదిక స్పష్టంచేసింది.

ఎరువుల సబ్సిడీ కింద రూ.70వేల కోట్లు ప్రస్తుత ఆర్థికసంవత్సరంనుంచి 2019-20 ఆర్థికసంవత్సరం వరకూ ఖర్చవుతుంది. ఆహార సబ్సిడీ కూడా రూ.1.75 లక్షలకోట్లనుంచి రూ.2 లక్షలకోట్లకు పెరుగుతుంది. ఆహారసబ్సిడీ బిల్‌ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1.45 లక్షలకోట్లుగా ఉంటుందని ఆర్థికశాఖ వివరించింది. పెట్రోలియంసబ్సిడీ ప్రస్తుతం ఉన్న రూ.25 వేల కోట్లనుంచి రూ.18వేల కోట్లకు తగ్గుతుంది. 2019-20నాటికి రూ.10వేల కోట్లకు తగ్గుతుందని అంచనావేసింది. పెట్రోలు డీజిల్‌ధరలపరంగా సబ్సిడీ ఎత్తివేతతో ఇపుడు ఎల్‌పిజి, కిరోసిన్‌లపైమాత్రమే సబ్సిడీ అందిస్తోంది. సబ్సిడీలను హేతుబద్ధంచేసేందుకుగాను ప్రభుత్వం ఎల్‌పిజి సిలిండర్ల ధరలను ప్రతినెలా రూ.4 చొప్పున పెంచాలనినిర్ణయించింది. దీనివల్ల ఎల్‌పిజి సిలిండర్లపై సబ్సిడీని 2018 మార్చినాటికి పూర్తిగా ఎత్తివేసినట్లవుతుంది. ఇక ప్రభుత్వం ఇపుడు కిరోసిన్‌పై సబ్సిడీలను తగ్గించే ప్రతిపాదనలు షురూచేస్తోంది. జిఎస్‌టి అమలుద్వారా పెద్దనోట్ల రద్దు తర్వాత పెరిగిన నిఘా వల్లనైతేనేమి పన్నులరంగం బేస్ వచ్చేరెండేళ్లలో మరింతపెరుగుతుందని సమీక్షలో ధృవీకరించారు. పన్నులు,జిడిపి నిష్పత్తి 30బేసిస్ పాయింట్లు పెరుగుతుంది. రెండేళ్లలోనే ఈ వృద్ధినిచూస్తామన్నారు. 2018-19 ఆర్థికసంవత్సరంలో ఈనిష్పత్తి 11.6శాతంగా ఉంటుంది. 2019-20 నాటికి 11.9శాతంగా ఉంటుందని సమీక్షలో నిపుణులు వెల్లడించారు.


రూపాయి భారీ పతనం!

ముంబయి,ఆగస్టు 10: డాలరుతో రూపాయి మారకం విలువలు భారీగా క్షీణించాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు, ఆసియా కరెన్సీ మార్కెట్లలో ఎదురవుతున్న నష్టాలు, వీటికితోడు దిగుమతిదారులనుంచి అమెరికా కరెన్సీకి పెరుగుతున్న భారీ డిమాండ్ రూపాయిని క్షీణింపచేసింది. గురువారం ట్రేడింగ్‌లో భారీగా దెబ్బతిన్నది. ట్రేడింగ్‌ప్రారంభంలో 26పైసలు పడిపోయి మరోసారి రూ.64స్థాయికి క్షీణించింది. ఎనిమిదినెలల కనిష్టస్థాయికి పడిపోయిన డాలర్ ప్రస్తుతం రికవరీ అవుతోంది. బ్యాంకర్లనుంచి డాలర్లకు డిమాండ్ పెరుగుతోంది. దీనితో రూపాయిక్షీణిస్తున్నదని మార్కెట్ కరెన్సీ నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం 14పైసలు క్షీణించి రూ.63.97వద్ద నిలిచింది.దేశీయ స్టాక్ మార్కెట్లలోనెలకొన్న నష్టాలధోరణులు, షెల్ కంపెనీలపై సెబీ కొరడా వంటివి రూపాయిపై ప్రభావంచూపుతోంది. బుధవారం ఫారెక్స్ ముగింపు సమయానికి డాలరుతో రూపాయి మారకం విలువలు 21పైసలు బలపడి 63.84గా ముగిసింది. బెంచ్‌మార్క్ సూచీలు కూడా వరుసగా నాలుగోరోజు నష్టాల పాలయ్యాయి.

సెన్సెక్స్ 141పాయింట్లు క్షీణించి 31,657వద్ద స్థిరపడితే నిఫ్టీ ఏకంగా 52పాయింట్లు నష్టపోతోంది.ట్రేడింగ్‌ప్రారంభంలోనే నిఫ్టీ 9900 మార్కుకిందికి దిగజారింది. మరోవైపు టాటామోటార్స్ షేర్లుకూడా భారీ పతనం చవిచూసాయి. కంపెనీ అంచనాలకు తగ్గ ఫలితాలు ప్రకటించకపోవడంతో గురువారం మార్కెట్‌లో టాటామోటార్స్ షేర్లు ఆరుశాతం క్షీణించి 16నెలల కనిష్టానికి దిగజారాయి.

ఆటో, ఫార్మా, రియాల్టీ రంగాలపతనం

నాలుగోరోజూ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



ముంబయి,ఆగస్టు 10: స్టాక్ మార్కెట్‌సూచీలు వరుసగా నాలుగోరోజు కూడా నష్టాలపాలయ్యాయి. గురువారం టాటామోటార్స్ సూచీలను ప్రభావితంచేసి షేర్లు దిగజారాయి. అంచనాలకు మించిన ఫలితాలు రాబట్టలేకపోవడంతో సెంటిమెంట్ దెబ్బతిన్నది. వీటికితోడు అమెరికా, ఉత్తరకొరియాలమధ్య జరుగుతున్న అణుపోరు ఉద్రిక్తతలు కూడా కొంత మార్కెట్లను నష్టాల్లోనికి నెట్టాయి. బెంచ్‌మార్క్ బిఎస్‌ఇ సూచీ 266.51 పాయింట్లు దిగజారి 31,531.33 పాయింట్లవద్ద స్థిరపడింది. నెలరోజుల కనిష్టస్థాయికి సెన్సెక్స్ నమోదయింది. ఎన్‌ఎస్‌ఇ సూచీ నిఫ్టీ కూడా 88 పాయింట్లు దిగజారి 9820 పాయింట్లవద్ద స్థిరపడింది. బిఎస్‌ఇ వివిధ సూచీలప్రకారంచూస్తే రియాల్టీసూచీ 5.12శాతం దిగజారింది. ఆ తర్వాత హెల్త్‌కేర్ 3.15శాతం, ఆటో 2.79శాతం, విద్యుత్ 2.78శాతం దిగజారాయి. ఇతరత్రా ఐటిసూచీ మాత్రం 0.63శాతంపెరిగింది. టెక్ 0.13శాతం పెరిగింది. సెన్సెక్స్ టాప్ ఐదు కంపెనీల్లో నష్టాలపాలయిన కంపెనీలు ప్రధానంగా టాటామోటార్స్ 8.6శాతం, డా.రెడ్డీస్ 4.77శాతం, సన్‌ఫార్మా 3.08శాతం, ఆదానిపోర్టులు 2.66శాతం, సిప్లా 2.47శాతం నష్టపోయాయి. భారీ లాభాలు పొందిన సంస్థల్లో ఇన్ఫోసిస్ 1.35శాతం, విప్రో 0.44శాతం, టిసిఎస్ 0.37శాతం, ఎల్‌అండ్‌టి 0.3శాతం, ఎంఅండ్‌ఎం 0.26శాతం చొప్పున లాభపడ్డాయి. నిఫ్టీ ఆటోసచి 2.2శాతం దిగజారింది. రెండున్నరనెలలకాలంలో ఇదేభారీ నష్టంగా చెపుతున్నారు. టాటామోటార్స్, ఐషర్‌మోటార్స్, మదర్‌సన్ సుమి సిస్టమ్స్ సూచీలను దిగజార్చాయి. ఈ ఏడాదిలో ఇపపటివరకూ 20శాతం క్షీణించేటట్లు చేసింది. ఆటోమొబైల్ తయారీదారుల కంపెనీల షేర్లు 8.6శాతం క్షీణించాయి. మే 2016నాటి కనిష్టస్థాయికి దిగజారాయి. టాటామోటార్స్ జాగ్వార్ ల్యాండ్‌రోవర్ పెన్షన్ ప్లాన్లు ఇన్వెస్టర్లకు రుచించ లేదు. ఆర్థికరంగ కంపెనీల షేర్లు తమ క్షీణతను కొనసాగించాయి. నిఫ్టీ బ్యాంకుసూచీ 0.5శాతం దిగజారితే పిఎస్‌యు బ్యాంక్‌సూచీ 1.9శాతం క్షీణించింది. నిఫ్టీ ఫార్మాసూచీ ఆరురోజుల నష్టాలనుంచి కొంతమేర కోలుకుంది. ఆరబిందోఫార్మాతొలిత్రైమాసిక పనితీరు సెంటిమెంట్‌ను బలపరిచింది. అరబిందో షేర్లు 5.9శాతంపెరిగాయి. గ్లోబల్ సెంటిమెంట్ ప్రధానంగా నీరసించింది. ఆసియాస్టాక్స్ ఇన్వెస్టర్లను నిరుత్సాహపరిచాయి. ప్రధానంగా ఉత్తరకొరియా, అమెరికాలమధ్యనెలకొన్న ఉద్రిక్తతలే కీలకమని తేలింది. మార్కెట్లలోబిఎస్‌ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌సూచీలు కూడా 2.6శాతం, 2.9శాతంచొప్పున క్షీణించాయి.

ఎన్‌ఎస్‌ఇలో 48 డొల్ల కంపెనీలు

10 కంపెనీలను ముందే రద్దుచేసాం: ఎన్‌ఎస్‌ఇ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: సెక్యూరిటీస్ ఎక్ఛేంజి బోర్డుఆఫ్ ఇండియా (సెబీ) 331కంపెనీలను డొల్ల కంపెనీలంటూ ప్రకటించిన వాటిలో ఎన్‌ఎస్‌ఇలో 48 సంస్థలవరకూ ఉన్నాయి. మొత్తం 331 అనుమానిత కంపెనీలను గుర్తించి ఆ కంపెనీలనుట్రేడింగ్‌కు దూరంగా ఉంచింది. విపరీతమైన ఆంక్షలు విధించడంతోపాటు నెలలో ఒక్కమొదటి సోమవారంమాత్రమే ఈ కంపెనీలు ట్రేడింగ్‌నిర్వహించుకునేందుకువీలుగా ఆంక్షలను పరిమితంచేసింది. కార్పొరేట్ వ్యవహారాలశాఖ అందించిన జాబితా ఆధారంగా వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇ, మెట్రోపాలిటన్ స్టాక్‌ఎక్ఛేంజిలను సెబీ ఆదేశించింది. వీటిపై ఎన్‌ఎస్‌ఇ తమవద్ద ఉన్న 48 కంపెనీల సమాచారం సేకరిస్తోంది. ఇప్పటికే పది సంస్థలు రద్దయ్యాయి. సెబీ ఆదేశాల కంటేముందుగానే వీటిని రద్దుచేసామని ఎన్‌ఎస్‌ఇ ప్రకటించింది. 331 షెల్ కంపెనీల్లో ఎన్‌ఎస్ ఇలో కేవలం 48 కంపెనీలే జాబితా అయి ఉన్నాయి. వీటిలో కూడా పది కంపెనీలు సెబీ ఆదేశాలకంటే ముందే రద్దయ్యాయని ఎన్‌ఎస్‌ఇ ఒక ప్రకటనజారీచేసింది. ఈ 48 కంపెనీల దస్త్రాలను ఎక్ఛేంజినుంచి సెబీ కోరుతోంది. అంతేకాకుండా ఈకంపెనీల ఆధారాలను పరిశీలించాలని ఎన్‌ఎస్‌ఇని సెబీ ఆదేశించింది. సెబీ ఆదేశాలతో ఎన్‌ఎస్‌ఇ ఈ ప్రక్రియను ప్రారంభించింది. పరిశీలన పూర్తయ్యాక సెబీకి నివేదిక ఇస్తామని చెప్పింది. ఈ కంపెనీలను నాలుగోగ్రేడ్ నిఘా నియంత్రణలోనికి తీసుకువచ్చింది. ఈ అనుమానిత కంపెనీలపై ప్రభుత్వం సీరియస్ ఫ్రాడ్‌ఇన్వెస్టిగేషన్ కార్యాలయం కూడా నిఘా పెంచింది.

'ఓన్లీ విమల్' రీడిజైన్



హైదరాబాద్, ఆగస్టు 10: రిలయన్స్‌గ్రూప్‌లో అత్యంత కీలకంగా నడుస్తున్న ఓన్లీ విమల్ బ్రాండ్ రీడిజైన్‌చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని తాజాగా పెడదారి పడుతున్న యువతకు సందేశాత్మకంగా 'సే నో టు డ్రగ్స్' నినాదం తెచ్చింది. ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో మిలియన్ల కొద్దీ యువతకు చేరేవిధంగా ఈ సందేశాన్ని చేరవేయాలనినిర్ణయించింది. నగరంలోని సికింద్రాబాద్ ష్వల్పనలోక్‌కాంప్లెక్స్ లో రిలయన్స్ ఇండస్ట్రీస్ తనప్రతిష్టాత్మక ఓన్లీవిమల్ షోరూంను ప్రారంభించిన సందర్భంగా ఈ కొత్తనినాదం ప్రకటించింది. భారతీయ యువత అభిరుచులకు అనుగుణంగా ఈస్టోరూంను తీర్చిదిద్దామని నిర్వాహకులు వెల్లడించారు. కొత్తగా రీడిజైన్‌చేసిన ఓన్లీ విమల్‌షోరూంలు విమల్‌బ్రాండ్‌ప్రతిష్టను ఇనుమడింపచేస్తాయని షోరూం నిర్వాహకులు వెల్లడించారు. అంతర్జాతీయ రిటైల్ కేంద్రాలకు అనుగుణంగా ఓన్లీ విమల్‌ను తీర్చిదిద్దామన్నారు. విద్యాసంస్థల్లో పెచ్చుమీరిన మత్తు వ్యాపారాన్ని సమూలంగా అరికట్టేదిశగా ఓన్లీ విమల్ ప్రారంభోత్స వసందర్భంగా 'సేనోటుడ్రగ్స్' నినాదం తీసుకువచ్చినట్లు రిలయన్స్ టెక్స్‌టైల్స్ డివిజన్ మార్కెటింగ్ హెడ్ వివేక్ మెహతా అన్నారు. కొత్తషోరూంలో ప్రీమియం బ్రాండ్ దుస్తులు లభిస్తాయన్నారు. డిఇఒ2, ప్రొటెక్టర్, స్కిన్2, డి-క్రరీజ్ వంటి బ్రాండ్లు ఓన్లీ విమల్‌లో లభిస్తాయి. ప్రత్యేకసీజన్లలో బహుమతులుగా ఇచ్చేందుకువీలుగా ఓన్లీ విమల్ గిఫ్ట్‌ప్యాక్‌లు కూడా వివిధ శ్రేణిల్లో లభిస్తాయన్నారు. షోరూంలలోనే టైలరింగ్, స్టైలింగ్ వంటి వసతులు ఉంటాయని వివేక్‌మెహతా అన్నారు. భారతీయ టెక్స్‌టైల్స్ ప్రపంచంలో విమల్ బ్రాండ్‌కు ఉన్న ప్రత్యేకతను సంతరించుకుని అత్యంత అధునాతన ఫీచర్లతో ఇపుడు ఓన్లీ విమల్‌షోరూంలు విస్తరిస్తున్నట్లు మెహతా వెల్లడించారు.

అవును! అభద్రత వాస్తవమే

ముస్లిం మైనార్టీల్లో ఆందోళన నెలకొంది
చివరి ఇంటర్వ్యూలో ఉపరాష్ట్రపతి ఆవేదన
ప్రధాని మోడీ, మంత్రులతో చర్చించానని వెల్లడి
వివరాలు అందివ్వలేనని తేల్చి చెప్పిన అన్సారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 10 : దేశంలోని ముస్లింలలో అభద్రతాభావం నెలకొని ఉందని అన్నారు ఉప రాష్ట్రపతి హామీద్ అన్సారీ. గురువారం ఆయన తన చివరి మీడియా ఇంటర్వ్యూని ఇస్తూ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. రాజ్యసభ టీవీలో ఆయన తన ముఖ్య ఇంటర్వ్యూ ఇస్తూ, దేశంలోని వివిధ వర్గాల నుంచి అనేక అంశాలు ఈ విషయమై తనకుసమాఆరం ఉందని, బెంగళూరుతో సహా వివిధ ప్రాంతాలలోనూ ఉత్తరాదిన ముస్లిం వర్గాల ప్రజలలో తమ భద్రతకు భంగం వాటిల్లుతోందన్న ఆందోళన పెరుగుతూ వస్తోందని అన్నారు. ఈ దేశంపై ఉన్న ప్రేమను జాతీయ వాదాన్ని చాటు కోవాల్సిన అవసరం ఏ ఒక్కరికీలేదని, నేను భారతీయుడిని అన్నదృక్పథమే మంచినిర్ణయమని వ్యాఖ్యానించారాయన. మనిషి జీవితంలో సహనం మంచి లక్షణమని అయితే దానికన్నా మరింత ముందుకు సాగాల్సిన బాధ్యత అందరిపైనా ఉంద న్నారు ఉప రాష్ట్రపతి, సహనం కోల్పోయేలా ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఘటనలు దేశంలోని వాతావరణాన్ని భంగంవాటిల్లించేలా ఉందని వ్యాఖ్యానించారాయన.




ఈ ఘటనలపై, ముస్లిం వర్గాలలో రేగుతున్న అసహనంపైనా ప్రధాని మోడీతో పాటు మంత్రులతోనూ అనేక పర్యాయాలు ప్రస్తావించానని, ఈ విషయాలపై తగి గోప్యత పాటించాల్సిన అవసరం ఉన్న దృష్ట్యా వివరించలేనని స్పష్టం చేసారాయన. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీల నుంచి వచ్చిన స్పందనలకు వివరణలు చెప్పడం, ఆ విషయాలపై చర్చ జరపటం సహేతుకం కాని సమయమిదని అన్నారు అన్సారీ. శతాబ్దాలుగా ఈ దేశంలో ఉన్న అనుబంధం, పరస్పర అంగీకారంతో, తమకు ఆమోదవాతావరణాన్ని సృష్టించుకుంటూ ముస్లింలు ముందుకు సాగుతున్నారన్నారు అనారీ.

అభద్రత లేనేలేదు

భారత్‌లోనే మైనార్టీలు సురక్షితం
కొత్త ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టీకరణ
రాజకీయాల కోసం ఉద్రిక్తత ప్రేరేపించొద్దని హితవు

న్యూఢిల్లీ, ఆగస్టు 10 : దేశంలో మైనార్టీలలో అభద్ర తాభావం నెలకొని ఉందంటూ వస్తున్న కథనాలను దేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఎం. వెంకయ్య నాయుడు తిరస్కరించారు. గురువారం ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ, కొందరు ముస్లింలు ఈ దేశంలో తమకు భద్రతలేదంటూ ప్రచారం చేస్తున్నారని, ఇది కేవలం రాజకీయ ప్రచారమేనని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని అన్నిదేశాలతో భారత్‌ని ఓసారి పోల్చుకుని చూస్తే, ఈ దేశంలో మైనార్టీలు ఎంత సురక్షితంగా ఉన్నారో, ఈ దేశం అన్నివర్గాల ప్రజలకు ఎంత సురక్షితమైన తెలు స్తుందని వ్యాఖ్యానించారు. ప్రపంచదేశాలలో కంటే భారతీయ సమాజ నాగరికత, ఇక్కడి ప్రజల పరమత సహనం అత్యంత భిన్నంగా ఉండటం వల్లే ప్రజాస్వామ్యం విజయవంతమైన విషయం గుర్తెరగాలని అన్నారు. సమాజం నుంచి దూరంగా జరిగి విభేదాలు సృష్టించే వారు ఇతరుల ప్రతికూల చర్యలు తమకు వ్యతిరేకమను కుకోవటం సరికాదని, దేశంలో అందరూ సమానమని వ్యాఖ్యా నించారా యన. వివక్ష పేరుతో ముస్లిం మైనార్టీలలో నేతలే అభద్రతా భావాన్ని ప్రేరేపిస్తున్నారని, వాస్తవానికి రాజ్యాంగ పరమైన అనేక ప్రముఖ స్థానాలలో ముస్లింలు ఉన్నారని, ఇక్కడ వివక్షకాదు వారి మేధస్సుతో, ఉన్నతశ్రేణి ప్రయోజనాలు అందు కుంటున్నార న్నారు. భారత దేశమే వైవిధ్యభరిత జీవనానికి, అంతకు మించిన ఐక్య తకు ప్రతీకగా నిలుస్తోంద న్నారు. ఇటీవలకాలంలో సమాజంలో జరుగు తున్న గోరక్షకుల దాడులు, వివిధ



హింసాత్మక ఘటనలపై వెంకయ్యనాయుడు స్పందిస్తూ, భారత్‌లాంటి అతిపెద్ద దేశంలో అందరి అభిప్రా యాలూ ఒకేలా ఉండవు. విపరీతంగా స్పందించే వారు చేసేదాడులతో సమాజం బాగుపడు తుందని అనుకోవటం వారి భ్రమ. నాగరిక సమా జంలో జరిగే దాడులను ఏ ఒక్కరు హర్షించరని, ఇలాంటి ఘట నలు అంతా ఖండించడంతో పాటు అధికారులు తగుతీరుగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత గుర్తెరగాలని అన్నారు. దేశంలో వివిధ కులాలు, మతాలు,వర్గాల మధ్య విభేదాలు సృష్టించి, రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూసేవారు కొందరైతే, ఇలాంటి ఘటనలను అంతర్జాతీయ వేదికలకు తీసుకువెళ్లి, తమ పర పతి పెంచుకుంటూ, సమస్యలని మరింత తీవ్ర తరం చేయటంతోపాటు దేశానికి అపఖ్యాతిని మూటగట్టేవారు మరికొందరని, ఓటుబ్యాంకు రాజకీ యాలకోసం సమస్యలని పెడదారి పట్టిం చాలని చూసే ఇలాంటి వారిపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు వెంకయ్య నాయుడు.

హెరిటేజ్‌ఫుడ్స్ రాబడులు రూ.618.27 కోట్లు

ఫ్రాన్స్ నోవాండి కంపెనీతో జాయింట్ వెంచర్

హైదరాబాద్, ఆగస్టు 10: హెరిటేజ్ ఫుడ్స్ తొలి త్రైమాసికంలో రాబడులు 32శాతంపెరిగాయి. ఫ్రాన్స్ కు చెందిన అగ్రగామి పెరుగు ఉత్పత్తి పసంస్థ నోవాండీ ఎస్ఎన్‌సితో జాయింట్ వెంచర్ ప్రారం భించేందుకు ఒప్పందంచేసుకుంది. అంతేకాకుండా బోర్డు వాటాలను విభజించేందుకు సైతం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం రూ.10 ముఖవిలువ ఉన్న షేర్లను ఒక్కొక్కటి రూ.5గా విభించేందుకు ఆమోదం తెలిపింది.రాబడులపరంగా 32శాతంపెరిగి 618.27 కోట్ల రూపాయలకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో రూ.468.40 కోట్లుగా ఉన్నాయి. నికర లాభం రూ.10.37 కోట్లుగా ఉందని ప్రకటించింది. ఏకీకృత రాబడులు రూ.610.74 కోట్లుగా ఉన్నాయి.

గతఏడాది ఇదేకాలంలో రూ.461.69 కోట్లుగా ఉండగా 32శాతం అధిగమించింది. నికరలా భాల పరంగా రూ.7.64 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది తొలిత్రైమాసికంలో వచ్చిన 16.49 కోట్లకంటే తగ్గాయి.కంపెనీ 50శాతం నిష్పతి వాటాతో ఫ్రాన్స్‌కు చెందిన నోవాండీ కంపెనీతో జాయింట్ వెంచర్ ఏర్పాటుచేస్తోంది. పండ్ల రుచి కలిగిన పెరుగు ఇతర ఉత్పత్తులను వృద్ధిచేసి విక్రయిస్తుంది. పాశ్చాత్య అభిరుచులతో కూడిన ఈ కొత్త ఉత్పత్తులకంపెనీతో జాయింట్ వెంచర్‌కంపెనీ మొత్తం పెట్టుబడులు రూ.16కోట్లుగా అంచనావేసింది.



రోజుకు 20 మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు వెలికితీసేవిధంగా ప్లాంట్ సామర్థ్యంపెంచింది.వచ్చే ఏడాదే ఉత్పత్తులను ప్రారం భిస్తుందని కంపెనీ వివరించింది. వాటాల విభజన కారణంగా కంపెనికి నగదు లభ్యత పెరుగుతుందని, స్టాక్ మార్కెట్లలో మరింత విలువలు పెరుగుతాయని కంపెనీ అంచనా వేస్తోంది. ఫ్యూచర్ కేపిటల్‌రిటైల్‌తో ఉన్నఒప్పందం ఏర్పాటువల్ల కంపెనీ 1,78,47,420 ఈక్విటీ వాటా లనురూ.2 చొప్పున రిటైల్ బిజినెస్‌ను బదిలీచేసింది. సీజనల్‌గా జరిగే పాలసేకరణధర పెంపు,కొత్త రీబ్రాండింగ్ కార్యాచరణవంటివి లాభాలు తగ్గడానికి కారణం అయ్యాని కంపెనీ వివరించింది. అయితే రాబడుల్లో గణనీయంగా వృద్ధినిసాధించినట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి వెల్లడించారు. రానున్న కాలంలో రాబడుల్లో మరింత వృద్ధిని సాధించగలమ న్నారు.ఫ్రాన్స్ కంపెనీతో జాయింట్ వెంచర్ ఏర్పాటు సంతోషకరంగా ఉందన్నారు. 2022 నాటికి కంపెనీ టర్నోవర్ రూ.6వేల కోట్లకు చేరుతుందన్న నమ్మకాన్ని మరింత బలపరుస్తున్నదని ఆమె హర్షం ప్రకటిం చారు. అలాగే రిలయన్స్ డైయిరీ బిజినెస్‌తో భాగ స్వామ్య లావాదేవీలను ఇటీవలే పూర్తిచేశామన్నారు.

ఆయన స్థాయికి తగని వ్యాఖ్యలవి

ఉపరాష్ట్రపతి అన్సారీపై భగ్గుమన్న బిజెపి
రాజకీయ ఆశ్రయం కోరుకుంటున్నారని ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10 : ఈ దేశంలోని ముస్లింలలో అభద్రతా భావం నెలకొని ఉందంటూ ఉపరాష్ట్రపతి హామీద్ అన్సారీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతాపార్టీ భగ్గుమంది. గురు వారం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్ వార్గియా మీడియాతో మాట్లాడుతూ ఈ దేశానికి రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతిగా పనిచేసిన ఆయన పదవి విరమణ తదుపరి రాజకీయ ఆశ్రయం కోసమే ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్న ట్లుందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ఉపరాష్ట్రపతి స్థాయిని దిగజార్చేలా ఉన్నాయి. ఇది సరికాదని, ఈ వ్యాఖ్య లన్నీ రాజకీయ ప్రేరణతో చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారాయన.



పదేళ్లపాటు ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తికి ఈ దేశంలో జరుగుతున్న అరాచకాలు కనిపించలేదా అని నిలదీస్తూ, ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తి క్రింది స్థాయి వ్యక్తులుగా చిన్న తరహా వ్యాఖ్యలు చేయటం ఏమాత్రం సమంజసమో చెప్పాలని నిలదీసారు. పదవీ విరమణ సందర్భంగా ఇలాంటి వ్యాఖ్యలకు హన్సారీ దిగుతారని తాము ఊహించలేదన్నారు కైలాల్.

మరోవైపు బిజెపి ఎంపి మీనాక్షి లేఖి సైతం అన్సారీ వ్యాఖ్యలు తప్పుపట్టారు.

ఈ దేశంలో అంగీకర వాతావరణం ఉందని చెప్తున్న ఆయన కేవలం ఘటనల ఆధారంగా ముస్లింలు అసంతృప్తి, అసురక్షిత భావనతో ఉన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యకరంగా, తన పదవీ కాలంలో జరిగిన అనేక ఘటనలపై ఆయన ఎందుకు స్పందించలేదో, సమస్యల పరిష్కారానికి తను తీసుకున్న చర్యలేంటో ప్రకటించాలని డిమాండ్ చేసారు.

చీలిక దిశగా జెడియు

సిఎం నితీష్‌ని పార్టీ నుంచి సాగనంపే యత్నం
వేగంగా పావులు కదుపుతున్న శరద్‌యాదవ్
జనం మద్దతు కోసం రాష్ట్ర వ్యాప్తంగా భారీ ర్యాలీలు

పాట్నా, ఆగస్టు 10 : తమిళనాట అన్నాడిఎంకె వర్గాలు ఏకమవుతుంటే, బీహార్‌లో జెడియు చీలిక దిశగా పయనిస్తోంది. 2015 ఎన్నికలలో ప్రజా తీర్పు నుకాదని, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మహ కూటమికి గుడ్‌బై చెప్పి బిజెపితో జతకట్టి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటాన్ని తప్పు పడుతున్న పార్టీ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు శరద్‌యాదవ్ వర్గం పార్టీని స్వాధీనం చేసుకునేదిశగా యోచిస్తున్నట్లు కనిపిస్తోంది. గురువారం శరద్‌యాదవ్ వర్గానికి చెందిన గుజ రాత్ శాసనసభ సభ్యుడు, మాజీ ప్రధాన కార్య దర్శి అయిన అరుణ్ శ్రీవాస్తవ నితీష్‌కు వ్యతిరే కంగా చేసిన వ్యాఖ్యలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల గుజరాత్‌లో జరిగిన రాజ్య సభ ఎన్నికలలో పార్టీ అధ్యక్షుడు నితీష్ నిర్ణ యాన్ని కాదని, శరద్‌యాదవ్ సూచనలతో కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్‌కు మద్దతు ఓటు వేసారు. తాజాగా అహ్మద్ పటేల్ గెలుపుకు జెడియే సభ్యుడి ఓటే కీలకంకావటంతో నితీష్ పార్టీ నుంచి శ్రీవాస్తవని సస్పెండ్ చేసారు. తనని సస్పెండ్ చేసిన వ్యవహారాన్ని సీరియస్‌గా చేసు కున్న శ్రీవాస్తవ, శరద్ యాదవ్‌తోకల్సి పార్టీలో నితీష్‌పై పోరాటానికి శ్రీకారం చుట్టారు. ఓదశలో పార్టీనివీడి కొత్తపార్టీ పెట్టుకోవాలని భావించిన శరద్‌యాదవ్‌తో మంత నాలు జరిపిన శ్రీవాత్సవ ప్రస్తుత పరిస్థితిలో పార్టీ ఏర్పాటు, ఎన్నికల ఖర్చు, ఇతర అంశాలను పరిగణ లోనికి తీసుకుని కొత్త పార్టీ పెట్టేకన్నా, పార్టీ నిర్ణయా నికి వ్యతిరేకంగా బిజెపితో చెలిమి చేస్తున్న ముఖ్య మంత్రి నితీష్‌ని పార్టీ నుంచి సాగనంపి, జెడియుని హస్తగతం చేసుకోవాలని సూచిం చడంతో ఆదిశగా శరద్‌యాదవ్ తన ప్రయత్నాలు



ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు తగ్గట్టే బీహార్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, మద్దతు కూడగట్టుకోవాలని పలు ప్రాంతాలలో తన మద్దతుదారులతో కలసి పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని శరద్‌యాదవ్ నిర్ణ యించినట్లు సమాచారం. మరోవైపు 19వ తేదీన తాజా రాజకీయ పరిణామాలు, పార్టీలోని సంస్థాగత మార్పులు, ఇతర అంశాలపై చర్చించేందుకు నితీష్ కుమార్ సిద్ధమవుతు న్నారు. ఈ క్రమంలో పార్టీ రెండుగా చీలిన పక్షంలో మెజార్టీ సభ్యులు నితీష్ వైపే ఉండే ఆస్కారం ఉన్నప్పటికీ, పార్టీపై పట్టు నిలుపుకు నేందుకు శరద్‌యాదవ్ వర్గం అసలైన జెడియు తమదేనని ఈసిని ఆశ్రయించే ఆస్కారం ఉంది.

ముంబాయి - వేలాంకణి ప్రత్యేక రైలు

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త: వేలంకణి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే రెండు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసింది. ఎల్‌టీటీ ముంబాయి నుంచి వెలంకణి ఈ రైళ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడిం చారు. సిఎస్‌ఎంటీ ముంబాయి – వెలంకణి (01031) ఈ నెల 26న శనివారం ఈ రైలు సిఎస్‌ఎంటీ ముంబాయిలో 11:05 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఆదివారం 23:10 గంటలకు వేలంకణికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వెలంకణి – సిఎస్‌ఎంటీ ముంబాయి (01032) ఈ నెల 28న సోమవారం వేలంకణిలో 8:30 గంటలకు బయలుదేరి తర్వాత రోజు మంగళవారం 16:20 గంటలకు బయలుదేరుతుంది. పన్నెండు స్లీపర్ క్లాస్ ఒక లగేజీ బోగీతో బయలుదేరే ఈ ట్రైన్ దదార్, కల్యాణ్, కనవాలా, పుణే, సోలా పూర్, గుల్బర్గ, రాజంపేట, కొడూరు, రేణిగుంట, తిరుట్టణి, అరక్కోణం, కాంచిపురం, చెంగలపట్టు, విల్లుపురం, త్రిరుపదరిపుల్లియార్, చిదంబరం, సిర్కాంజి, మైలదూ తరాయ్, తిరువ రూర్, నాగపట్నం స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

సికింద్రాబాద్ - కాకినాడ స్పెషల్ ట్రైన్‌లో ప్రత్యేక బోగీలు

ప్రయాణీకుల వెయింటింగ్ లిస్టు భారీగా ఉండ డంతో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక కోచ్‌లను ఏర్పాటు చేసింది. ప్రధానంగా సికింద్రాబాద్ – కాకినాడ టౌన్ – సికింద్రాబాద్ రాకపోకలు సాగించే ఈ ప్రత్యేక ట్రై న్‌లో ఈ నెల 11, 12న ఒక ఏసీ త్రి టయర్ కోచ్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెల 11న బయలుదేరే సికింద్రాబాద్ – కాకినాడ టౌన్ (07075), తిరుగు ప్రయాణంలో ఈ నెల 12 వచ్చే కాకినాడ టౌన్ – సికింద్రాబాద్ రైలులో ప్రత్యేకతను ఏర్పాటు చేశారు.

సరిహద్దు గ్రామాలు ఖాళీ

డొక్లాంకు వచ్చి చేరుతున్న భారత్ సేనలు
యుద్ధం కథనాలు కొట్టిపారేస్తున్న అధికారులు
సైనిక తరలింపు 'విన్యాసాల' కోసమేనని వెల్లడి



న్యూఢిల్లీ, ఆగస్టు 10 : చైనాతో ఇప్పటివరకు మాటల యుద్ధమే నడవగా, సరిహద్దులలో పరిణామాలు చూస్తుంటే యుద్ధం తప్పదన్న వాదన వినవస్తోంది. గత కొన్ని రోజులుగా భారత్‌తో తలపడేందుకు సిద్ధమే నంటూ చైనా అధికారులు, నేతలు ప్రేలాపనలు పలుకుతున్న తరుణంలో భారత సేనలు సరిహద్దు గ్రామాల ప్రజలను ఖాళీ చేయిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశమైంది. భారత్ చైనా దేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొన్న ట్రై జంక్షన్‌కు సమీపంలోని డొక్లాంకు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాథంగ్ గ్రామాన్ని తక్షణం ఖాళీ చేసి ప్రభుత్వం నిర్ధేశించిన ప్రాంతానికి తరలి వెళ్లాలంటూ సైన్యం ఆదేశాలిచ్చినట్లు తెలియవచ్చింది. అయితే డొక్లామ్ ప్రాంతంలో ఉన్న సరిహద్దు సైనిక దళాలకు మద్దతుగా ఈ గ్రామంలో పెద్ద ఎత్తున సైనికులను మోహరిం చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఈ గ్రామం వైపు వెళ్లిన 33 కార్ప్ దళాలు ఇక్కడే నివాసం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. డొక్లాం సమీపంలో ఉన్న ఈ గ్రామంపై చైనా దళాలు ఏ క్షణాన్నయినా దూకుడు ప్రదర్శించే ఆస్కారం ఉందంటూ వచ్చిన నిఘా సమాచారం మేరకే గ్రామాలను ఖాళీ చేయించాలని సైన్యం భావించినట్లు నాథంగ్ గ్రామస్తులు చెప్పారు. గతకొన్ని రోజులుగా తమ గ్రామంలో భారతసైన్యం మోహరించి ఉందని, వారికి అవసరమైన ఏర్పాట్లు గ్రామస్తులే చేస్తున్నారని, అయితే గురువారం గ్రామాన్ని ఖాళీచేసి వేరే ప్రాంతానికి వెళ్లిపోవాలని అధికారులు చెప్పారని తెలిపారు. మరోవైపు చైనాతో యుద్ధం చేసేందుకు గ్రామాలను ఖాళీ చేయిస్తున్నట్లు వచ్చిన కథనాలను భారత సైనికాధికారులు కొట్టి పారేసారు. ప్రతిఏటా సెప్టెంబర్‌లో నిర్వహించే సైనిక విన్యాసాలను ఈ ఏడాది ఆగస్టు నెలలోనే నిర్వహించాలని నిర్ణయిం చామని, ఈ క్రమంలోనే దళాలు ఈ ప్రాంతాన్ని చేరుతున్నట్లు వివరించారు. విన్యాసాల సందర్భంగా ప్రమాదం జరిగితే, సమీప గ్రామాలపై శకలాలు పడే అవకాశం ఉన్నందునే వారిని ఖాళీ చేయాలని సూచించామని సైనికాధికారులు వివరించారు.

ఏకమవుతున్న పళని, పన్నీరు!

శశికళ, దినకరన్‌ల నియామకాలు చెల్లవు
తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన అన్నాడిఎంకె (అమ్మ)
ఆగస్టు 15లోగా విలీనం - పన్నీరుకు డిప్యూటీ?

చెన్నై, ఆగస్టు 10 : తమిళనాడు దివంగత ముఖ్య మంత్రి జయలలిత మరణం తదుపరి విడిపోయిన అన్నాడిఎంకెలోని రెండు గ్రూపులు ఏకమయ్యేందుకు సిద్ధమవుతున్నాయి. గత కొంతకాలంగా ఈ విష యంపై ముఖ్యమంత్రి పళనిసామి, మాజీ ముఖ్య మంత్రి పన్నీరు సెల్వం వర్గాలు రెండు దృష్టి కేంద్రీక రించినట్లు కనిపిస్తోంది. గురువారం ముఖ్యమంత్రి పళనిసామి నేతృత్వంలోని అన్నాడి ఎంకె (అమ్మ) వర్గం అత్యవసరం భేటి అయ్యింది. శశికళ అన్నాడి ఎంకెకు తాత్కాలిక ప్రధాన కార్యదర్శి మాత్రమేనని, అలాగే ఆమె ఏర్పాటు చేసిన డిప్యూటీ జనరల్ సెక్రటరీ పదవి పార్టీ నియమావళికి వ్యతి రేకంగా ఉందని సమావేశం అభిప్రాయపడింది. 2011 డిశంబర్ 19న అమ్మ జయలలిత బహిష్క రించిన దినకరన్‌ను శశికళ పార్టీలోనికి తీసుకు వచ్చి సహాయ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పార్టీ నియమావళి 30(వి) ప్రకారం విరుద్ధమని సమావేశం తేల్చి చెప్పింది. ఈ మేరకు ముఖ్యమంత్రి పళనిసామి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని ఆమోదించిన సమావేశం శశికళ నేతృత్వంలో జరిగిన నియామకలు చెల్లవని, పార్టీ వీటిని అనుమతించడం లేదని వందలాది మంది కార్యకర్తల అభిప్రాయం ఇదేనని పార్టీకి చెందిన సీని యర్ మంత్రులతో సహా 27మంది పార్టీ సీనియర్లు తీర్మానానికి అనుకూలంగా మాట్లాడారు. దీంతో పార్టీపై పట్టుబిగించాలని భావించిన శశికళ, దినకరన్ లను పార్టీ నుంచి సాగనంపినట్లేనని అన్నాడిఎంకె (అమ్మ) వర్గాలు వెల్లడించాయి.

మరోవైపు ఇప్పటికీ తను పార్టీలో ఉన్నానని, శశికళ ఆదేశాలతో కీలక భూమిక పోషించనున్నట్లు పదే పదే ప్రకటించుకున్న జయలలిత అక్క కుమారుడైన దినకరన్‌కు పళనివర్గం తీసుకున్న నిర్ణయం పెద్ద షాక్‌నిచ్చింది. ఇప్పటికే ఇరువర్గాల సయోధ్య క్రమంలో తాము తిరిగి పార్టీలోకి రావాలంటే శశికళ, దినకరన్‌లను సాగనంపాలంటూ పన్నీరుసెల్వం వర్గం డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. పన్నీరు వర్గం డిమాండును అంగీకరిస్తూ, పళనిసామి తన వర్గ నేత లతో సమావేశం ఏర్పాటు చేసి ఈ నిర్ణయాన్ని ప్రక టించి ఉంటారని తమిళ రాజకీయవర్గాలు భావిస్తు న్నారు. అక్రమాస్తుల కేసులో శశికళ జైలుకు వెళ్లడం, ఉప ఎన్నికలలో పార్టీ గుర్తు కోసం ఈసికి లంచం ఎరచూపిన కేసులో దినకరన్ అరెస్టు కావటంతో పార్టీలో తనే పట్టు బిగించేందుకు శశికళ అనుచరుడిగా ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన పళని స్వామి సిద్ధమయ్యారు.

ఇటీవలే జైలునుంచి బైటకు వచ్చిన దినకరన్ అన్నాడిఎంకె పార్టీని స్వాధీనం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రకటించిన క్రమంలో పార్టీలోని పదవి నుంచి పళని వర్గం తీసేయటం గమనార్హం. దీంతో పళని, పన్నీ రులు ఏకమయ్యే అవకాశాలు మరింత మెరుగు పడినట్లు కనిపిస్తోంది. ఇటీవల రాష్ట్రపతి, రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ఎన్నికలలో బిజెపి అభ్యర్థులకు ఇరువర్గాలు జైకొట్టిన తరుణంలో ఆరెండు వర్గాలను ఏకంచేసి, తమిళనాట పాగా వేయాలన్న భారతీయ జనతా పార్టీ అధినేత అమిత్‌షా వ్యూహం క్రమక్రమంగా ఫలిస్తోందనటానికి దినకరన్‌పై వేటే ఓ ఉదాహరణగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల పళనిసామి ఢిల్లీ పర్యటన సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పన్నీరు సెల్వాన్ని చేయటంతో పాటు రాజ్యసభకు పంపించాలని, తద్వారా రాష్ట్ర ముఖ్య మంత్రి పదవికి



గురువారం చెన్నైలో జరిగిన అన్నాడిఎంకె (అమ్మ) పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న తమిళనాడు ముఖ్యమంత్రి పళనిసామి

ఉన్న ఇబ్బందులను తొలగించుకో వాలంటూ అమిత్‌షా సూచనతో ఆదిశగా పార్టీని తీసుకువెళ్లేలా కృషి జరుగుతోందని ఇరువర్గాల కార్య కర్తలు చెప్తుండటం విశేషం. ఈ క్రమంలోనే తాజాగా పళని సామి వర్గం సమావేశంలో అనేక అంశాపై చర్చించి నట్లు తెలుస్తోంది. పన్నీరు సెల్వంను రాజ్యసభకు పంపేంత వరకు ప్రస్తుత ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవినిచ్చి గౌరవించాలని, అలాగే పాండ్యరాజన్, సెమ్మాలై తదితరులకు కేబినెట్‌లో స్థానం కల్పించాలని నిర్ణయించినట్లు తెలియవచ్చింది. ఇదే అంశాలపై రాష్ట్ర మంత్రి జయకుమార్ మీడియాకు వివరణ ఇస్తూ, ఆగష్టు 15లోపే ఇరు వర్గాలు కలిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు వ్యాఖ్యలు చేయటం గమనార్హం.

కార్తీ చిదంబరానికి హైకోర్టులో ఊరట

లుక్అవుట్ నోటీసులు నిలిపివేతకు ఆదేశాలు
దొరకని నేరస్తుడిగా పేర్కొన్న హోంశాఖ - కొట్టిపారేసిన ధర్మాసనం



చెన్నై, ఆగస్టు 10 : కాగితాలపైనే కంపెనీలు సృష్టించి అక్రమంగా కోట్లాది రూపాయలు విలువ చేసే విదేశీ మరకద్రవ్యాన్ని సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మాజీ ఆర్థికమంత్రి పి. చిదంబరం తనయుడు కార్తీ చిదంబరానికి ఎట్టకేలకు మద్రాస్ హైకోర్టు ఊరట ప్రకటించింది. షెల్ కంపెనీల ఏర్పాటుతో అవినీతికి పాల్పడిన కార్తీపై ఆదాయపు పన్ను శాఖ, సిబిఐ, ఇడిలు పలు కేసులు నమోదు చేసాయి. అయితే ఈ సంస్థల విచారణలకు కార్తీ హాజరుకాకపోవటంతో పాటు ఆ సమయాలలో పోలీసులకు చిక్కకుండా విదేశా లకు వెళ్లిపోతుండటంపై కేంద్ర హోంశాఖకు నివేదించాయి. దీంతో సిఐడి గాలింపుచర్యలకు దొరకని నేరస్తుల జాబితాలోకి కార్తీ చిదంబరాన్ని చేర్చి, ఆతని విదేశీ ప్రయాణాలపై నిషేధం విధిస్తు, కార్తీపై లుక్అవుట్ నోటీసులు జారీ చేసింది. అయితే తను కాంగ్రెస్ పార్టీ సభ్యుడనని, ఈ దేశంలో వ్యాపారవేత్తగా కొనసాగుతున్న తనని అజ్ఞాత నేరస్తుడిగా కేంద్ర హోంశాఖ పేర్కొని లుకవుట్ నోటీసులు ఇవ్వడం వల్ల, విదేశీ పర్యటనలకు వెళ్లలేకుండా ఉన్నానని, అక్కడి వ్యాపారంలో అవాంతరాలు కలుగుతున్నట్లు కార్తీ మద్రాస్ హైకోర్టుకి విన్నవించి ఉత్తర్వులు నిలుపుదల చేయాలని కోరారు. ఈ కేసు విచారణ పూర్తి చేసిన హైకోర్టు ధర్మాసనం కార్తీ వాదనలతో ఏకీభవిస్తూ కేంద్ర హోంశాఖ ఆతనిపై జారీ చేసిన లుక్అవుట్ నోటీసులపై స్టే విధిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో కార్తీ విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు మార్గం సుగమనమైంది.

ప్రజా సమస్యలు విస్మరించి

రాష్ట్రంలో 'రాక్షస పాలన' చేస్తోంది!

- జన్మభూమి కమిటీలే అందుకు ఉదావారణ
- అక్రమార్జన వేటలో దళితుల స్మశాన భూములను వదలడం లేదు
- అన్యాయాన్ని ప్రతిఘటిస్తే పోలీసులతో అణచివేత..
- ఒక్క నంద్యాల అసెంబ్లీకే రూ.వేలకోట్లు ఖర్చుపెడుతున్నారు
- రాయలసీమలో తక్షణం యూత్‌పాలసీ విధానాన్ని ప్రవేశపెట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు

అనంతపురం న్యూటౌన్, అగస్టు 10 ప్రభాతవార్త: ప్రజాసమస్యలు విస్మరించి రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం రాక్షస పాలన చేస్తోందని, జన్మభూమి కమిటిలే అందుకు ఉదహారణగా చెప్పవచ్చని, అక్రమార్జన వేటలో దళితుల స్మశాన భూములను వదలడం లేదంటూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం అనంత నగరంలోని జిఆర్.ఫంక్షన్‌హాల్‌లో సిపిఎం రాష్ట్ర కమిటి సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశాల అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలో కరువు పునరావృతం అవుతున్న ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేసిన పాపాన పోలేదన్నారు. మద్యాన్ని ఏరులై పారిస్తూ ఒకవైపు ప్రభుత్వం ఖజానా నింపుకుంటుంటే, మరోవైపు కొందరు టిడిపి నాయకులు,జన్మభూమి కమిటి సభ్యులు అక్రమార్జన వేటలో విలువైన ప్రభుత్వ స్థలాలు,దళితుల స్మశాన భూములను సైతం వదలడం లేదని మండిపడ్డారు. ప్రజాసమస్యలపై తాము పోరాటోద్యమాలు చేస్తుంటే పోలీసులతో అణిచివేత దోరణికి పాల్పడుతున్నారన్నారు. రాయలసీమలో కరువుతో అన్నదాత, నిరుద్యోగులు అత్మహత్యలు చేసుకుంటుంటే ఒక్క నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం గెలుపుకోసమని రూ.వేలకోట్లు ఖర్చుపెట్టడం సబబుగా లేదన్నారు. కార్పొరేటర్లు,టిడిపి కార్యకర్తలు మొదలు ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం నంద్యాల్లోనే తిష్టవేశారని అరోపించారు. రాయలసీమ కరువుపై టిడిపి ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో చట్టం చేయని కారణంగానే రుణమాఫీ అమలుకాలేదన్నారు. నిరుద్యోగులకు ఊరట కలగాలంటే రాయలసీమలో తక్షణం యూత్‌పాలసీ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేశారు. దేవరపల్లిలో నీరుచెట్టు పేరుతో రెండువందల యేళ్లుగా సాగులో ఉన్నభూమిని చాపలచెరువు, రొయ్యల పెంపకం పేరుతో కాజేశారని అరోపించారు. స్వయంపోషక విద్యావిధానం



పాత్రికేయుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు,జిల్లా నాయకులు

పేరుతో కార్పొరేట్ పాఠశాలలకు ఉరటకల్పించాలని చూస్తున్నారని,ఒక పాఠశాల,ఒక కళాశాల,ఒక ఇంజ నీరింగ్ కళాశాలఉన్నవారికి రాయితీ కల్పించి మరోకటి ఏర్పాటు చేసుకునేలా అసెంబ్లీలో బిల్లుపెట్టాలని చూస్తున్నారన్నారు. తద్వారా పేద,మధ్యతరగతి బడుగు విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. దళితుల సమస్యలపై పోరాటాలు చేస్తున్న పలువురు సిపిఎం నాయకులపై అక్రమకేసులు నమోదుచేయిస్తున్నారన్నారు. ఎవరైన ఏదైన మీటింగులు పెట్టుకోవాలంటే అనుమతులు ఇవ్వరని,అదే టిడిపిపార్టీ వారు ఏర్పాటుచేసే నవనిర్మాణ దీక్షలులాంటి కార్యక్రమాలకు పోలీసులనే పహారాగా వాడుకుంటు న్నాయన్నారు. తక్షణం ప్రభుత్వం మద్యం పాలసీని రద్దుచేయాలని,మహిళలకు రక్షణ కల్పించాలని,ఇసుక మాఫీయాపై చర్యలుతీసుకోవాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అధికమైయ్యాయని,రుణమాఫీ,అధిక ధరల నియంత్రణకు కేంద్రంపై వత్తిడి తేవాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప,సిపిఎం నగర కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాబూ! మీరిస్తామన్న జాబులెక్కడ?

అనంతపురం న్యూటౌన్, అగస్టు 10 ప్రభాతవార్త: పజలను నమ్మించి వంచించేందుకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నోటికొచ్చినట్లు పచ్చి అపద్దాలు కూస్తున్నారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు మండిపడ్డారు. అనంత నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో సిపిఎం రాష్ట్ర స్థాయి బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి మధు,కేంద్రకమిటి సభ్యుడు గఫూర్, రమాదేవిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామిలు ఎక్కడ కూడా పూర్తిగా అమలుచేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబూ ఇంటింటికి ఉద్యోగం, నిరుద్యోగ భృతి అన్నారు.మరి బాబు మీరిస్తామన్నా జాబులెక్కడో నిరుద్యోగులకు స్పష్టంచేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. దేశ ప్రధాని తానేమి తీసిపోలేదని నల్లధనాన్ని తెల్లగా మార్చి బడాపరిశ్రామిక వేత్తలకు అందించడం నిజంకాదా అని ప్రశ్నించారు. మూడేళ్ల పాలనలో అవినీతి,అక్రమార్జన తారాస్థాయికి చేరిందనడానికి పాము పాండురంగ మూర్తే సంపాదించిన రూ.కోట్ల అస్తులే ఉదహారణ అన్నారు. ప్రజాసమస్యలు విస్మరించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అటవిక పాలనను కోనసాగిస్తున్నాయని అగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తున్న తమ పట్ల అడుగడుగున అణిచిచేసేందుకు కృషిచేయడం



రాష్ట్రస్థాయి బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు

నిజంకాదా అని ప్రశ్నించారు. అనంత కరువును కియో పరిశ్రమతో పారదోలుతామని,లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు అసలు విషయం తెలపాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అసలు మీరు కియోకార్ల పరిశ్రమ యాజమాన్యంతో మీ ఒప్పందాలు, ఫ్యాక్టరీ వస్తే ప్రజలకు కలిగే ప్రజా ప్రయోజనాలను బహిర్గతం చేయాల్సిన అవసరం వుందన్నారు. దళిత, గిరిసులకు, మహిళలకు ప్రభుత్వాల్లో రక్షణ కరువైందన్నారు. గిరిజన తాండాల్లో నేటికి కనీస మౌళిక వసతులు లేక ఇబ్బందులు పడుతుంటే ఒక్క నంద్యాల అసెంబ్లీ స్థానంకోసం ఎమ్మెల్యే, మంత్రులు,టిడిపి నాయకులు మొత్తం అక్కడే పాగవేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు

ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలే అమలుచేయకపోగా నేడు మరో కొత్త అపద్దాన్ని యువజన బడ్జెట్ పేరుతో తీసుకువస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం కేటాయిస్తామని చెబుతున్న రూ.500కోట్లు యువజన బడ్జెట్‌ను ప్రస్తుతం ఉన్న నిరుద్యోగులకు పంచితే రూ.120 రూపాయలు మాత్రమే వస్తుందన్నారు. దీన్ని బట్టే ముఖ్యమంత్రి ఎంత పచ్చి అబద్దాలు ప్రజలకు చెబుతున్నారో అర్ధంచేసుకోవాలన్నారు. ఎన్నికల సంస్కరణల కోసం ప్రత్యేక పోరాటాలు చేపడుతామని, అగస్టు 15 నుండి సెప్టెంబర్ 1వరకు దేశవ్యాప్త ప్రజోద్యమాలు శ్రీకారం చుడుతున్నట్లు అయన స్పష్టంచేశారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ.. ప్రజలను నమ్మించి వచ్చించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దొంగనాటకాలు చేసు_న్నాయని,నిజంగా వారికి కరువుజిల్లా రాయలసీమపై చిత్తశుద్ధి ఉంటే కడపలో ఏర్పాటుచేస్తామన్నా ఉక్కుపరిశ్రమ,సెంట్రల్ యూనివర్శిటి, అనంతలో సూపర్‌స్పెషాలిటి అసుపత్రి, ఎన్నికల హామిలు ఎక్కడ అమలుచేశారో ప్రజలకు స్పష్టంచేయాల్సిన అవసరం వుందన్నారు. దళిత,గిరిజనుల కోసం పనిచేస్తున్నామని చెప్పుకుంటున్న మీరు వారికి మీ ఏమిచేశారో.. గత ఎన్నికల్లో మీకు గెలిపించిన ఎమ్మెల్యే స్థానాలే చెబుతాయన్నారు. నిరుద్యోగ భృతికి

బాధ్యతారహితంగా మాట్లాడుతున్న జగన్: మంత్రి దేవినేని

28 ప్రాజెక్టుల పనులు వేగవంతం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త: నంధ్యాల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో జగన్ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక బాధ్యతకల ప్రతిపక్ష నాయకుడిగా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉరి తీస్తాననడం ఆయన మతిభ్రమించి మాట్లాడుతున్న జగన్‌కు ఆయన కుటుంబ సభ్యులు వైద్యం చేయించాలని సూచించారు. జగన్ ఇంతకు ముందు చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకున్నాడని, మళ్ళీ రెండురోజుల్లోనే ఈ రకంగా మాట్లాడడం ఆయన మానసిక ప్రవృత్తి సరిగా లేదోమన నిపిస్తోందన్నారు. ఎన్నికల సంఘం ఆ రోజే చర్యలు తీసుకుని వుంటే మళ్ళీ జగన్‌మోహన్ రెడ్డి ఈ రకంగా మాట్లాడడని మంత్రి అన్నారు.

2019 కల్లా పోలవరం:

2019 కల్లా పోలవరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ధృడ సంకల్పంతో వున్నారని మంత్రి దేవినేని ఉమా మహేశ్వరావు అన్నారు. 28 ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసినట్లు వివరించారు. పోలవరం నిర్వాసితులకు 32వేల కోట్లను ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గిరిజనులకు భూమికి భూమి కూడా ఇస్తామని, రెండు జిల్లాల కలెక్టర్లు నిర్వాసితులకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని మంత్రి వివరించారు.

కాలుష్య నియంత్రణ ధృవీకరణ లేకుంటే

వాహన బీమా రెన్యువల్ ఆపేయండి

బీమా కంపెనీలకు సుప్రీం ధర్మాసనం ఆదేశాలు

పెట్రోల్ బంకుల్లో తనిఖీ కేంద్రాల ఏర్పాటుకు 4వారాల గడువు



న్యూఢిల్లీ, ఆగస్టు 10 : దేశంలోని కాలుష్యాన్ని నివారించాలంటూ వాహనాల బీమాకు కాలుష్య నియంత్రణ ధృవీకరణను ఖచ్చితంగా పరిగణలోనికి తీసుకోవాలని సుప్రీం కోర్టు రవాణ మరియు రహదారుల మంత్రిత్వ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. గురువారం ప్రముఖ పర్యాయవరణ వేత్త ఎంసి మెహతా 1985లో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వాజ్యాన్ని జస్టిస్ మదన్ బి లోకూర్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారించింది. ఇకపై వాహనాలు బీమాను తిరిగి రెన్యువల్ చేసుకునేందుకువచ్చే వాహన యజమానులు పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్ అందించకుంటే బీమా నిలపివేయాలని సుప్రీం ధర్మాసనం స్పష్టమైన మార్గదర్శకాలు బీమా కంపెనీలకు వెలువరించింది. ముఖ్యంగా దేశ రాజధానితో సహా అన్ని ఆయిల్ కంపెనీల పెట్రోల్ బంకులలో కాలుష్య తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని రోడ్డురవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖకు ఆదేశాలు జారీ చేస్తూ, ఇందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.

దేవాదాయ శాఖకు ఇఓల తలనొప్పి

ఏళ్లుగా తిష్ట వేస్తూ అక్రమాలు - బదిలీ చేస్తే పైరవీలు

హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త : ప్రధాన దేవాలయాలలో ఏళ్ల తరబడి తిష్ట వేసిన కార్యనిర్వహణాధికారులు (ఈవో) దేవాదాయ శాఖకు గుదిబండగా మారుతున్నారు. ఒకే చోట చాలా కాలంగా పనిచేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. అవినీతి ఆరోపణలతో ప్రభుత్వం బదిలీ వేటు వేయాలని చూస్తే పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులతో పైరవీలు చేయించి తిరిగి అదే స్థానంలో కొనసాగుతున్నారు. కొందరు అధికారులు ఉద్యోగం పొందినప్పటి నుంచి పదవీ విరమణ వరకూ అదే స్థానంలో కొనసాగుతుండటం గమనార్హం. దీనికి తోడు రాజకీయ పలుకుబడి కూడా తోడు కావడంతో వారిని అక్కడి నుంచి కదిలించడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. దక్షిణ తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నల్లగొండ జిల్లాలోని చెర్వుగట్టు దేవస్థానంలో గత మూడేళ్లుగా పని చేస్తున్న ఈవోపై అవినీతి ఆరోపణలు పెల్లుబికాయి. దేవాలయానికి సంబంధించిన నిర్మాణపు పనులు దీర్ఘకాలంగా ఒకే కాంట్రాక్టరుకు అప్పగించడం, ఒకే వ్యక్తి దేవాలయానికి సంబంధించిన కిరాణ, ఇతర సామాగ్రి సరఫరా చేయడం వంటి వ్యవహారాలలో భారీ అవినీతి జరిగినట్లు వెలుగుచూసింది.

'బ్లాక్ డే'.. భారీ ర్యాలీ

1950 రాజ్యాంగ ఉత్తర్వు రద్దు చేయాలి: క్రైస్తవ నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

విజయవాడ, ఆగస్టు10 ప్రభాతవార్త: దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ విజయవాడ నగర విధులో క్రైస్తవులో బ్లాక్ డే' భారీ నిరసన ర్యాలీ పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ ర్యాలీ వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొని తమ నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, సిఎస్ఐ కృష్ణా, గోదావరి డయోసిస్ బిషప్ గోవాడ దైవాశీర్వాదం, ఎస్సీ, ఎస్టీ, బిసి కమిషన్ డైరెక్టర్ ఫాదర్ పోలిమెట్ల జాక్వీమ్ మాట్లాడుతూ 1950ఆగస్టు 10వ తేదీ వెలువడిన రాజ్యాంగ ఉత్తర్వుపై ఆనాటి రాష్ట్రపతి సంతకం చేశారని, ఉత్తర్వు పేజీ 3ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత 67సంత్సరాలుగా ప్రభుత్వాలు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించకుండా ఓటు బ్యాంక్‌గా వాడుకుంటున్నారని విమర్శించారు. కులం మారితే మతం మారుతుందని అని ప్రశ్నించారు. రాజ్యంగ ఉత్తర్వును తొలగించాలని కోరుతూ సు ప్రీంకోర్టులో సివిల్ రిట్ పిటిషన్ దాఖలు చేయటం జరిగిందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వాలు స్పందించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం విజయవాడ పురవీధిలో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ హరీష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ర్యాలీలో పాధర్ స్వామినాధు, పాస్టర్లు కరుణానిధి, మేజర్ డైరెక్టర్ విలియమ్స్, పాకలపాటి ప్రభాకర రావు, న్యాయవాది కోట జయరాజు, వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల సంతృప్తే ముఖ్యం

- -ఆన్‌లైన్ సేవల ద్వారా తగ్గిన వృధా వ్యయం
- -అన్ని బ్లాక్ స్పాట్‌లు గ్రీన్ స్పాట్‌లుగా మార్పు
- -మున్సిపల్ సమీక్షలో సీఎం చంద్రబాబు

విజయవాడ, ఆగస్టు10 ప్రభాతవార్త: ప్రభుత్వ పాలనకు సంబంధించి ఏ పనికైనా ప్రజల సంతృప్తి ముఖ్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. వెలగపూడి సచివాలయం 2వ బ్లాక్‌లో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్(సీసీసీ)ను గురువారం ఉదయం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆ తరువాత ఆ శాఖ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కమ్యూనికేషన్ సెంటర్ నిర్వహణ, వారు అనుసరిస్తున్న విధానాలు కొన్ని మున్సిపాలిటీలలో జరుగుతున్న పనులను లైవ్‌లో పరిశీలించి ఆ శాఖ ఉద్యోగులను, అక్కడ జరుగుతున్న పనితీరును ప్రశంసించారు. నగరాలు, పట్టణాలలో జీవించే ప్రతి పౌరుడు ఆ నగరం, ఆ పట్టణం తనదిగా భావించి గర్వంగా చెప్పుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని, ఆ విధంగా పారిశుధ్యంలో వారిని కూడా భాగస్వాములను చేయాలని అన్నారు. పారిశుధ్యం, ఇతర విషయాలలో అత్యంత బాధ్యతగా వ్యవహరించే పౌరులకు పన్నుల్లో రాయితీలు ఇవ్వడం వారిని గుర్తించి, ప్రోత్సహించే విధంగా బిరుదులు ఇవ్వడం వంటి అంశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. మూడు నెలల్లో మున్సిపల్ పనితీరుపట్ల ప్రజల్లో 80శాతానికి మించి సంతృప్తి కనిపించాలని ఆ తరువాత అది 100శాతానికి చేరే విధంగా పనులు చేయించాలన్నారు. ఇందులో


కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

విద్యార్థులను కూడా భాగస్వాములను చేయాలని, అలాగే వారి ఆలోచనలకు ఇంటలెక్చువల్ ప్రాపర్టీరైట్‌ను కూడా పొందాలని సూచించారు. ఏజెన్సీలు పారిశుధ్య పనులను సక్రమంగా చేయకపోతే వారికి ఇచ్చే డబ్బుకు కోత విధించడం, ఇతర రకాల చర్యలు తీసుకోవడం, అవసరమైతే ఏజెన్సీని రద్దు చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పనులను సమయానికి చక్కగా చేసేవారికి ప్రోత్సహకాలు ఇచ్చే అంశం ఆలోచించమని చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా తెలుసుకునే విషయాలను ప్రజలు కూడా తెలుసుకునే విధంగా వారికి అందుబాటులోకి తేవాలని చెప్పారు. మీరు చేసే పనులు వల్ల ప్రజలు ఎంత సంతృప్తి చేందుతున్నారో, ముఖ్యంగా మీరు ఎక్కడా ఉన్నారో ముందు తెలుసుకోవాలన్నారు. ఆ తరువాత 3వ పార్టీతో కూడా సర్వే చేయిస్తామని చెప్పారు. ఆన్‌లైన్ వినియోగంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముందుండటం పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ముఖ్యమైన శాఖలు ఇదే మాదిరి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాధాన్యత తక్కువగా ఉన్న శాఖలు రెండు, మూడు కలిసి ఒక సీసీసీలను ఏర్పాటు చేసుకోవచ్చని సీఎం సలహా ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో పారిశుధ్యం, కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ, శుభ్రత, మురుగు నీటి పారుదల, మంచినీరు సరఫరా, రోడ్లు, గృహ నిర్మాణం అన్ని విషయాలను కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు మున్సిపాల్ పరిపాలనా విభాగాం డైరెక్టర్ కె. కన్నబాబు సీఎంకు వివరించారు. రాష్ట్రంలో 18,500బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించామని, ప్రతి రోజు అక్కడ జరిగే పారిశుధ్య కార్యక్రమాలను సమయంతో సహా లైవ్‌లో పరిశీలిస్తారని తెలిపారు. శుభ్రత ఏ స్థాయిలో జరిగిందో కూడా తెలుసుకుంటారని చెప్పారు. అన్ని బ్లాక్ స్పాట్లు గ్రీన్ బ్లాక్ స్పాట్‌లుగా మార్పుచేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.


న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి నారా లోకేష్, చిత్రంలో ఎంపిలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, సిఎం రమేష్, కె.రామ్మోహననాయుడు, మాగంటి బాబు, మురళీమోహనరావు తదితరులు

సెప్టెంబర్‌లో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు

సప్తగిరులు ముస్తాబు

బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రతకు పెద్దపీట - అన్నిఆర్జితసేవలురద్దు

తిరుమల, ఆగస్టు 10 ప్రభాతవార్త: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్లవార్షిక బ్రహ్మోత్స వాలకు ఏడుకొండలు ముస్తాబవుతున్నాయి. సెప్టెంబర్ 23వతేదీ నుంచి అక్టోబర్ 1వతేదీ వరకు జరగనున్న స్వామివారి సాలకట్లవార్షిక బ్రహ్మోత్స వాలు పురస్కరించుకుని అన్ని ఆర్జితసేవలు,ప్రత్యేక ప్రవేశదర్శనాలు రద్దుచేస్తున్నట్లు టిటిడి ప్రకటించింది. బ్రహ్మోత్స వాల్లో ఎక్కువమంది సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం త్వరితంగా,సంతృప్తికరంగా కల్పించాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసింది. బ్రహ్మోత్స వాల్లో ప్రధానమైన గరుడవాహనసేవరోజు సెప్టెంబర్ 27వతేదీ తిరుపతి నుంచి తిరుమలకు ద్విచక్రవాహనాలను అనుమతించబోమని ప్రకటించారు. శ్రీవారి బ్రహ్మోత్స వాల్లో ఏర్పాట్లు,వాహనసేవలవీక్షణకు భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తుంది.తిరుమలలో ప్రతిఏడాది శ్రీవారి బ్రహ్మోత్స వాలు అంగరంగవైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈఏడాది సెప్టెంబర్ 23నుంచి అక్టోబర్ 1వతేదీ వరకు సాలకట్లవార్షిక బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నారు.బ్రహ్మోత్స వాల్లో సామాన్యభక్తులకు పెద్దపీటవేసేందుకు వీలుగా అన్ని ఆర్జితసేవలు,వయోవృద్దులు, వికలాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులు తదితర ప్రత్యేక ప్రవేశదర్శనాలు రద్దుచేయడం జరిగింది. గదులముందస్తు బుకింగ్‌ను రద్దుచేశారు.అంగప్రదక్షిణ టోకెన్లును రద్దుచేశారు. తిరుమలలో ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం జరిగే స్వామివారి వాహనసేవలను మరింత ప్రశాంతంగా, సంతోషంగా వీక్షించేందుకు వీలుగా ఆలయమాఢవీధుల్లో గ్యాలరీలు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులు వాహనాలపై చిల్లరనాణేలు విసిరివేయవద్దని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. బ్రహ్మోత్స వాల్లో 23న ధ్వజారోహణం, 27న గరుడోత్స వం, 28నస్వర్ణరథం,30నరథోత్స వం, అక్టోబర్ 1న చక్రస్నాన ం ప్రధానఘట్టాలు. స్వామివారిని ఎక్కువమంది భక్తులు దగ్గరగా,ఇష్టమైన సేవలో వీక్షించి తరించేందుకు వీలుగా ఆర్జితసేవలను రద్దుచేశారు.శ్రీవారి బ్రహ్మోత్స వాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా అదనంగా 6లక్షల లడ్డూలవరకు తయారుచేసి నిల్వవుంచుతారు. బ్రహ్మోత్స వాల్లో 24గంటలూ ఘాట్‌రోడ్లను తెరచివుంచుతారు.

తిరుమలలో అన్నప్రసాదం, కల్యాణకట్టలో

సిబ్బంది సేవలందించాలి

ఆకస్మిక తనిఖీలు చేపట్టిన సివిఎస్ఓ ఆకే రవికృష్ణ



తిరుమల,ఆగస్టు 10 ప్రభాతవార్త: కలియుగవైకుంఠం తిరుమలలో భక్తుల భద్రతే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ సేవలందించాలని టిటిడి సివిఎస్‌వో ఆకే రవికృష్ణ సూచించారు. నిజాయితీ,సేవాభావంతో పనిచేయాలన్నారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులతో బాటు ఆలయ పరిసరాల్లో భక్తులకు అన్నప్రసాదాలు సంతృప్తికరంగా పంపిణిచేయాలని, అన్నప్రసాదం భవనంలో భక్తులసేవే పరమావధిగా సిబ్బంది పనిచేయాలని సివిఎస్‌వో ఆకే సూచించారు. కల్యాణకట్టలో క్షురకులు నిజాయితీతో విధులు నిర్వహించాలన్నారు. గురువారం తిరుమలలోని అన్నప్రసాదభవనం, కల్యాణకట్టలో సిబ్బంది పనితీరుపై టిటిడి సివిఎస్‌వో ఆకే రవికృష్ణ,విఎస్‌వో రవీంద్రారెడ్డితో కలసి ఆకస్మిక తనిఖీలుచేశారు. బ్రహ్మోత్స వాల్లో భక్తులకు అంకితభావంతో సేవలందించాలన్నారు. అన్నప్రసాదంలో మరింత నాణ్యతగా కొరత లేకుండా అందించాలని అన్నప్రసాదం సిబ్బందికి సూచించారు. కామన్‌కమాండ్‌కంట్రోల్‌రూమ్‌లో సిబ్బంది పనితీరు, అనధికారహాకర్లు, అనధికార ఫోటోగ్రాఫర్లను గుర్తించి ఏరివేయాలన్నారు. కల్యాణకట్టలో భక్తులను పలకరించి వివరాలు రాబట్టారు.

తిరుమల కొండపై నిండిన క్యూలైన్లు

హుండీ ఆదాయం రూ.3.67కోట్లు



తిరుమల,ఆగస్టు 10 ప్రభాతవార్త: కలియుగవైకుంఠం తిరుమలలో వారాంతం ఎఫెక్ట్ కనిపిస్తోంది. వరుసగా నాలుగురోజులు సెలవులు రానుండటానికి ముందే గురువారం మధ్యాహ్నానికి తిరుమలలో భక్తులు పెద్దసంఖ్యలో వున్నారు. కొండపై నిండిన క్యూలైన్లతో స్వామివారి దర్శనానికి 12గంటలు కేటాయిస్తున్నారు. భక్తుల సంఖ్య పెరగడంతో ఏడుకొండలు కిటకిటలాడుతోంది. పెరిగిన భక్తుల రద్దీతో కనీస సౌకర్యాలు పొందడంకోసం అవస్థలు పడుతున్నారు. గురువారం సాయంత్రం 6గంటలవరకు సుమారు 51,448 వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరికీ మహాలఘుదర్శనంలో స్వామివారిని దర్శించుకునేలా చూస్తున్నారు.భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపుల్లో గురువారం 3.63కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. కాగా శనివారం నుంచి విఐపి బ్రేక్‌దర్శనాలను టిటిడి రద్దుచేసింది.

మహిళల ప్రపంచకప్ వీక్షణ రికార్డు బ్రేక్
18కోట్ల మంది వీక్షించినట్లు ఐసిసి వెల్లడి



లండన్: ఇంగ్లాండ్‌లో ఇటీవల ముగిసిన మహిళల ప్రపంచకప్‌ని రికార్డు స్థాయిలో ప్రేక్షకులు వీక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 18కోట్ల మంది ఈ టోర్నీని టివిల్లో తిలకించినట్లు ఐసిసి వెల్లడించింది. వన్డే ఫార్మట్‌లో జరిగిన ఈమెగా టోర్నీని వీక్షించిన సమయం 2013 ప్రపంచకప్‌తో పోలిస్తే దాదాపు 300శాతం పెరిగింది. భారత్, దక్షిణాఫ్రికాల్లో ఎక్కువ మంది ప్రేక్షకులు మ్యాచ్‌లు వీక్షించారు. టోర్నీలోని అన్ని మ్యాచ్‌లను ఐసిసి ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఇంటర్నెట్‌లో చూసేందుకు అవకాశం కల్పించింది. దీంతో ఒక్క భారత దేశంలోనే 15.6కోట్ల మంది మ్యాచ్‌లను చూసినట్లు తెలిసింది. ఇందులో సగానికిపైగా గ్రామీణ ప్రాంతంలో కావడం విశేషం. భారత్‌లో గతంతో పోలిస్తే, ఈ వీక్షణ సమయం దాదాపు 500శాతం పెరిగిందట. మొత్తంగా ఈటోర్నీలో ఫైనల్ మ్యాచ్‌ని ఎక్కువ మంది చూశారు. గత ప్రపంచ కప్ ఫైనల్‌తో పోలిస్తే 300శాతం రెట్టింపు మంది ఈమ్యాచ్‌ని వీక్షించారు. మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ఇదే తగినసమయం. ఈ మెగా టోర్నీతో ప్రపంచ వ్యాప్తంగా మహిళల క్రికెట్‌కి ఆదరణ పెరిగింది. దానికి నిదర్శనం ఈ లెక్కనే అని ఐసిసి సిఇఒ డేవిడ్ రిచర్డ్‌సన్ వెల్లడించారు.


స్టేడియంలో వర్షపు నీరు చేరడంతో కరెంట్ షాక్
రెజ్లర్ విశాల్ దుర్మరణం



రాంచీ: జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న రెజ్లర్ జీవితం అర్థాంతరంగా ముగిసింది. తాను నిత్యం ప్రాక్టీస్ చేసే స్టేడియంలోనే కరెంట్ షాక్‌తో ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలిచివేసింది. ఈ సంఘటన రాంచీలోని జైపాల్ సింగ్ స్టేడియంలో మంగళవారం చోటు చేసుకుంది. జార్ఖండ్ రాష్ట్రరెజ్లింగ్ అసోసియేషన్ ఆధీనంలోని స్టేడియంలో వర్షపు నీరుచేరడం,షార్ట్ సర్క్యూట్‌కావడంతో ఆ నీటిలో విద్యుత్ ప్రవహించి 25 ఏళ్ల రెజ్లర్ విశాల్ కుమార్ వర్మ చనిపోయాడు. విద్యుత్ షాక్‌తో విశాల్ వర్షపు నీటిలోనే అపస్మారక స్థితిలో పడిపోయాడు. దీన్ని గమనించిన స్టేడియం సిబ్బంది విశాల్ కుమార్ వర్మను అక్కడి వారు సర్ధార్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బోలానాథ్ సింగ్ తెలిపారు. 1978లో నిర్మించిన ఈ ఇండోర్ స్టేడియం వర్షం కారణంగా పూర్తిగా నిండిపోయింది. అయితే నిండా నీటిలో మునిగి ఉన్న స్టేడియం కార్యాలయంలోకి ఆయన ఎం దుకు వెళ్లాడో తెలియడంలేదని అంటున్నారు. తక్షణ సాయంగా ఆయన కుటుంబానికి రూ.లక్ష, ఆయన నలుగురుచెల్లెళ్లకూ ఉద్యోగాలు లభించేంత వరకు నెలకు రూ.10వేల పింఛను ఇవ్వాలని నిర్ణయించనట్లు జార్ఖండ్ రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, కోచ్ భాలోనాథ్ సింగ్ చెప్పారు. కేంద్ర క్రీడా శాఖకూడా రూ.10లక్షలు ఇప్పించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా, 2005లో తన కెరీర్‌ను ప్రారంభించిన విశాల్, ఇటీవలే జాతీయ సీనియర్ జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో సెమీఫైనల్స్ వరకు చేరుకున్నాడు.

శరీర రంగును బట్టి చిన్న చూపు
ఆటని చూడండి: అభినవ్ ముకుంద్ ఆవేదన

కొలంబో: శ్రీలంకతో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో స్టాండ్ బై ఓపెనర్‌గా ఉన్న అభినవ్ ముకుంద్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ వైరల్‌గా మారింది.వర్ణ వివక్షపై స్పందించాడు. తన శరీర రంగును బట్టి చిన్నచూపు చూడటంపై అసహానం వ్యక్తం చేశాడు. జ్వరం కారణంగా గాలె టెస్టుకు కెఎల్ రాహుల్ దూరమవడంతో అతని స్థానంలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన అభినవ్ ముకుంద్ అర్థ శతకంతో సత్తాచాటాడు. అయితే కొలంబో టెస్టుకి రాహుల్ ఫిట్‌నెస్ సాధించడంతో మళ్లీ రిజర్వ్ బెంచ్‌కే ముకుంద్ పరిమితమయ్యాడు. అయితే తాజాగా హోటల్‌లో భారత క్రికెటర్లతో సరదాగా తీసుకున్న ఫోటోలను అభినవ్ ముకుంద్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో కొంత మంది అభినవ్ ముకుంద్ కలర్ గురించి అభ్యంతరకర రీతిలో కామెంట్లు పెట్టారు. ఈకామెంట్లపై అభినవ్ ముకుంద్ తాజాగా ఆవేదన వ్యక్తం చేశాడు. పదేళ్ల వయసు నుంచి నేనుక్రికెట్ ఆడుతున్నాను. కెరీర్‌లో ఒక్కోమెట్టు ఎక్కుతూ ప్రస్తుతం ఈ స్థాయికి చేరుకున్నాను. భారత్ తరుపున ఆడ టాన్ని నేను గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఈ పోస్టింగ్ నేను ఏదో జాలి కోసమే లేదా అందర్ని ఆకర్షించడం కోసమే పెట్టడం లేదు. కొంతమంది ఆలోచన తీరు మారాలనే ఉద్దేశ్యంతో పెడుతున్నాను. 15ఏళ్లవయసు నుంచి క్రికెట్ కోసం అనేక ప్రాంతాలలో నేను పర్యటించాను. కానీ ఇక్కడ నాకు అర్థం కాని విషయం ఎంటంటే, అందరూ నా చర్మ రంగుపై అభ్యంతరంగా చూస్తు న్నారు. తన శరీర రంగును వింతగా చూడటం తనకు ఇప్పటికీ మిస్టరీగానే ఉందని ముకుంద్ అన్నాడు.క్రికెట్ గురించి కనీస అవగాహన ఉన్నవాళ్లు ఎవరైనా నేను ఇలా ఎందుకు ఉన్నానో అర్థం చేసుకుంటారు. నేను పగలంతా ఎండలో క్రికెట్ ఆడుతుంటాను.అదీగాక వేడిప్రాంతమైన చెన్నైనుంచి వచ్చాను. కాబట్టే నా చర్మరంగు ఇలా ఉంది.నెలల తరబడి ప్రాక్టీస్ చేస్తూ, ఆడుతూ గడిపినా, తాను నల్లబడుతున్నానన్న చింత తనకులేదని, దేశానికి కావాల్సిందేముందని అందులో అభినవ్ ముకుంద్ అభిప్రాయపడ్డాడు.ఇదేదో నాకోసం చెప్పడంలేదు, దేశంలో చాలామంది ఇలానే కలర్ గురించి వివక్షకి గురవతున్నారు.తెల్లగా ఉంటేనే అందంగా ఉన్నట్లు కాదు అని సుదీర్ఘంగా తన ఆవేదనని రాసుకొచ్చాడు. ఎవరి శరీర రంగును వాళ్ల ప్రేమించండి అంటూ తన సందేశాన్ని అభినవ్ ముగించాడు.



మూడో టెస్టుకి శ్రీలంక జట్టు ప్రకటన
శ్రీలంక వ్యూహం....కొత్త పేసర్లకు ఛాన్స్

కొలంబో: భారత్ చేతిలో వరుసగా రెండు టెస్టుల్లో ఓడిపోయి సిరీస్ చేజార్చుకున్న శ్రీలంక కనీసం చివరి టెస్టులోనైనా గెలిచి సొంతగడ్డపై పరువు నిలుపుకోవాలని ఆశిస్తోంది. శనివారం నుంచి మూడో టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో కోహ్లీసేనతో తలపడే జట్టును లంక బోర్డు అధికారులు ప్రకటించారు. జట్టులోకి ఇద్దరు పేస్ బౌలర్లని తీసుకుంది. కొలంబో టెస్టులో గాయపడిన గుణతిలక, రంగనా హెరాత్ స్థానంలో చమీర, లాహిరు గామేజ్‌ని మూడో టెస్టు కోసం తీసుకుంటున్నట్లు ప్రకటించింది. శ్రీలంక తరుపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా ఉన్న సీనియర్ స్పిన్నర్ హెరాత్ వెన్నునొప్పితో దూరమవడం ఆజట్టుని ప్రస్తుతం కంగారు పెడుతోంది. గంటకి 140కి.మీ వేగంతో బంతులు విసిరే చమీరా, గత ఏడాది ఇంగ్లాండ్‌తో సిరీస్ అనంతరం వెన్నునొప్ప కారణంగా జట్టుకి దూరమయ్యాడు. అనంతరం దక్షిణాఫ్రికా పర్యటనకి ఎంపికైనా,నిలకడగా ప్రదర్శన చేయలేకపోవడంతో మళ్లీ జట్టులో చోటు కోల్పోయాడు. అతని వేగం తగ్గిందని...ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదనే కారణాలతో శ్రీలంక అతడ్ని పక్కన పెడుతూ వచ్చింది. అయితేచివరి టెస్టులో అతడికి అవకాశమిచ్చి భారత్ బ్యాట్స్‌మెన్‌కి షాకివ్వాలని లంకేయులు వ్యూహం రచిస్తున్నారు. అతనితో పాటు ఇంతవరకు ఒక టెస్టు కూడా ఆడని ఫాస్ట్ బౌలర్ లాహిరు గామేజ్‌ని కూడా టీమిండియాపై ప్రయోగించనున్నట్లు తెలుస్తోంది. కొత్త బౌలర్ బౌలింగ్‌ను అర్థం చేసుకునేందుకు కొంత సమయం పడుతుంది. ఇప్పటికే ముగిసిన రెండు టెస్టుల్లోనూ భారత్ తొలి ఇన్నింగ్స్‌లోనే 600 పైచిలుకు పరుగులు చేసిన విషయం తెలిసిందే.



జట్టు : దినేశ్ ఛండీమాల్ (కెప్టెన్), ఏంజెలో మాథ్యూస్, ఉపుల్ తరంగ, దిముత్ కరుణరత్నే, నిరోషాన్ డిక్వెలా (వికెట్ కీపర్), కుశాల్ మెండీస్, ధనుంజ, డిసెల్వా, లాహిరు కుమారా, విశ్వా ఫెర్నాండో, దిల్రువన్ పెరీరా, మలింద పుష్ప కుమరా, సందకన్, లాహిరు తిరిమన్నె, దుష్మంత చమీర, లాహిరు గమేజ్.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.